

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

8-11-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 279, పేజీలు : 10+4 వెల : 6.50


పంజాబ్ రైతులు వ్యర్థాల కాల్చివేత ఆపేయాలి: సుప్రీం

జైల్లో నిరాహారదీక్ష చేపట్టిన నోబెల్ గ్రహీత

5లో

మంచి చెడులు గుర్తించి

# అండగా నిలవండి



మంగళవారం పుటపర్తిలో బహూకరించిన నాగలితో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి

## అన్నివర్గాల ప్రజాసంక్షేమానికి అహరహం కృషి చేశా..

## సత్యసాయి ఆశీస్సులు మెండుగా ఉన్నాయి

## ఎన్నో విప్లవాత్మక మార్పులతో మీ భవిష్యత్తుకు బాటలు వేశా: సిఎం జగన్

## రైతుభరోసా నిధులను పంపిణీ చేసిన ముఖ్యమంత్రి

**శ్రీసత్యసాయి జిల్లా, నవంబర్ 7, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో తమ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ఓ విప్ల వాత్మకమైన మార్పులుతీసుకువచ్చి మంచి చేశామని, ఆ మంచే ప్రజా దరణగా మారి నన్ను ఆశీర్వదిస్తారన్న నమ్మకం ఉందని రాష్ట్ర ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. మంగళ వారం పుట్టపర్తిలో రైతుభరోసా, పిఎంకిసాన్ 5వ సంవత్సరం రెండవ విడత మొత్తాల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి బటన్ నొక్కి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, మీ కుటుంబంలో మంచి జరిగి ఉంటే నన్ను మీ బిడ్డగా ఆశీర్వదించండి అని ఆయన కోరుకున్నారు. ప్రజాసంక్షేమంలో ఏ ప్రభుత్వం ఏమి చేసిందో తేడాను గుర్తించి ఆ ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరుకున్నారు. భగవాన్ సత్యసాయి బాబా ఆశీస్సులు మాకు మెండుగా ఉన్నాయన్నారు. చంద్రబాబు ప్రజా సంక్షేమంకంటే స్కాముల కోసమే ఆ నాడు ఆలోచించారు తప్ప అభి వృద్ధి చేసింది శూన్యమన్నారు. 14 సంవత్సరాల బాబు హయాంలో విప్లవాత్మకమార్పులు శూన్యమని, నేడు ఎన్నో విప్లవాత్మక మార్పులతో ప్రజా సంక్షేమానికి బాటలు వేశామని ఆయన పేర్కొన్నారు. రాబోయే రోజులలో అబద్ధాలు, మోసాలు ఎక్కువ అవుతాయి జాగ్రత్త సుమా, ప్రతి ఇంటికి కెజి బంగారం, బెంజ్ కారు అంటూ మోసాలకు గురి చేసే పరిస్థితులు దాపురిస్తాయన్నారు. 4సంవత్సరాల వైఎస్‌ఆర్‌సిపి పాలనలో మీ కుటుంబంలో మంచి జరిగిందా?లేదా? తెలుసుకొని మీ బిడ్డలకు తోడుగా నిలవండని కోరారు. గెలవడానికి దేవుని దయ ప్రజలకు మంచిచేసినందుకు మీ దయా తప్ప ఎవరి దయాదాక్షిణ్యాలు అవసరం లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 53.53లక్షల మంది

≫2



మంగళవారం గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై ఫిర్యాదు చేస్తున్న నారా లోకేష్ ఇతర టిడిపి నేతలు

## అణచివేత వైఖరితో

# నిరంకుశ ప్రభుత్వం

### జగన్ సర్కార్‌పై గవర్నర్‌కు లోకేష్ బృందం ఫిర్యాదు

**విజయవాడ,నవంబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రభుత్వం నిరంకుశంగా, అణచివేత వైఖరితో వ్యవహరిస్తుందని తెలుగుదేశంపార్టీ నాయకులు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు ఫిర్యాదు చేసారు. సీఎం జగన్ నేతృత్వంలోని వైకాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం విపక్షాలపై అడుగడుగునా కక్షసాధింపు వైఖరితో వ్యవహరిస్తుందని అభియోగించారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా

≫2



మంగళవారం కర్నూలులో రైతుగర్జన ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

## రైతు గర్జన మహార్యాలీలో రాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ గిడుగు

## అన్నదాతలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నా పట్టించుకోని ప్రభుత్వాలు

## ముఖ్యఅతిథిగా రఘువీరా రాక

# రైతును ఆదుకోండి

**కర్నూలుకలెక్టరేట్, నవంబర్7,ప్రభాతవార్త:** దేశానికి అన్నం పెట్టే రైతన్న కన్నీరు పెడితే దేశానికి అరిష్టమని పల్లెలు దేశానికి పట్టుకొమ్మలమని జాతిపిత మహాత్మా గాంధీ చెప్పారని కాని నేడు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను చిన్న చూపు చూస్తున్నాయని,రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నా నివారణ చర్యలు చేపట్టడంలేదని ఆంధ్ర ప్రదేశ్‌కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు విమర్శించారు. మంగళవారం కర్నూలు,నంద్యాల జిల్లాల కాంగ్రెస్ అధ్యక్షుల ఆధ్వర్యంలో భారీగా రైతుగర్జన ర్యాలీ స్థానిక అంబేద్కర్ భవన్ నుండి నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో పార్టీ కార్యకర్తలు,రైతులు విరివిగా పాల్గొని జయప్రదం చేయడం జరిగింది. ఈ సందర్భంగా గిడుగు రుద్రరాజు మాట్లాడుతూ గుంటూరు, నర్సరావుపేట, ఆదోని, అనంతపురం జిల్లాల్లోని కరువు ప్రాంతాలను పరిశీలించడం జరిగిందని ఇటీవల పల్నాడు ప్రాంతంలో శ్రీకాంత్ అనే యువరైతు ఆత్మహత్య చేసుకోవడం ఎంతో విచారకరమని కౌలుకు తీసుకున్న భూమిని సాగుచేసుకోలేక పెట్టుబడి అధికభారమై ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. ఆలూరు ప్రాంతంలో సుమారు 15 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని రాష్ట్రంలో 685 మండలాలు ఉంటే రాష్ట్ర ప్రభుత్వం 13 మండలాలనే కరువు మండలాలుగా ప్రకటించడం జాతీయ విపత్తు సంస్థ అంచనాల ప్రకారం వర్షాభావాన్ని బట్టి సుమారు 449 మండలాలు కరువు మండలాలుగా ప్రకటించాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు తెలిపితే ప్రభుత్వాలు స్పందించకపోవడం శోచనీయమన్నారు. ఆత్మహత్య చేసుకున్న రైతుల కుటుంబాలకు రూ.25లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని పంటనష్టం కింద ఎకరాకు రూ.50వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కర్నూలు కలెక్టరేట్ వద్ద ధర్నా చేయడం,వినతిపత్రాన్ని కలెక్టర్ ద్వారా ముఖ్యమంత్రికి పంపాలని కోరడం జరిగిందని ఈ విధమైన రైతు గర్జన కార్యక్రమాలు రాష్ట్రం మొత్తం మీద చేపట్టడం జరుగుతుందని ఈనెల 9వ తేదీ విజయ నగరంలో,10వతేదీ శ్రీకాకుళంలో రైతుగర్జన ర్యాలీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీడబ్ల్యూసీ సభ్యులు ఎన్.రఘువీరారెడ్డి హాజరై మాట్లాడుతూ రాష్ట్రమంతా కరవు విలయతాండవం చేస్తుందని రాష్ట్రంలో చినుకు పడటంలేదని కాలువల కింద సాగుచేసుకున్న పంటలు కూడా పండటంలేదని అన్ని పంటలు ఎండిపోయి రైతులు పెట్టిన

≫2



# చంద్రబాబు ఐఆర్ఆర్ కేసు ముందస్తు బెయిలుపై విచారణ 22కు వాయిదా

**విజయవాడ,నవంబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని ఇన్నర్‌రింగ్‌రోడ్డు కేసులో తెలుగుదేశం పార్టీ నాయకుడు నారా చంద్రబాబునాయుడు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై ఏపీ హైకోర్టులో మంగళవారం విచారణ జరిగింది. తదుపరి విచారణను ఈ నెల 22వ తేదీకి వాయిదా వేసారు. స్కిల్‌డెవలప్మెంట్ కేసులో చంద్రబాబు మధ్యంతర బెయిల్‌పై ఉన్నందున ఆ గడువు వరకు ఆయనను అరెస్ట్ చేయబోమని ఏపీప్రభుత్వ అడ్వోకేట్ జనరల్(ఏజీ) హైకోర్టు తెలిపారు. మధ్యంతర బెయిల్ స్ఫూర్తిని కొనసాగిస్తామని చెప్పారు. తొందరపాటు చర్యలేమీ తీసుకునే ఉద్దేశంలేదని ఏజీ తెలిపారు. రాజధాని నగర బృహత్ ప్రణాళిక,ఇన్నర్ రింగ్ రోడ్డు ఎలైన్‌మెంట్ నిర్ణయం వ్యవహారంలో అక్రమాలు చోటు చేసుకున్నాయంటూ అందిన ఫిర్యాదుతో ఏపీ సీఐడీ చంద్రబాబుపై కేసు నమోదు చేసారు. చంద్రబాబు స్కిల్‌స్కామ్‌లో నాలుగువారాల మధ్యంతర బెయిల్‌పై ఉన్నారు. అనారోగ్య కారణాలతో ఆయనకు బెయిల్ లభించింది. మంగళవారం ఆయన హైదారాబాద్ ఎల్వీప్రసాద్ కంటి ఆస్పత్రిలో ఐవోఎల్ చికిత్స చేయించుకున్నారు.

**ఇసుక స్కామ్‌లో చంద్రబాబుపై నమోదైన నేడు విచారణకు వచ్చే అవకాశం:** ఉచిత ఇసుక పథకం పేరుతో స్కామ్‌కు పాల్పడ్డారన్న అభియోగంతో చంద్రబాబుపై నమోదైన కేసులో ముందస్తు బెయిల్ కోసం ఆయన తరపు

≫2

# చత్తీస్‌గఢ్‌లో పోలింగ్ ఉద్రిక్తం

## సుక్మాజిల్లాలో నక్సల్స్ కాల్పులు, జవాన్‌కు గాయాలు

## మిజోరంలో 77.61%, చత్తీస్‌గఢ్‌లో 71% పోలింగ్

**రాయపూర్,నవంబర్7:** మధ్యాహ్నం 1గంటల వరకు మిజోరంలో 52.73శాతం, ఛత్తీస్‌గఢ్‌లో 44.55శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. ఈశాన్య రాష్ట్రం మిజోరంలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతోంది. 11జిల్లాల వ్యాప్తంగా 40 స్థానాలకు పోలింగ్ జరుగుతోంది. మధ్యాహ్నం 1గంట వరకు 52.73 శాతం మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు అధికారులు వెల్లడించారు. సెర్చిప్ జిల్లాలో రికార్డు స్థాయిలో 60.37శాతం పోలింగ్ నమోదు కాగా, లౌంగల్లాయ్ జిల్లాలో 59.31 శాతం పోలింగ్ నమోదైంది.

రాష్ట్రవ్యాప్తంగా పోలింగ్ ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి లియాంజలా వెల్లడించారు. మొత్తం 40స్థానాలకు ఒకే విడతలో పోలింగ్ నిర్వహిస్తుండగా..174 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. అధికార మిజోనేషనల్ ఫ్రంట్ (ఎంఎన్‌ఎఫ్), ప్రధాన ప్రతిపక్షం జోరం పీపుల్స్ మూమెంట్ (జడ్‌పీ ఎం) అన్నిస్థానాలకూ ప్రాతినిధ్యం వహిస్తుండగా.. బీజేపీ20, ఆప్ 4 స్థానాల్లో పోటీ చేస్తోంది. చత్తీస్‌గఢ్‌లో తొలి విడతగా 20స్థానాలకు జరుగుతున్న పోలింగ్‌లో మధ్యాహ్నం 1గంటవరకు 44.55శాతం పోలింగ్ నమోదైంది. పలుచోట్ల ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకున్నాయి.

సుక్మాజిల్లాలో నక్సలైట్లు జరిపిన కాల్పుల్లో ఒక సీఆర్‌పీఎఫ్ కమాండో తీవ్రంగా గాయపడ్డారు. అదే జిల్లాలోని బాండా పోలింగ్ స్టేషన్ సమీపంలో నక్సలైట్లకు భద్రత నడుమ పోలింగ్ కొనసాగిస్తున్నట్లు పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు.

తొలి విడతలో పోలింగ్ జరిగే 20స్థానాల్లో 223 మంది అభ్యర్థులు పోటీపడుతున్నారు. ఛత్తీస్‌గడ్ రాష్ట్రంలో మొత్తం 90స్థానాలుండగా మిగతా 70స్థానాలకు ఈ నెల17న పోలింగ్ జరగనుంది.



## దొంగ ఓట్ల కేసు

# విచారణ నుంచి తప్పుకొన్న 'సుప్రీం'న్యాయమూర్తి

**విజయవాడ,నవంబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ దొంగ ఓట్లపై సుప్రీం కోర్టులో మంగళవారం విచారణకు వచ్చింది. ఈ కేసు విచారణ నుంచి తప్పుకుంటున్నట్లు సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా తెలిపారు. గతంలో ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసినందున ఈ కేసు విచారణ నుంచి తప్పుకుంటున్నట్లు మిశ్రా ప్రకటించారు. ఏపీలో దొంగ ఓట్లపై మాజీ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేశ్ కుమార్ ఆధ్వర్యంలోని సిటిజెన్స్ ఫర్ డెమెక్రసీ పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌పై జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ క్రమంలో కేసు విచారణ నుంచి తాను తప్పుకుంటున్నట్లు జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా ప్రకటించారు. దీంతో సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆదేశాలతో మరో ధర్మాసనం ముందు లిస్ట్ చేయాలని రిజిస్ట్రీకి బిఆర్ గవాయి సూచించారు. జస్టిస్ పికే మిశ్రా గతంలో ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేస్తూ పదోన్నతిపై సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా వెళ్ళారు. దొంగ ఓట్ల కేసు విచారణ సందర్భంలో తన పూర్వ నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకునే పీకే మిశ్రా విచారణ నుంచి తప్పుకుంటున్నట్లు స్పష్టం చేసారు. అంతకు మించి ఆయన ఎటువంటి వ్యాఖ్యానం చేసారు. ఈ కేసు విచారణ ఏ బెంచి లిస్టు అవుతుందనే విషయంపై రెండు,మూడు రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## అంగన్‌వాడీ కేంద్రాల్లో

# పలు సంస్కరణలు

## పిల్లలకు పైలట్ ప్రాజెక్టుగా ఫ్లేవర్డ్‌మిల్క్ అందజేత

## ఆదివాసీ గురుకుల పాఠశాలల్లో హాస్టల్ వెల్ఫేర్ అధికారుల నియామకం

**విజయవాడ,నవంబరు 7,ప్రభాతవార్తప్రతినిధి:** స్త్రీ, శిశు సంక్షేమం ప్రధాన అభివృద్ధి లక్ష్యంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో పలు సంస్కరణలను చేపట్టినట్లు సీఎం జగన్ పునరుద్ఘాటించారు. ఈ లక్ష్యంలో భాగంగా రక్తహీనత సమస్య పరిష్కారాన్ని ఒక నిర్దేశిత లక్ష్యంతో పూర్తి పరిష్కరిస్తున్నామన్నారు. గ్రామీణ స్త్రీలల్లో అత్యధికంగా కన్పిస్తున్న సర్వైకల్ క్యాన్సర్ నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. బాలింతలు,చూలింతల ఆరోగ్యం విషయంలో ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. ఇదే సందర్భంలో రూ.3,364 కోట్లతో సంక్షేమ హాస్టళ్ళతోసహా అన్ని గురుకుల పాఠశాలల్లో నాడు, నేడు కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతి హాస్టల్‌లో 10 రకాల వస్తువులను వంటగదిలో ఏర్పాటు చేస్తామన్నారు. మహిళా,శిశు సంక్షేమశాఖ, గురుకులాలు, సంక్షేమ హాస్టళ్ళపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ హాస్టళ్ళ సంక్షేమానికి మొదటి విడుతలో భాగంగా హాస్టళ్ళ కోసం రూ.1500కోట్లు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. ఇందుకు సంబంధించిన పనులన్నీ వచ్చే యేడాది జనవరిలో ప్రారంభానికి కార్యచరణను సిద్ధం చేస్తున్నామన్నారు. అంగన్‌వాడీలలో సూపర్‌వైజర్ల పోస్టులను భర్తీ చేసామన్నారు. అంగన్‌వాడిల్లో పాలసరఫరాపై నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. వాటి ఫలితాలను సమీక్షించాలన్నారు. ఈ కార్యక్రమం నూటికి నూరుశాతం పంపిణీ జరిగినట్లు అధికారులిచ్చిన సమాచారం పట్ల సీఎం జగన్ సంతృప్తిని వ్యక్తం చేసారు. డిసెంబరు 1 నుంచి అంగన్‌వాడీ కేంద్రాల్లో ఫ్లేవర్డు మిల్క్‌ను అమలు చేయడానికి చర్యలు తీసుకున్నామన్నారు. మొదట పైలెట్ ప్రాజెక్ట్ కింద ముందుగా కొన్ని అంగన్‌వాడీ అమలు చేస్తా మన్నారు, ఆ తరువాత మూడు నెలల్లో రాష్ట్రంలోని అన్ని అంగన్‌వాడీల్లో సరఫరా చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు, అంగన్‌వాడీలలో టాయిలెట్లు నిర్వహణ, పరిశుభ్రతకు పెద్ద పీట వేయాలన్నారు, మొత్తం మూడు దశల్లో నాడు,నేడు కార్యక్రమం అమలవుతుందన్నారు. గురుకుల పాఠశాలలు, హాస్టళ్ళతో కలిపి 3013చోట్ల నాడు,నేడు పనులు జరుగుతున్నాయన్నారు. ఇందులో భాగంగా సుమారు 1366 చోట్ల నాడు,నేడు పనులు చేపట్టాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. దశాబ్దాలుగా వెనుకబాటుకు గురైన కర్నూలు పశ్చిమ ప్రాంతంలోని హాస్టళ్ళన్నింటిని కుడా నాడు,నేడులో యుద్ధప్రతిపాదికన బాగు చేయాలని సీఎం జగన్ సమావేశంలో ఆదేశించారు. హాస్టళ్ళు,అంగన్‌వాడీ కేంద్రాల్లో సంక్షేమానికి సంబంధించి టోల్‌ఫ్రీ నెంబర్లు ప్రత్యేకంగా ఉండాలన్నారు. వైఎస్సాఆర్ సంపూర్ణ పోషణ్ కార్యక్రమం అమలులో లోపాలు తలెత్త కూడదన్నారు. ఈ పథకం కింద మనం మహిళలు,పిల్లలకు పౌష్టికాహారం ఇవ్వడం కోసం గతంలో ఎన్నడు లేని రీతిలో రూ.1863కోట్లు వ్యయం చేస్తున్నామని స్పష్టం చేసారు. రాష్ట్రంలో ప్రతి పాప కనీసం డిగ్రీ చదవాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఆదిశలో మనం చర్యలను

≫2

# రూ.200 కోట్లతో బెజవాడ దుర్గమ్మ ఆలయ అభివృద్ధి

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 7, ప్రభాతవార్త:** బెజవాడ దుర్గమ్మను దర్శించుకోడానికి వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించడమే గీటురాయిగా మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నామని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు అన్నారు. మంగళవారం ఆయన దుర్గమ్మ ఆలయాభివృద్ధికి రు.200 కోట్లతో రూపొందించబోతున్న ముసాయిదా ప్రణాళికను ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆలయాభివృద్ధికి కేటాయించిన ఈ నిధులతో దసరా ఉత్సవాలు, భవానీ మాలలు వంటి రద్దీ రోజుల్లో కూడా భక్తులకు సులభంగా దుర్గమ్మ దర్శనం, భోజన వసతి,తదితర అన్ని సౌకర్యాలను ఇందులో పొందుపరుస్తున్నామన్నారు. ఇప్పటివరకు 500 మంది ఒకేమారు భోజనం చేసే వసతిని సుమారు 2500మందికి భోజనం ఒకేసారి చేసేలా అన్నదాన ప్రాంగణంఏర్పాటు చేస్తామన్నారు. అలాగే భక్తులకు వసతి సౌకర్యం కూడా ఏర్పాటు చేస్తామన్నారు. కనకదుర్గానగర్ వద్ద మల్టీలెవల్ కార్‌పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. సమావేశంలో ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## స్కిల్‌స్కామ్‌లో బయటపడిన

# చంద్రబాబు అక్రమాలు



## సిఎం జగన్ గురించి మాట్లాడే అర్హత లోకేష్‌కు లేదు: మంత్రి జోగి రమేష్

**విజయవాడ,నవంబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర మాజీ మంత్రి నారా లోకేష్‌కు సీఎం జగన్ గురించి మాట్లాడే కనీస అర్హత లేదని ఏపీ గృహనిర్మాణ శాఖా మంత్రి జోగి రమేష్ వ్యాఖ్యానించారు. సాక్షాత్తు రాజ్‌భవన్ వెలుపల లోకేష్ దురహంకారంతో తమకు అడ్డువచ్చిన వారిని తొక్కుకుంటూ పోతామని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌ను ఉద్దేశించి మాట్లాడారన్నారు. తప్పులు చేస్తే చట్టం తన పనితాను చేసుకుంటూ పోతుందన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ ఇప్పటికే ఏపీ ప్రజలు టీడీపీని ఓడించి,తుంగలో తొక్కారన్నారు. మళ్ళీ వచ్చే ఎన్నికల్లోను ఇదే పరిస్థితి అన్నారు. ఆయన తండ్రి చంద్రబాబు స్కిల్ స్కామ్‌తో సహా అనేక అక్రమాల్లో అడ్డంగా దొరికిపోయాడన్నారు. ఒక్కొక్కటిగా ఆయన పాపాలు బయటకు వస్తున్నాయన్నారు. ఇందులో సీఎం జగన్ పాత్ర ఏమిటో చెప్పాలన్నారు. భయంలేని వాడు ఇన్నాళ్ళు ఢిల్లీలో ఉన్నారో వెల్లడించాలన్నారు. ఏపీ గవర్నర్‌ను కలిసిన అనంతరం టీడీపీ నేత నారాలో లోకేష్ మీడియా ఎదుట చేసిన వ్యాఖ్యలపై మంత్రి జోగి రమేష్ తీవ్రంగా స్పందించారన్నారు. నారా లోకేష్‌కు ఈడీ,ఐటీ ఎవరి పరిదిలో ఉన్నాయో తెలియదా ? అని ప్రశ్నించారు.,లోకేష్ ఎటువంటి క్రూర మనస్తత్వం కలిగిన వాడే ఆయన మాటలే చెబుతున్నాయన్నారు..అణిచివేత,అక్రమాలు టీడీపీ లక్షణాలన్నారు. అందుకే బలహీనవర్గాలు ఆ పార్టీని పక్కన పెట్టాయన్నారు. అధికార మదంతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన వ్యక్తి చంద్రబాబు అన్నారు. మా ఎంపీలు,ఎంఎల్ఏలను లాక్కున్నప్పుడు ప్రజాస్వామ్యం గుర్తుకు రాలేదా? అన్నారు. గవర్నర్‌కు ప్రజాస్వామ్యం,చట్టం గురించి తెలియదని లోకేష్ అనుకుంటున్నారు. సిద్దార్ధ లూథ్రా వంటి గంటకు రూ.కోటిన్నర తీసుకునే లాయర్లతో వాదించినా ఎందుకు బెయిల్ రాలేదో లోకేష్ చెప్పాలన్నారు.



మంగళవారం పుటపర్తిలో రైతుభరోసా మెగా చెక్‌ను ఆవిష్కరిస్తున్న సిఎం జగన్

# మంచి చెడులు గుర్తించి అండగా నిలవండి

>> రైతన్నలకు 2204.77 కోట్ల రైతుభరోసా పీఎం కిసాన్ సాయాన్ని నేడు నేరుగా రైతుల ఖాతాల్లోకి జమ అవుతున్నాయన్నారు. నేటి ప్రభుత్వంలో ఎలాంటి దళారీ వ్యవస్థ లేదన్నారు. రాష్ట్రంలో అర ఎకర ఉన్న రైతాంగం 50శాతం ఉన్నారని, పెట్టుబడికై రైతులు అప్పులు చేసి ఇబ్బంది పడుతున్న దృష్ట్యా రైతన్నలకు వైసిపి ప్రభుత్వం వైఎస్ఆర్ రైతుభరోసా అందజేసి అండగా నిలుస్తోందన్నారు. ప్రతి యేటా ఒక్కొక్క రైతుకు రూ.13,500ల చొప్పున ఇప్పటి వరకు ప్రతి రైతుకు రూ.65,500ల రూపాయల లబ్ధి చేకూరిందన్నారు. ఇప్పటివరకు తమ ప్రభుత్వ హయాంలో రైతుభరోసా క్రింద 33,209.81 కోట్ల రైతులకు అందించామన్నారు. 14సంవత్సరాలపాటు 3సార్లు ముఖ్యమంత్రిగా ఉన్నచంద్రబాబు నాయుడు రైతు సంక్షేమానికి నిరుపేద, అట్టడుగు వర్గాల సంక్షేమానికి ఏమిచేశారో చెప్పాలని ప్రశ్నించారు. నేడు రాష్ట్ర వ్యాప్తంగా గ్రామస్థాయిలో 10,700 రైతుభరోసా కేంద్రాలు ఏర్పాటుచేసి రైతన్నను చెయ్యిపట్టుకొని నడిపించే పరిస్థితి ఈ ప్రభుత్వంలో జరుగుతున్నదన్నారు. వైసిపి,టిడిపి ప్రభుత్వాలలో రైతు సంక్షేమంలో తేడాను గుర్తించాలన్నారు. గతటిడిపి ప్రభుత్వంలోఎప్పుడూ కరువు కాటకాలతోరైతులు తల్లడిల్లేవారని,నేడు వాటికి తావేలేదన్నారు.ఇన్‌పుట్ సబ్సిడీ, పంటనష్టపరిహారం సకాలంలోఅందిస్తున్నది వైసిపి ప్రభుత్వమేనన్నారు. రైతాంగాన్ని ఆదుకోవడంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 60 వేల కోట్ల ధాన్యాన్ని కొనుగోలు చేసి అందులో కనీస మద్దతు ధరకై ఆర్‌బికేల ద్వారా 8వేల కోట్లను వెచ్చించి రైతులకు అందించామన్నారు. గతంలో సున్నావడ్డీ,రుణమాఫీ, వంటివి అటకెక్కాయని, సున్నావడ్డీ అంటే ప్రస్తుత ప్రభుత్వంలో నిజమైన అర్థంలో అందిస్తున్నామన్నారు. భూముల రికార్డులను ఆధునీకరిస్తూ సమగ్ర భూ సర్వే చేపట్టడంతో పలు సమస్యలకు శాశ్వత పరిష్కారం మార్గం సుగమం అయ్యిందన్నారు. 20 సంవత్సరాలకు పైబడ్డ అసైన్డ్ భూములకు, చుక్కల భూములకు శాశ్వత భూ హక్కు కల్పిస్తున్నామని, ఆనాడు చంద్రబాబునాయుడు వీటిపై ఎందుకు దృష్టి సారించలేదని సిఎం ప్రశ్నించారు. చంద్రబాబు హయాంలో కరువు మాశం,కరువు ఉన్నప్పుడు చంద్రబాబు ఏం చేశారంటే రుణమాఫీ చేస్తామని రైతాంగాన్ని మోసం చేశారన్నారు.గత ప్రభుత్వంలో 5 సంవత్సరాలలో రైతు సంక్షేమం కోసం 15వేల కోట్లు కేటాయించగా, నేడు 53 నెలల కాలంలో రైతుల సంక్షేమానికి 1.75 లక్షల కోట్లు వెచ్చించామన్నారు. నేడు అక్కచెల్లెమ్మల కోసం రూ.2.40 లక్షల కోట్లు వారి ఖాతాల్లోకి చేర్చామని, అవి చంద్రబాబు హయాంలో ఎవరిజేబుల్లోకి వెళ్ళాయో తెలియజేయాలన్నారు. చంద్రబాబుకు అధికారం ఎందుకు కావాలి? రాష్ట్రాన్ని దోచుకునేందుకు, పంచుకునేందుకా? అని ఆయన ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి అభ్యర్థన మేరకు నియోజకవర్గంలోని 31రహదారుల అభివృద్ధికి రూ.35కోట్లు మంజూరుచేస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. కాగా, ముఖ్యమంత్రి ప్రసంగం ఆద్యాంతం ఎక్కడా కూడా శ్రీసత్యసాయిజిల్లా ప్రస్తావన లేకుండా అనంతపురం జిల్లాలోని పుట్టపర్తిలో అంటూ ముఖ్యమంత్రి ఉచ్చరించడం కొసమెరుపు. ఈ కార్యక్రమంలో మంత్రులు పెద్ది రెడ్డిరామచంద్రారెడ్డి, గుమ్మనూరు జయరాం, ఉష శ్రీ చరణ్, కాకాని గోవర్ధన్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, ఉమ్మడి అనంతపురం జిల్లా జెడ్పి ఛైర్ పర్సన్ బోయగిరిజమ్మ, ఎంపిలు గోరంట్ల మాధవ్, తలారి రంగయ్య, ఎమ్మెల్యేలు దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, తిప్పేస్వామి,మాలగుండ్ల శంకర్‌నారాయణ, సిద్దారెడ్డి, కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, అనంత వెంకటరామిరెడ్డి,తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, జొన్నలగడ్డ పద్మావతి, ఎమ్మెల్సీలు మంగమ్మ, వై.శివరామిరెడ్డి,అగ్రికల్చర్ మిషన్ వైస్ ఛైర్మన్ ఎం.వి.ఎస్.నాగిరెడ్డి, రాష్ట్ర రజక కార్పోరేషన్ ఛైర్మన్ మీసాల రంగన్న, ప్రభుత్వ విద్యాసలహాదారుడు ఆలూరు సాంబశివారెడ్డి, జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు,ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి, పుట్టపర్తి మున్సిపల్ ఛైర్మన్ తుంగ ఓబుళపతి, పుడా వైస్ ఛైర్‌పర్సన్ జి.లక్ష్మీనరసమ్మ, ఎడిసిసి బ్యాంకు ఛైర్‌పర్సన్ లిఃత, జాయింట్ కలెక్టర్ టి.ఎస్.చేతన్, జిల్లా అగ్రిఅడ్వైజరీ బోర్డు ఛైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, సిడబ్ల్యూసి ఛైర్‌పర్సన్ మేడా రామలక్ష్మి, వాల్మీకి బోయ కార్పోరేషన్ ఛైర్మన్ పోగాకు రామచంద్రలతో పాటు వివిధ శాఖల రాష్ట్ర అధికారులు, జిల్లా అధికారులు పెద్ద ఎత్తున రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# అణచివేత వైఖరితో నిరంకుశ ప్రభుత్వం

>> లోకేష్ నేతృత్వంలో ఆ పార్టీ నాయకులు రాజ్‌భవన్‌లో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను కలుసుకుని ప్రభుత్వంపై పలు అభియోగాలతో కూడిన వినతి పత్రం అందజేశారు.టీడీపీ సానుభూతిపరులపై 60వేలకు పైగా కేసులు ఎటువంటి ఆధారాలు లేకుండా పెట్టారన్నారని వివరించారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ రాష్ట్రానికి రాకుండా అడ్డుకున్నారన్నారు.గవర్నర్‌ను కలుసుకున్న అనంతరం నారా లోకేష్ రాజ్‌భవన్ వెలుపల మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబుపై ఆధారాలు లేకుండా కేసులు పెట్టారన్నారు. రాజ్యాంగాన్ని కాపాడాలని గవర్నర్‌ను కోరామన్నారు. 53నెలల జగన్ పాలనలో బీసీ,ఎస్సీ,ఎస్టీలపై జరిగిన దాడుల గురించి గవర్నర్‌కు వివరించామన్నారు.పదో తరగతి చదివే బాలుడు అమర్నాథ్‌గౌడ్ హత్యోదంతం మొదలుకుని దళితుడైన శ్యామ్‌కుమార్‌పై మూత్రంపోసి దాడి చేసిన ఘటన వరకు వివరించామన్నారు. రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాల గురించి తెలియజేశామన్నారు. ప్రజల కోసం పోరాడితే దొంగకేసులు పెడుతున్నారన్నారు. భయం మా బయోడేటాలోనే లేదన్నారు. అడ్డొస్తే తొక్కుకుంటూ వెళ్తామన్నారు.దొంగకట్టు చేర్చడంపై మా పోరాటం కొనసాగిస్తామన్నారు.ముఖ్యమంత్రి పేరుపైనా దొంగ ఓట్లు ఉన్నాయన్నారు.అప్రజాస్వామ్య విధంగా జరుగుతున్నాయన్నారు.అచ్చెన్నాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం బృందం బుధవారం ఎన్నికల సంఘాన్ని కలుస్తుందని,జనసేనతో ఉమ్మడి కార్యాచరణ ప్రణాళికపై విడుదల చేస్తామన్నారు. రాష్ట్రంలో కరువుతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. మంచినీటి సమస్య ఉందన్నారు.ఈ సమస్యలపై జనసేనతో కలిసి ప్రజాఉద్యమం చేపడతామన్నారు.టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరపు అచ్చెన్నాయుడు, మాజీ మంత్రులు కొల్లు రవీంద్ర,పీతల సుజాత,ఎంఎల్సీ పర్చూరి అశోక్‌బాబు,దూళిపాళ నరేంద్ర గవర్నర్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

# చంద్రబాబుకు కేటరాక్ట్ ఆపరేషన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్7:** టిడిపి అధినేత,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి వైద్యులు కేటరాక్ట్ ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేశారు.ఇప్పటికే రెండు సార్లు గచ్చిబౌలిలోని ఏఐజి ఆసుపత్రిలో చంద్రబాబు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. నాలుగు రోజుల క్రితం ఏఐజి ఆసుపత్రి వర్గాలు ఒకరోజు అక్కడే ఉండి పలు వైద్య పరీక్షలు చేయించుకుని ఇంటికి వెళ్లారు. సోమవారం మరోసారి ఆసుపత్రికి వెళ్లిన ఆయనకు వైద్యుల బృందం వివిధ వైద్యపరీక్షలు చేయడంతోపాటు చర్మ సంబంధిత చికిత్స అందించింది. మంగళవారం ఎల్వీ ప్రసాద్ ఆసుపత్రిలో కేటరాక్ట్ ఆపరేషన్ విజయవంతంగా పూర్తి చేశారు. అనంతరం ఆయన జూబ్లీహిల్స్‌లోని తన నివాసానికి చేరుకున్నారు.

# రైతును ఆదుకోండి


మంగళవారం కర్నూలులో మీడియాతో మాట్లాడుతున్న గిడుగు రుద్రరాజు

>> పెట్టుబడి వ్యయాలు మట్టిపాలవుతుండగా కావునా రైతుల బాధలను అర్థం చేసుకుని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు సహాయ సహకారాలు అందించాలని కోరారు.రైతులను ఆదుకోకపోతే దూరప్రాంతాలకు వలస వెళ్లడం కూలీలుగా మారి ఆత్మహత్యలు చేసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీసీసీ సె క్రటరీలు,టీడీ మయప్పన్,టీడీ జేడీ శీలం,కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్,రాష్ట్ర కాంగ్రెస్ మీడియా ఛైర్మన్ ఎం.తులసిరెడ్డి,రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఛైర్పన్ తాంతియ కుమారి,రా ష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఏ.కరుణాకరబాబు, కర్నూలు సిటీ అధ్యక్షులు జాన్ విల్సన్,ఎన్‌ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు బి.బతుకన్న మరియు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

**డీసీసీ అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన బాబూరావు**: జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైన మంత్రాలయ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బాబూరావు మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆఫ్ భ్యులుగా పదవీ బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర,రా ష్ట్ర ప్రభుత్వాలల్లో రాబోయే కాలంలో కాంగ్రెస్ రా ష్ట్ర ప్రభుత్వాల ఏర్పాటుకు కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సహాయ సహకారాలు తీసుకుంటామని కాంగ్రెస్ నాయకులు అయినటువంటి రాహుల్ గాంధీ మరియు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే,పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు వారి ఆదేశాలతో పార్టీని ముందుకు తీసుకువెళ్తానని రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేయడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు.


మంగళవారం ఉత్తరాఖండ్‌లోని కేదారనాథ్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన రాహుల్ గాంధీ

# ముందస్తు బెయిలుపై విచారణ 22కు వాయిదా

>> న్యాయవాదులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసారు.ఈ కేసు బుధవారం విచారణకు వచ్చే అవకాశమున్నట్లు ఆయన తరపు న్యాయవాదులు తెలిపారు..ఉచిత ఇసుక పథకం పేరుతో చంద్రబాబు ఆయన అనుచరుల వర్గీయులు ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టారని ఏపీఎండీసీ డైరెక్టర్ సివిడీకి ఫిర్యాదు చేశారు. దాని మీదట సీఐడీ కేసు నమోదు చేసింది.ఈ వ్యవహారంలో చంద్రబాబు ఏపీ హైకోర్టును ముందస్తు బెయిల్ కోసం ఆశ్రయించారు.ప్రభుత్వం తీసుకున్న విధానపరమైన నిర్ణయాలపై సీఐడీ కేసు నమోదు చేయటం సరికాదని చంద్రబాబు తరపు న్యాయవాదులు పిటిషన్‌లో పేర్కొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాల్లో పలు సంస్కరణలు

>> వేగవంతంగా చేపట్టాలన్నారు.సామాజిక వర్గాలతో నిమిత్తంలేకుండా ప్రతి మహిళా ఆర్థికంగా లబ్ధిదారి కావాలన్నారు.ఇంట బయటా గౌరవంగా జీవించే విధంగా ప్రభుత్వం అండగా నిలవాలన్నారు. మహిళలు,పిల్లలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే మంచి సమాజం ఏర్పడుతుందని సీఎం జగన్ అభిప్రాయపడుతున్నారు.ఈ సందర్భంగా ఆయన అధికారంలోకి వచ్చిన నాటి నుండి తమ పాలనలో అమ్మ ఒడి,రైతు భరోసా, ఫించను కానుక,సున్నా వడ్డీ పథకం,విద్యాదీవెన,వాహనమిత్ర,మత్స్యకార భరోసా,నేతన్న నేస్తం,జగనన్న చేదోడు లాంటి వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ.42,465 కోట్లు సుమారు నాలుగు కోట్ల లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమచేసినట్లు సీఎం జగన్ తెలిపారు. వైఎస్సార్ చేయూత పథకం కింద రూ.4500 కోట్లు ఇవ్వామన్నారు. 45-60 ఏళ్లలోపు మహిళలకు చేయూతను అందిస్తామన్నారు.ఎంపిక చేసిన మహిళలకు ఏటా రూ.18,750లు ఇస్తామన్నారు. మొత్తంగా ఈ పథకం కింద మహిళలకు నాలుగేళ్ళలో రూ.75వేలు అందజేస్తామన్నారు. మహిళలకు స్థిరమైన ఆదాయం కల్పించేలా ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు.దాదాపు కోటి మందికిపైగా మహిళలకు చేయూత,ఆసరా ద్వారా ప్రయోజనం లభిస్తోందన్నారు.తొమ్మిదిలక్షల మందికిపైగా మహిళలకు రూ.6700కోట్లు ఆసరా కింద ఇస్తున్నామన్నారు.ఏటా రూ.11వేల కోట్లు చొప్పున నాలుగేళ్ళలో రూ.44వేల కోట్లు మహిళలకే అందజేయనున్నామన్నారు.ఆ దిశలో కార్యచరణ సాగుతుందన్నారు.తద్వారా కోటి మంది మహిళలకు చేతికి ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు,మహిళలు ఆర్థికంగా కుటుంబాలను స్థిరం చేస్తారన్నారు.ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థను, మహిళల జీవితాలను మారుస్తుం దన్నారు. సమాజంలో అణగారిన వర్గాల్లోని మహిళల జీవితాల్లో వెలుగును నింపుతుం దన్నారు.వారి కాళ్ళమీద వాళ్ళు నిలబడగలిగేలా వారికి మన సహకారం అందించాలన్నారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీలకు చెందిన మహిళలకు ఈ వైఎస్సార్ చేయూత ద్వారా పూర్తి ప్రయోజనం జరుగుతుందన్నారు.పారదర్శకంగా,సంతృప్త స్థాయిలో తాము ఈ కార్యక్రమాన్ని అమలులోకి తీసుకువస్తున్నామన్నారు.ఈ వర్గాల మహిళలు కుటుంబ బాధ్యతలను నిర్వర్తిస్తున్నారనా న్నారు.వీరు సుదీర్ఘ కాలం నుండి నిరాదరణకు గురయ్యారన్నారు. వీరంతా స్వయం సహాయక సంఘాల్లో ఉన్నారన్నారు.చేయూత కింద ఎంపిక అయిన మహిళలకు అందించే సహాయం వారి జీవితాలను మార్చేందుకు ఉపయోగపడాలన్నారు.స్థిరమైన ఆదాయాలను కల్పించే దిశగా వారికి ఉపాధి అవకాశాలను కల్పించాలన్నారు.మహిళలకు సున్నా వడ్డీ రుణాలతో ఇప్పటికే ప్రయోజనం కలిగించామన్నారు. వైఎస్సార్ ఈబీసీ నేస్తం కార్యక్రమం ద్వారా 45 నుంచి 60 ఏళ్ల మధ్య వయస్సున్న అగ్రవర్ణ సామాజికవర్గాల మహిళలకే ఏడాదికి రూ.15వేల చొప్పున మూడేళ్లలో రూ.45వేలు నగదు ప్రోత్సహం అందజేస్తున్నామని తెలిపారు. వీరందరు ఆర్థికంగా స్వావలంబన పొందే విధంగా మూడేళ్ళలో మొత్తంగా రూ.1800కోట్లు అందజేస్తున్నామన్నారు.ఈ ఏడాది రూ.600కోట్లు కేటాయించామన్నారు.ఈ పథకం పట్ల అగ్రవర్ణ మహిళలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:07/11/23

DAY - SINGAM SERIES Dr No:212
1st Prize Rs.100000/- 864873
2nd Prize Rs.7000/- 69771
3rd Prize Rs.3500/-
03461 12979 32651 62112 66740
72364 72802 73632 96848 98978
4th Prize Rs.200/-
0799 1426 1701 1784 2382 3154 5831
6689 6875 8492
5th Prize Rs.100/-
0679 4811 5102 5478 5700 5847 5975
6679 6984 9900
6th Prize Rs.50/-
0134 1772 2887 5193 6391 7905 9254
0163 1911 2914 5306 6523 8032 9428
0237 1914 3101 5362 6543 8134 9474
0348 1936 3125 5527 6650 8176 9555
0526 1950 3293 5587 6674 8209 9582
0719 2000 3317 5620 6739 8257 9593
0838 2058 3414 5663 6746 8370 9616
1165 2303 3489 5750 6766 8526 9648
1422 2316 3576 5816 6922 8825 9707
1452 2442 3927 5875 7202 8927 9805
1506 2444 4354 5895 7459 8956
1614 2470 4553 5921 7605 8998
1631 2553 4571 6184 7669 9110
1681 2595 4949 6246 7773 9194
1761 2702 4963 6281 7876 9232

DAY - KUIL SERIES Dr No:212
1st Prize Rs.100000/- 659509
2nd Prize Rs.7000/- 96749
3rd Prize Rs.3500/-
06814 14594 15543 19509 28069
40551 58941 70885 78443 91943
4th Prize Rs.200/-
0240 0440 0463 1238 1675 2396 2639
2903 2938 9153
5th Prize Rs.100/-
0309 0465 2413 4930 6820 7448 8249
8611 9679 9834
6th Prize Rs.50/-
0124 1841 3166 4746 6156 7223 8758
0265 1843 3300 4995 6252 7365 8818
0297 1873 3475 5009 6337 7416 8885
0349 2128 3781 5359 6396 7619 9021
0351 2137 3880 5431 6410 7671 9169
0371 2145 3950 5436 6471 7681 9212
0430 2337 4030 5445 6568 7735 9523
0562 2343 4065 5551 6633 7737 9552
0745 2490 4077 5646 6674 7800 9609
0802 2560 4151 5650 6687 8409 9857
1211 2563 4220 6026 6731 8482
1277 2615 4495 6039 6791 8483
1412 2718 4526 6058 6848 8555
1551 2774 4617 6084 6872 8624
1827 3081 4685 6142 7020 8728

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:07/11/23

DAY - ROSA SERIES Dr No:212
1st Prize Rs.100000/- 757728
2nd Prize Rs.7000/- 54125
3rd Prize Rs.3500/-
07068 17973 33632 50548 53494
55543 61428 66107 66920 69661
4th Prize Rs.200/-
1316 1321 1580 2572 3630 4741 4871
8564 8571 9805
5th Prize Rs.100/-
0045 1262 1804 3692 4687 5017 5567
6844 7242 9267
6th Prize Rs.50/-
0293 2244 3330 4324 5523 7862 8899
0506 2276 3375 4340 5585 7957 8941
0580 2317 3400 4429 5597 7999 9065
0647 2355 3424 4491 5934 8020 9068
1015 2490 3492 4565 6016 8025 9350
1081 2582 3783 4639 6282 8063 9503
1201 2585 3884 4826 6473 8067 9542
1204 2762 3951 5054 6984 8104 9706
1297 2825 3971 5154 7298 8160 9855
1313 2974 3978 5162 7316 8185 9957
1372 3061 3982 5189 7416 8320
1750 3097 4085 5232 7489 8556
1890 3235 4195 5412 7543 8632
1969 3326 4212 5441 7736 8674
2109 3329 4271 5472 7831 8859

DAY - DEAR SERIES Dr No:212
1st Prize Rs.100000/- 568192
2nd Prize Rs.7000/- 43546
3rd Prize Rs.3500/-
01023 28904 33225 40054 64487
68119 76878 80857 82382 83371
4th Prize Rs.200/-
0651 1461 2442 2882 4313 4782 5174
6369 8186 9136
5th Prize Rs.100/-
0022 2534 4742 5065 5103 5440 6999
7575 8280 8762
6th Prize Rs.50/-
0077 1315 2822 4469 5871 7132 8824
0138 1454 3033 4470 6024 7359 8865
0149 1485 3211 4523 6171 7373 9215
0238 1743 3237 4552 6383 7454 9228
0350 1795 3344 4597 6404 7578 9285
0488 1857 3355 4738 6610 7675 9401
0611 1981 3434 4816 6643 7697 9453
0763 2053 3636 4975 6764 7707 9489
0863 2165 3974 5157 6771 7832 9843
0888 2199 4064 5253 6792 7935 9931
0962 2220 4269 5288 6987 7937
1178 2254 4296 5533 7038 8353
1230 2373 4314 5572 7057 8463
1260 2426 4353 5638 7088 8532
1281 2434 4395 5826 7094 8562

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:07/11/23

DAY - THANGAM SERIES Dr No:212
1st Prize Rs.100000/- 998611
2nd Prize Rs.7000/- 19913
3rd Prize Rs.3500/-
25766 46670 47349 54939 56110
61381 67345 75874 77628 87695
4th Prize Rs.200/-
0134 0812 2014 2315 2586 4701 5256
6174 7616 9797
5th Prize Rs.100/-
0564 0579 3511 4240 4560 4582 5515
7017 8365 8593
6th Prize Rs.50/-
0204 1433 2838 4050 6202 7429 8412
0435 1468 2959 4150 6206 7553 8823
0479 1614 2981 4174 6231 7731 9014
0617 1664 2987 4199 6235 7739 9086
0785 1781 3081 4764 6274 7873 9244
0829 1872 3137 4783 6340 8010 9698
1040 2089 3309 4907 6576 8101 9765
1061 2206 3336 5109 6689 8114 9844
1086 2244 3449 5146 6808 8121 9925
1088 2582 3498 5649 6834 8139 9928
1105 2618 3513 5692 7067 8250
1140 2622 3544 5856 7226 8286
1181 2660 3612 5928 7245 8315
1187 2737 3614 6104 7397 8391
1270 2792 3678 6151 7418 8406

DAY - VAIRAM SERIES Dr No:71
1st Prize Rs.50000/- 672916
2nd Prize Rs.7000/- 71199
3rd Prize Rs.3500/-
04407 16422 29038 31047 41857
44643 47748 52985 53916 63224
4th Prize Rs.200/-
1041 1890 2046 2240 2567 3321 4712
5361 8122 8182
5th Prize Rs.100/-
2468 3516 4390 5132 6148 6834 7036
7270 8384 9418
6th Prize Rs.50/-
0027 2199 3870 5150 6470 7335 9133
0394 2284 3995 5310 6486 7388 9320
0475 2292 4037 5318 6560 7429 9421
0676 2312 4040 5380 6566 7501 9431
0730 2321 4048 5393 6591 7541 9522
0955 2738 4292 5534 6811 7607 9537
1149 2926 4295 5782 6873 7672 9547
1216 2955 4458 5822 6920 7715 9656
1345 3025 4660 5957 6974 7864 9816
1630 3070 4724 6063 7055 8080 9879
1649 3184 4766 6171 7093 8317
1705 3278 4887 6189 7142 8914
1744 3285 4997 6303 7165 8929
1758 3328 4998 6441 7226 9052
2074 3745 5141 6466 7331 9122

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:07/11/23

DAY - NALLANERAM SERIES Dr No:212
1st Prize Rs.50000/- 276167
2nd Prize Rs.7000/- 76687
3rd Prize Rs.3500/-
02369 14781 30697 30980 40887
46726 56841 63101 73828 87924
4th Prize Rs.200/-
0901 1871 2056 3560 3984 5731 6320
7386 8335 9549
5th Prize Rs.100/-
0208 0448 4472 5042 6149 7319 7902
8013 8671 9656
6th Prize Rs.50/-
0057 1138 2953 4183 6137 7748 9187
0205 1269 2994 4301 6267 7766 9305
0259 1488 3106 4504 6328 7944 9463
0267 1875 3160 4638 6388 8011 9471
0313 1919 3258 4808 6396 8255 9569
0356 2063 3326 4878 6647 8288 9645
0381 2085 3650 5105 7151 8511 9676
0385 2256 3722 5173 7175 8585 9890
0669 2335 3773 5464 7211 8834 9945
0767 2409 3889 5516 7217 8885 9980
0771 2434 3935 5532 7270 8887
0846 2518 3939 5717 7328 8894
0951 2746 4019 6003 7392 8919
1062 2752 4048 6050 7562 8986
1107 2802 4131 6120 7726 9076

DAY - MANI SERIES Dr No:71
1st Prize Rs.50000/- 494385
2nd Prize Rs.7000/- 29316
3rd Prize Rs.3500/-
02846 05902 07528 23493 50210
64574 83088 91790 94688 98398
4th Prize Rs.200/-
0400 1294 1912 3462 5372 6445 7023
7359 8253 8545
5th Prize Rs.100/-
0980 3442 3977 4291 5740 6776 7268
7973 8429 9709
6th Prize Rs.50/-
0054 1173 2641 3778 6062 7245 9218
0074 1297 2644 3797 6301 7333 9248
0136 1303 2760 3876 6311 7506 9394
0173 1462 2822 3916 6320 7510 9431
0197 1515 2880 4396 6422 7596 9642
0431 1549 2916 4439 6432 7766 9824
0451 1579 2992 4441 6447 7884 9840
0547 1680 3046 4514 6502 8011 9847
0549 1749 3079 4899 6505 8017 9934
0566 2018 3203 5033 6590 8170 9978
0664 2158 3299 5545 6660 8440
0745 2195 3392 5664 7095 8533
0792 2325 3471 5697 7130 8733
1024 2570 3608 5949 7172 8812
1029 2620 3712 5979 7210 9056

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:07/11/23

DAY - KUMARAN SERIES Dr No:212
1st Prize Rs.50000/- 358284
2nd Prize Rs.7000/- 47590
3rd Prize Rs.3500/-
11259 18383 25138 28744 33648
37200 50112 56345 88311 98410
4th Prize Rs.200/-
0637 0776 1114 5019 5716 7594 8695
9501 9860 9930
5th Prize Rs.100/-
1706 2634 3901 4686 4713 4890 5351
6094 7344 8963
6th Prize Rs.50/-
0106 1458 3126 5237 6202 7171 8865
0230 1474 3127 5279 6317 7235 8956
0337 1580 3161 5327 6349 7281 8974
0436 1598 3278 5330 6390 7461 9183
0482 1678 3627 5426 6469 7588 9395
0576 1693 3730 5818 6470 7819 9423
0725 1869 3755 5841 6629 7848 9495
0824 1936 3839 5860 6644 7971 9626
0846 2082 3891 5866 6678 8029 9714
0936 2111 3902 5903 6871 8097 9925
1018 2130 3948 5948 6983 8147
1032 2399 3998 6003 6988 8189
1083 2462 4336 6061 6997 8486
1218 2516 4837 6142 7068 8503
1452 2934 5018 6176 7129 8856

DAY - VISHNU SERIES Dr No:212
1st Prize Rs.50000/- 946846
2nd Prize Rs.7000/- 34714
3rd Prize Rs.3500/-
03950 09574 36805 58004 64813
68213 76485 79996 84122 93064
4th Prize Rs.200/-
0538 1066 1150 1820 2909 4572 5217
5773 8143 8622
5th Prize Rs.100/-
0185 1022 1024 2246 2954 3884 3944
5399 7952 8221
6th Prize Rs.50/-
0065 1948 3135 5033 6581 7654 9140
0190 1974 3148 5081 6582 7860 9186
0727 2151 3240 5116 6683 7866 9540
0792 2258 3257 5183 6720 8013 9683
0810 2438 3813 5391 6728 8028 9697
0862 2511 3917 5611 6776 8086 9713
1054 2535 3985 5781 6816 8301 9750
1221 2582 4118 5981 7069 8334 9901
1293 2638 4203 5985 7182 8375 9902
1504 2684 4292 6051 7340 8402 9932
1507 2815 4378 6124 7431 8425
1575 2840 4405 6175 7501 8800
1707 2914 4637 6267 7531 8868
1761 2999 4876 6440 7559 8949
1870 3094 4906 6506 7580 8983

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:07/11/23

SWARNALAXMI SERIES Dr No:212
1st Prize Rs.50000/- 173336
2nd Prize Rs.7000/- 95206
3rd Prize Rs.3500/-
16501 27273 27904 38421 38898
49942 51230 62648 73927 84349
4th Prize Rs.200/-
0128 0274 0976 2620 4350 5431 5598
5962 6911 8033
5th Prize Rs.100/-
0265 0934 1039 2166 3334 4710 7219
7284 7540 9126
6th Prize Rs.50/-
0001 1643 2940 4658 6004 7606 8950
0085 1731 3019 4782 6243 7684 8963
0133 1773 3088 4950 6250 7758 8977
0183 1779 3135 5173 6381 7922 8982
0245 2005 3290 5310 6684 8039 9262
0350 2092 3325 5319 6704 8136 9462
0429 2248 3365 5377 6729 8221 9498
0495 2361 3385 5644 6744 8242 9551
0580 2476 3663 5658 6871 8315 9559
0947 2492 3781 5675 7099 8486 9990
1015 2582 3909 5696 7207 8630
1207 2593 4244 5729 7225 8706
1549 2679 4286 5772 7240 8750
1577 2778 4303 5780 7441 8831
1583 2809 4612 5907 7446 8907

DAY - LION SERIES Dr No:71
1st Prize Rs.50000/- 761109
2nd Prize Rs.7000/- 72782
3rd Prize Rs.3500/-
15541 26477 37168 48752 59744
61456 72394 83765 94343 94838
4th Prize Rs.200/-
0299 2901 2920 3111 3837 7322 7504
9150 9662 9736
5th Prize Rs.100/-
0347 1503 3661 3927 6116 6815 6991
7777 8885 9622
6th Prize Rs.50/-
0025 0920 2870 4479 6081 7265 9288
0045 0937 3177 4536 6228 7351 9297
0329 1309 3259 4952 6231 7450 9384
0333 1436 3420 5024 6241 7568 9452
0337 1494 3486 5148 6303 7861 9471
0362 1508 3496 5319 6330 7879 9663
0365 1544 3508 5406 6347 8007 9684
0580 1549 3609 5478 6365 8284 9690
0632 1708 3682 5481 6377 8402 9863
0711 1753 3831 5620 6406 8435 9914
0735 1772 3942 5688 6585 8454
0762 2274 3952 5780 6756 8588
0794 2497 4110 5933 7183 8644
0815 2836 4130 5961 7185 8958
0870 2855 4392 6049 7211 9196

# కుమారుడికి బర్త్‌డే గిఫ్ట్‌గా గ్రెనేడ్

## అదికాస్తా పేలి మిలటరీ అడ్వైజర్ మృతి..!

**మాస్కో,నవంబర్7:** ఉక్రెయిన్‌కు చెందిన ఓ సైనిక సలహాదారుడికి గ్రెనేడ్‌ల పెట్టే బహుమతిగా వచ్చింది. దీనిని అతడి కుమారుడికి చూపే క్రమంలో ఒకటి పేలింది. తన కుమారుడికి గ్రెనేడ్‌ను చూపించే క్రమంలో ఉక్రెయిన్ అత్యున్నత సైనిక అడ్వైజర్ ఒకరు ప్రాణాలు కోల్పోయారు. అతడు ఆ దేశ మిలటరీ కమాండర్ ఇన్ చీఫ్ సలహాదారుడిగా వ్యవహరిస్తున్నాడు. ఈ ఘటన సోమవారం చోటుచేసుకొంది. 'నా స్నేహితుడు, సహాయకుడు మేజర్ హెన్నాడి చెస్త్యకోవ్ విషాదకర పరిస్థితుల్లో ప్రాణాలు కోల్పోయాడు. అతడికి వచ్చిన బహుమతుల్లో గుర్తు తెలియని పరికరం పేలి మృతి చెందాడ్శు అని జనరల్ వాలేరి జలుజ్నీ ప్రకటించారు. మరోవైపు ఈ ఘటనపై ఆ దేశ ఇంటరీయర్ మినిస్టర్ ఇగోర్ క్లైమెంకో వెల్లడించారు. హెన్నాడి కుమారుడి పుట్టిన రోజు సందర్భంగా బహుమతుల రూపంలో ఒక గ్రెనేడ్‌ల పెట్టె వచ్చింది. దీనిని అతడు తన కుమారుడికి చూపించాడు. ఆ సమయంలో ఆ బాలుడు గ్రెనేడ్‌ను చేతిలోకితీసుకొని దూరంగా వెళ్లాడు. ఈ క్రమంలో అది పేలింది. హెన్నాడికి దానిని ఎవరు గిఫ్ట్‌గా ఇచ్చారో గుర్తించాం. మరి కొన్ని గ్రెనేడ్లు కూడా ఆ బహుమతుల్లో ఉన్నట్లు కనుగొన్నాం. దర్యాప్తు కొనసాగుతోంద్శి అని వెల్లడించారు. ఈ ఘటనలో 13 ఏళ్ల హెన్నాడి కుమారుడు కూడా తీవ్రంగా గాయపడ్డారు. తొలుత పోలీసులు దీనిని గిఫ్ట్‌బాంబు ఘటనగా అనుమానించారు. కానీ ఆ తర్వాత అది సహచరుడి నుంచి అందిన బహుమతిగా గుర్తించారు. మృతుడికి భార్య, నలుగురు పిల్లలు ఉన్నారు. రష్యాతో యుద్ధం మొదలైన నాటి నుంచి అతడు చురుగ్గా ఉక్రెయిన్ సైనిక వ్యూహాలను నడుపుతున్నారు. గతేడాది ఇలానే ఓ బొమ్మలో పేలుడు పదార్థాలను ఉంచి క్రెమ్లిన్ సన్నిహితుడిగా పేరున్న ఓ మిలటరీ బ్లాగర్‌కు పంపాను. అది పేలి అతడు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే.

# బీహార్ కీలక నిర్ణయం.. రిజర్వేషన్లు 65శాతానికి పెంచాలని ప్రతిపాదన

**పాట్నా, నవంబర్ 7:** బీహార్‌లో ప్రస్తుతమున్న 50శాతం రిజర్వేషన్లను 65శాతానికి పెంచాలని ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ప్రతిపాదించారు. రిజర్వేషన్లకు సంబంధించి బీహార్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో రిజర్వేషన్లు 65శాతానికి పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింద. ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందిన వారికి న్యాయ సర్వీసులు, ప్రభుత్వ న్యాయ కళాశాలలు, యూనివర్సిటీలోలన 10శాతం రిజర్వేషన్లు అమలు చేయనున్నట్లు నీతీశ్ ప్రభుత్వం ఇటీవేల ప్రకటించిన విషయం తెలిసిందే తాజాగా ఎస్సీలకు 20శాతం రిజర్వేషన్ లభిస్తుంది. ప్రస్తుతం ఓబీసీ, ఈబీసీలు కలిపి 30శాతం ఉండగా.. తాజా పెంపుతో అవి43శాతం కానున్నాయి. మరోవైపు ఎస్టీలకు 2శాతాన్ని ప్రతిపాదించారు.దీంతో రాష్ట్రంలో రిజర్వేషన్లు 65శాతానికి చేరుకుంటాయి.

# క్రికెట్ బోర్డును రద్దు చేసిన శ్రీలంక

## భారత్‌పై 55 రన్స్‌కే ఆలౌట్ పర్యవసానం

**హైదరాబాద్, నవంబరు 7, ప్రభాతవార్త:** ప్రపంచ కప్‌లో శ్రీలంక ఘోరంగా పరాజయం పాలైంది. ఇప్పటి వరకూ ఆడిన ఏడు మ్యాచ్‌ల్లో రెండింటిలో మాత్రమే విజయం సాధించింది. తొలి మూడు మ్యాచ్‌ల్లో ఓడిపోయిన లంక జట్టు బంగ్లాదేశ్‌పై గెలిచి ఈ మెగా టోర్నీలో తొలి విజయాన్ని నమోదు చేసింది. ఆ తర్వాత మళ్లీ ఓటముల దారి పట్టింది. ఇంగ్లాండ్‌పై విజయం మినహా ఈ టోర్నీలో శ్రీలంక టీమ్‌కు చెప్పుకోవడానికి ఏమీ మిగల లేదు. ప్రధానంగా భారత్‌పై 55 పరుగులకే శ్రీలంక టీమ్ ఆలౌట్ కావడం జట్టు మానసిక స్థైర్యాన్ని దెబ్బ తీసింది. ఈ మ్యాచ్‌లో కనీస ఆట తీరును కూడా ప్రదర్శించలేకపోయి భారత్‌పై అవమానకర రీతిలో ఓడిపోవడం జరిగింది. శ్రీలంక జట్టు ఏకంగా 5 గురు ఖాతా తెరవకుండానే పెవిలియన్ బాట పట్టారు. ఈ విధంగా వరుస పరాజయం పాలవుతున్న శ్రీలంక టీమ్ వ్యవహారి శైలి, సమర్థత పట్ల ఆ ప్రభుత్వం తీవ్ర అసంతృప్తితో ఉంది. ఈ నేపథ్యంలోనే శ్రీలంక క్రీడా శాఖ మంత్రి రోషన్ రణసింఘే సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఏకంగా లంక క్రికెట్ బోర్డును రద్దు చేస్తూ కీలక నిర్ణయాన్ని అమలు చేశారు. క్రికెట్ టీమ్‌లో అవినీతి ఎక్కువగా ఉందని, తక్షణమే మధ్యంతర బోర్డును ఏర్పాటు చేస్తూ తాజాగా ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ కొత్త మధ్యంతర బోర్డుకు అర్జున రణతుంగను చైర్మన్‌గా నియమించారు. ఈ ప్యానెల్‌లో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి, క్రికెట్ బోర్డు మాజీ ప్రెసిడెంట్‌తో కలిపి ఏడుగురు సభ్యులను నియమించారు. మరి ఈ సారి ఈ నూతన బోర్డు ఎటువంటి జట్టును ఎంపిక చేస్తుందనేది సర్వత్రా ఆసక్తికరంగా తయారయింది.

# దేశంలో కరోనా తాజా కేసులు-8

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, నవంబర్7:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 8 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,01,392 కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,67,904మంది కోలుకోగా 194 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,294కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

## వారం - వర్జ్యం

తేది : 08-11-2023, బుధవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఆశ్వీయుజ మాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
దశమి ఉ.8.23, పుబ్బ రా.7.19
వ.రా.3.18-5.08
దు.ఉ.11.28-12.13
శుభసమయం ఉ.6.00-7.00
స్వాతి కార్తె
రాహుకాలం మ.12.00-1.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** శుభప్రదమైన చర్చలలో పాల్గొంటారు. కష్టించి పనిచేసే తత్త్వం వలన లాభపడతారు.

**వృషభం :** విదేశీయాన యత్నాలు సానుకూల పడతాయి. కొత్త వారితో పరిచయం ఏర్పడుతుంది.

**మిథునం :** ఆర్థికపరమైన సర్దుబాట్లు నేర్పుగా చేయగలుగుతారు. ఆర్థికంగా ఇబ్బందులు చోటు చేసుకోవు.

**కర్కాటకం :** గృహోపకరణ వస్తువులను కొనుగోలు చేస్తారు. ప్రశాంతత కలిగి ఉంటారు.

**సింహం :** కాంట్రాక్టుదారులకు లాభసాటిగా ఉంటుంది. రాయబారాలు సాగిస్తారు.

**కన్య :** క్రమబద్ధమైన ప్రణాళికలను రూపొందించుకుంటారు.ఇరువర్గాల మధ్యలో సయోధ్యను కుదర్చగలుగుతారు.

**తుల :** ఉచిత సలహాలు ఇచ్చేవారి వలన విసుగు కలుగుతుంది. నూతన వస్తువుల కొనుగోలు.

**వృశ్చికం :** ప్రతి విషయంలోనూ ఆచితూచి నేర్పుగా వ్యవహరిస్తారు. స్వల్ప ధనలాభ సూచన.

**ధనుస్సు :** మీ పరోక్షంలో మీపై నేరారోపణలు చేస్తున్న వారిని గుర్తించగలుగుతారు.

**మకరం :** వాయిదా వేయకుండా పనులను సానుకూల పరచుకోవడం చెప్పదగినది.

**కుంభం :** ముఖ్యమైన అగ్రిమెంట్లలోని కీలకమైన లోపాలు మీ దృష్టికి వస్తాయి.

**మీనం :** సంతాన ఆరోగ్య విషయంలో శ్రద్ధను కనబరచవలసి ఉంటుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కో., హైదరాబాద్



## మరో యేడాది పాటు ఎస్వీబిసి చైర్మన్‌గా సాయికృష్ణయాచేంద్ర

**తిరుమల,నవంబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం తిరుమల ఆలయంలో ప్రతిరోజూ తెల్లవారుజాము నుండి అర్ధరాత్రి ఏకాంతసేవ వరకు జరిగే నిత్యకైంకర్యాలు, సేవలతోబాటు ఇతరత్రా ప్రత్యేక కార్యక్రమాలు, ఉత్సవాలు, దేశంలోని హిందూ ఆలయాల్లో జరిగే కార్యక్రమాలు ఎస్వీబిసి ప్రసారం చేస్తోంది. ఈ ఛానెల్ అభివృద్ధి, పాలనా వ్యవహారాలు, నాణ్యమైన కార్యక్రమాలు పర్యవేక్షణ, నిర్వహణకు నియమితులైన ఛైర్మన్ డాక్టర్ విబి సాయికృష్ణయాచేంద్ర పదవీకాలాన్ని మరో ఏడాదిపాటు ప్రభుత్వం పొడిగించింది. ఈ మేరకు మంగళవారం ప్రభుత్వ దేవాదాయ రెవెన్యూశాఖ అధికారులు ఉత్తర్వులు జారీచేశారు. డాక్టర్ యాచేంద్ర ఆధ్వర్యంలో ఎస్వీబిసి మెరుగైన నాణ్యమైన కార్యక్రమాలు ప్రసారమవుతున్నాయి.

## రాష్ట్రంలో రైల్వే కారిడార్ పనులతో పలు రైళ్ల రద్దు

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 7 ప్రభాతవార్త** దక్షిణ మ ధ్య రైల్వే గుంటూరు డివిజన్ పరిధిలో జరుగుతున్న రైల్వే రోలింగ్ కారిడార్ బ్లాక్ సాంకేతిక పనుల కారణంగా రైల్వే శాఖ పలు రైళ్లను రద్దు చేసింది. గుంటూరు న ఉంచి డోన్ వెళ్లే నెంబర్ 17228 ఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 13 నుంచి 19 వరకు, డోన్ ను ంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17227 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 14 నుంచి 20 వరకు వారం రోజులపాటు రద్దు చేశారు. గుంటూరు-కాచిగూడ-గుంటూరుల మధ్య తిరిగే నెంబర్ 17251/52 ఎక్స్‌ప్రెస్ రైళ్లను, మెదక్-కాచిగూడ-మెదక్‌ల మధ్య తిరిగే నెంబర్ 07578/77 ఎక్స్‌ప్రెస్ రైళ్లను, హుబ్లీ నుంచి విజయవాడ వెళ్లే నెంబర్ 17329 ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈ నెల 13 న ఉంచి 19 వరకు రద్దు చేశారు. కాగా విజయవాడ నుంచి హుబ్లీ వెళ్లే నెంబర్ 17330 ఈ నెల 14 న ఉంచి 20 వరకు రద్దు చేశారు. కాచిగూడ-నడికూడి-కాచిగూడల మధ్య తిరిగే నెంబర్ 07791/92, ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లతోపాటు, విజయవాడ నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 07783 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను, గుంటూరు-మాచర్లల మధ్య తిరిగే నెంబర్ 07779 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను, మాచెర్ల-నడికూడి-మాచెర్లల మధ్య తిరిగే నెంబర్ 07580/79 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను, మాచర్ల-గుంటూరుల మధ్య తిరిగే నెంబర్ 07780 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను, గుంటూరు-విజయవాడల మధ్య తిరిగే నెంబర్ 0 7788 ప్రత్యేక రైలు సర్వీసులను ఈనెల 13 నుంచి 19 వరకు రద్దు చేశారు.

## రాష్ట్రవ్యాప్తంగా కొత్త ఆరోగ్యశ్రీ కార్డులు

**రాజంపేట అర్బన్, నవంబరు 7 ప్రభాతవార్త** ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఆరోగ్యశ్రీ కార్డులు ముద్రించాలని నిర్ణయం తీసు కుంది. జగన్‌సర్కార్ తీసుకువచ్చిన సచివాలయ వ్యవస్థలో భాగంగా సచివాలయాల వారిగా కొత్త ఆరోగ్యశ్రీ కార్డులు సిద్ధం చేసేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఈ యేడాదిలోగా ఆరోగ్యశ్రీ కార్డులు ముద్రించి ప్రజలకు పంపిణీ చేయాలని నిర్ణయం తీసు కున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కొత్త ఆరోగ్యశ్రీ కార్డులు ముద్రించే పనిని అప్పగిం చేందుకు టెండర్లను కూడా ఆహ్వానించింది. ఈ పనిని వైద్య ఆరోగ్యశాఖ మౌలిక సదుపాయాల సంస్థకు అప్పగించింది.

# 'ప్రయోగాత్మకంగా బండారుపల్లిలో పశుఆరోగ్య సురక్ష' శిబిరం



పశువైద్యశిబిరంలో రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటరమణారెడ్డి

### - జిల్లా కలెక్టర్ వెంకటరమణరెడ్డి

**శ్రీకాళహస్తిరూరల్,నవంబర్ 7 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం బండారుపల్లి గ్రామంలో మంగళవారం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన' పశు ఆరోగ్య సురక్ష' ప్రయోగాత్మక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.ఈ శిబిరానికి చుట్టుపక్కల సుమారు పాతిక గ్రామాల నుంచి వేలాది పశువులను రైతులు తీసుకొచ్చి వైద్యపరీక్షలు జరిపించుకున్నారు.ఈ సందర్భంగా వైద్యశిబిరాన్ని పశుసంవర్ధక శాఖ సంచాలకులు అమరేంద్ర కుమార్, అదనపు సంచాలకులు వెంకటరావు, సత్యకుమారిలో పర్యవేక్షించారు. నోరులేని జీవాలకు వైద్యపరీక్షలు జరిపి ఉచితంగా మందులు ఇవ్వటం జరిగింది.

**మనుషులకు ఆరోగ్యశ్రీ:పశువులకు పశుఆరోగ్య సురక్ష:** పశువైద్యశిబిరాన్ని పరిశీలించిన తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి ముఖ్యమంత్రి దీర్ఘాలోచనను ప్రశంసించారు. ప్రభుత్వం మనుషులకే కాకుండా నోరులేని జీవాలు పశువుల సంక్షేమాన్ని కూడా పరిగణలోకి తీసుకొని వైద్యశిబిరాలను నిర్వహించటం సమాజం పట్ల ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి గల గుర్తింపుకు, మానవత్వానికి నిదర్శనం అన్నారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాల్లో' పశు ఆరోగ్య సురక్ష' ఒకటని దీనిని తిరుపతి పుణ్యక్షేత్రం జిల్లా మరో పుణ్యక్షేత్రం, పాడి పరిశ్రమలకు నిలయంగా ఉన్న శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఏర్పేడు మండలం బండారుపల్లిలో ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేసినట్లు వివరించారు.ఈ పశువైద్యశిబిరం విజయవంతం అయ్యిందన్నారు.ఈ ప్రాంతంలో పాడిపరిశ్రమను గుర్తించిన పశుసంవర్ధక శాఖ అధికారులు ఏర్పాటు చేయటం వారిలోని వృత్తి ధర్మనానికి నిదర్శనం అన్నారు.గ్రామంలోనూ పరిసర గ్రామాల్లో పశుసంవర్ధక శాఖ అధికారులు,వాలంటీర్లు ఇంటింటా తిరిగి పశువులను గుర్తించారన్నారు.రాష్ట్రంలోని మూడు జిల్లాల్లో ఈ పైలట్ ప్రాజెక్టుకు ఎంపిక చేసారని తిరుపతిజిల్లాలో శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని ఎంపిక చేసారన్నారు.ఈ శిబిరంలో పాడిరైతులకు సంబంధించిన పశువులకు ఇంటి వద్దనే నాలుగు రకాల వైద్యపరీక్షలు నిర్వహించినట్లు కలెక్టర్ వివరించారు.రక్త నమూనాలను ల్యాబ్‌కు పంపినట్లు వివరించారు.భవిష్యత్తులో ఆయా గ్రామాల్లో శిబిరాలు నిర్వహించుటకు పశుసంవర్ధకశాఖకు ఆదేశించినట్లు కలెక్టర్ తెలిపారు.ఓ వైపు రైతులకు రైతు భరోసా పథకం అమలు చేస్తూ వారిని ఆదుకొనుటకు రూ.74కోట్లు ఖాతాల్లో వేసారన్నారు. ఇక మనుషులకు' జగనన్న ఆరోగ్య సురక్ష'కార్యక్రమాలను 45 రోజుల పాటు నిర్వహించారన్నారు.పశుసంవర్ధక శాఖ పశువులకు టోకెన్లు జారి చేసి వైద్యపరీక్షలు నిర్వహిస్తారని టోకెన్లు అందని వారు ఽకూడా శిబిరాలకు పశువులను తీసుకొస్తే వైద్యపరీక్షలు జరపటానికి ఆదేశించామన్నారు.ఈ శిబిరాలకు సంబంధించి రైతుల సూచనలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తెస్తే తాము ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు.ఇక రైతుల భూములకు రక్షణ కల్పించుటకు పక్కా హద్దులు ఏర్పాటు చేసామన్నారు.ఽభూరక్ష-భూహక్కు' కార్యక్రమాల ద్వారా వివాదరహిత భూములకు భూ హక్కు పత్రాలు అందజేస్తామన్నారు.పశుసంపద ఆరోగ్య పరిరక్షణ దిశగా జగనన్న పశుఆరోగ్య సంరక్షణ కార్యక్రమాలు చేపట్టామన్నారు. పశుసంవర్ధక శాఖ అధికారులు,సిబ్బంది మీ ఇళ్ళకు వచ్చి సర్వే చేసారా? అని కలెక్టర్ రైతుల్ని అడిగి తెలుసుకున్నారు.ఒక్క ఆంధ్ర రాష్ట్రంలోనే కాదు దేశ వ్యాప్తంగా ఇలాంటి వైద్యశిబిరాలు చేపట్టాల్సిన అవసరం ఉందని కలెక్టర్ వెంకటరమణారెడ్డి అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమాల్లో డిఎల్‌డిఏ ఛైర్మెన్ సంతోష్, మండల ఇన్‌చార్జి గున్నేరి కిషోర్‌రెడ్డి, జడ్‌పిటిసి తిరుమలయ్య,మండల వైకాపా అధ్యక్షుడు రమణయ్య యాదవ్,మండల ఉపాధ్యక్షుడు జనార్ధన్‌రెడ్డి,కోఆప్షన్ సభ్యుడు బత్తిశెట్టి, సింగిల్ అధ్యక్షుడు జనార్ధన్‌యాదవ్, బండారుపల్లి సర్పంచ్ జీవిత,మాజీ మండలా ధ్యక్షుడు ఎం, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## షణ్ముఖునికిషోడశాభిషేకాలు
### సందడిగా సుబ్రమణ్యం స్వామి ఆలయాలు

**శ్రీకాళహస్తి, నవంబర్ 7 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో అధ్యాత్మిక చింతన వెల్లి విరుస్తుంది.ధార్మిక దివ్యక్షేత్రంలో ప్రతి రోజూ ధార్మిక కార్యక్రమాలతో తులతూగుతుంది.స్థానిక భక్తులే కాకుండా దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు కూడా ఆధ్యాత్మిక చింతతనలో తన్మ యత్వం పొందుతున్నారు.మంగళవారం శ్రీకాళహస్తీ శ్వరాలంలో వెలసిన చెంగల్వ రాయస్వామి, తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడాయి. ఇసుకేస్తే రాలనంత రద్దీ చోటు చేసుకుంది,స్వామి వారికి షోడ శాభిషేకాలు నిర్వహించారు. పట్టణానికి ఓ వైపు దుర్గంబా కొండ మరో వైపు సుబ్రమణ్యం స్వామి ఆలయం కుమారస్వామి తిప్పగా వెలసి భక్తుల కొంగుబంగారంగా విరాలజిల్లుతుంది. మంగళవారం పట్టణంలోని సుబ్రమణ్యం స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడుతున్నాయి.ఈ నేపధ్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయం అలాగే శ్రీకాళహస్తీశ్వ రాలయానికి అనుబంధంగా ఉన్న కుమారస్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయం, శ్రీకాళహస్తీశ్వరాలయంలో రంగుల గోపురం పక్కన వెలసిన స్వామి,ఆలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయంలో విశేషాభిషేకాలు నిర్వహించారు. ముఖ్యంగా తేరువీధిలో వెలసిన' షణ్ముఖ స్వామి' ఆలయంలో స్వామికి షోడషాభిషేకాలు నిర్వ హించారు. వందలాది లీటర్ల పాలు, పెరుగు,తేనే, విభూది,గంధం, కుంకుమ, పసుపు,సకల సుగంధ ద్రవ్యాలతో పూజలు అభిషేకాలు నిర్వహించారు. చూపరులను ఇట్టు ఆకట్టుకునే రీతిలో అర్చకులు ప్రసాద్,మురళిలు తీర్చి దిద్దుతున్నారు.

**కుమారస్వామి ఆలయాలకు పోటెత్తున్న భక్తులు:** శ్రీకాళహస్తి పట్టణంలోనూ, ఆలయంలో పలు సుబ్రమణ్యం స్వామి ఆలయాలున్నాయి. అయితే తేరువీధిలో ఆలయప్రధానార్చకులు స్వర్గీయ బాబు గురుకుల్స్‌కు చెందిన ఆలయం షణ్ముఖ స్వామి ఆలయం. ఇక్కడ సుబ్రమణ్యం స్వామి ఆరు ముఖాలతో వెలసి దర్శనమిస్తున్నారు.ఈ ఆలయం పట్టణ నడిబొడ్డులో ఉండటంతో ఇక్కడకు పట్టణ నలు మూలల నుంచి భక్తులు తండోపతండాలుగా




కదలి వస్తున్నారు. భక్తులు ప్రతి ఒక్కరు పాలను, పెరుగును అందిస్తున్నారు. వాటితో అభిషేకాలు నిర్వహిస్తున్నారు.ఇక ఇక్కడ స్వాములు నిర్వహిస్తున్న అలంకారాలు ఇట్టే ఆకట్టు కుంటున్నాయి. ఇక భక్తులు వచ్చిన వారికి దాన ధర్మాలు చేస్తున్నారు. ఇక్కడ వెలసిన వినాయకుడు మహిమాన్వితుడని చెబుతారు. ఉదయం సూర్యోదయం నుంచి రాత్రి 9గంటల వరకు ఈ ఆలయంలో విశేష పూజలు, అలంకారాలు నిర్వహిస్తున్నారు.

కాగా ఆలయంలోని రంగుల గోపురం పక్కనే వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ముఖ్యంగా ఇక్కడి ఆలయాల్లో కణితలు వచ్చిన వారు స్వామికి బెల్లం ముద్దలను నైవేద్యంగా పెట్టి పట్టణ నడిబొడ్డులోని నారద పుష్కరణిలో వేస్తున్నారు. కొన్ని వారాలకు వారికి నయం అవుతుందనే నమ్మకం ఉంది.

## స్టేట్ ఆడిట్ డైరెక్టర్ ఇన్‌చార్జి బాధ్యతల నుంచి హరిప్రకాశ్‌ను తొలగించిన ప్రభుత్వం

**విజయవాడ,నవంబర్7,ప్రభాతవార్తప్రతినిధి:** స్టేట్ ఆడిట్ డైరెక్టర్ ఇన్‌చార్జి బాధ్యతల నుంచి ఆర్.హరి ప్రకాశ్‌ను తొలిగిస్తూ ఏపీ ప్రభుత ్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది.ఏపీ ప్రభుత్వ కార్యదర్శి(బి అండ్ఐఎఫ్) డాక్టర్ కెవివి సత్యనారాయణ పేరుతో ఈ ఉత్తర్వులు వెలువడ్డాయి.సేట్ ఆడిట్ డైరెక్టర్ ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్న హరి ప్రకాశ్‌పై పలు ఆ శాఖ ఉద్యోగుల నుంచే ఆరోపణలు వస్తున్నాయి. ఉద్యోగులను వేధించడం,కొన్ని సందర్భాల్లో అకారణంగా చార్జీ మోములు ఇవ్వడం చేస్తున్నారనే అభియోగాలున్నాయి.అంతే కాకుండా ఆయన పలు అక్రమ బదిలీలు చేసారంటూ ఉద్యోగులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసారు.కొందరు ట్రైబ్యునల్‌కు వెళ్ళే ప్రయత్నాల్లోను ఉన్నారు.ఈ క్రమంలో ఆయనపై శాఖపరమైన విచారణలో కొన్ని అభియోగాలకు ప్రాథమిక ఆధారాలు లభించినట్లు సమాచారం.ఈ పరిస్థితుల నడుమ ఆయనను స్టేట్ ఆడిట్ డైరెక్టర్ ఇన్‌చారి ్జ బాధ్యతల నుంచి ప్రభుత్వం తొలిగించింది.ఈ బాధ్యతను స్టేట్ ఆడిట్ విభాగంలోని సంయుక్త సంచాలకురాలు విజయభారతీకి పూర్తి అదనపు బాధ్యతలపై అప్పగించాలని ఏపీ ప్రభుత్వ కార్యదర్శి(బి అండ్ఐఎఫ్) డాక్టర్ కెవివి సత్యనారాయణ తన ఉత్తర్వుల్లో ఆదేశించారు.

## ఓవర్ యాక్షన్ ఎందుకు జోగి?
### - అయ్యన్నపాత్రుడు ట్వీట్



**అమరావతి, నవంబర్ 7, ప్రభాతవార్త ప్రతినిధి:** ఓవర్ యాక్షన్ ఎందుకు జోకర్ జోగి? విషయం లేక ప్రజల గుండెల్లో గుండుసున్నాగా మిగిలింది జగన్... ప్రజల పక్షాన నిలబడి హీరో అయ్యింది లోకేష్.. అంటూ తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు సిహెచ్ అయ్యన్నపాత్రుడు మంగళవారం సాయంత్రం ట్వీట్ చేశారు. జగన్ టెన్త్ పేపర్లు కాపీ కొట్టి ఫెయిల్ అయ్యారని, లోకేష్ స్టార్‌ఫోర్డ్‌లో ఎంబిఏ చేశారన్నారు.. జగన్‌కి జైల్ మేట్స్ ఉంటే లోకేష్‌కు క్లాస్‌మేట్స్ ఉన్నారని తెలిపారు. లోకేష్ ది కాలేజ్ లైఫ్..జగన్‌ది జైల్ లైఫ్ అంటూ పేర్కొనానన‌రు. జోకర్ జోగి మా వాడు మంత్రిగా పనిచేసిన రెండున్నర ఏళ్లలో25వేల కి.మీ సిసి రోడ్డుతో పాటు అనేక కార్యక్రమాలుచేశారని, మీ వాడు ఏమి పీకాడో చెప్పే దమ్ముందా? అంటూ ప్రశ్నించారు.. నీకో ఓపెన్ ఛాలెంజ్ టైం అండ్ డేట్ నువ్వు ఫిక్స్ చెయ్యి. ఎవరు హీరోనో, ఎవరు జీరోనో తేల్చుకుందాం.. 38 కేసులు, లక్ష కోట్ల అవినీతి చేసిన జగన్ గురించి గొప్పలు చెప్పటం మాని, దమ్ముంటే చంద్రబాబు ఒక్క రూపాయి అవినీతికి పాల్పడ్డారు అని ఆధారం చూపించు..అంటూ అయ్యన్నపాత్రుడు ట్వీట్ చేశారు. ఇపుడిది వైరల్ అవుతోంది.

# వ్యవసాయం పండగ చేసిన ఘనత సిఎం జగన్‌దే
### - మంత్రి మేరుగు నాగార్జున

**యర్రగొండపాలెం, నవంబర్ 7, ప్రభాతవార్త**అన్నదాతలకు అడుగడుగునా అండగా నిలుస్తూ వ్యవసాయాన్ని పండగచేసిన ఘనత ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డికే దక్కిందని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి జిల్లా ఇన్చార్జి




మంత్రి మేరుగు నాగార్జున అన్నారు. వైయస్సార్ రైతు భరోసా-పిఎం కిసాన్ పథకంలో భాగంగా వరుసగా ఐదో ఏడాది రెండో విడత నిధులను రైతుల బ్యాంకు ఖాతాల్లో జమచేస్తున్న సందర్భంగా మంగళవారం శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. దీనికి అనుబంధంగా యర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలోని డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్-బాబుజగ్జీవన్‌రావ్ ఆడిటోరియంలో నిర్వహించిన జిల్లాస్థాయి కార్యక్రమంలో రాష్ట్రపురపాలక,పట్టణాభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్,జిల్లా కలెక్టర్ ఏఎస్‌దినేష్‌కుమార్, జడ్పీచైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మతో కలిసి మంత్రి నాగార్జున పాల్గొన్నారు. జిల్లాలో ఈ పథకం ద్వారా లబ్ది పొందుతున్న రైతులకు రూ122.03కోట్ల విలువైన బ్యాంకు చెక్కును వారు ఈ కార్యక్రమంలో అందించారు.ఈ సందర్భంగా మంత్రి నాగార్జున మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వ్యవసాయానికి సరికొత్త నిర్వచనం సృష్టించారని ఆయన అన్నారు.రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేయడం ద్వారా విత్తన సరఫరా నుంచి పంట విక్రయం వరకు క్షేత్రస్థాయిలోనే అన్ని సేవలు రైతులకు అందేలా చర్యలు తీసుకోవడమే దీనికి నిదర్శనమని అన్నారు. ప్రతి పంటకు మద్దతు ధరను ప్రకటించడంతో పాటు పంట నష్టపోయిన రైతులకు ఏ సీజన్లోని పరిహారాన్ని ఆ సీజన్లోనే అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.ఎలాంటి అవినీతికి తావులేకుండా నేరుగా రైతుల బ్యాంకు ఖాతాలలోనే డబ్బులు జమచేస్తున్నట్లు తెలిపారు. మంత్రి సురేష్ మాట్లాడుతూ రైతు పచ్చగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుదని,అందుకే వ్యవసాయరంగానికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. సాగు చేసూ ్త పంటల వివారాలను ఈ క్రాప్ చేయించుకున్న రైతులందరికి రాష్ట్రప్రభుత్వం అండగా ఉంటున్నట్లు తెలిపారు. రైతులకు ఏ విధమైన సహాయం కావాలన్నా గ్రామస్థాయిలోనే రైతుభరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వం తీర్చుతున్నట్లు పేర్కొన్నారు.రైతు భరోసా కేంద్రాలు రైతుల పాలిట అధునిక దేవాలయాలుగా ఉన్నాయని ఆయన వ్యాఖ్యా నించారు. వెలిగొండ ప్రాజెక్టు పనులను డిసెంబర్ నాటికి పూర్తి చేసి నీళ్ళు పంపిణీ చేసారన్నారు.

## తిరుమల సమాచారం



## పద్మావతిఅమ్మవారి బ్రహ్మోత్సవాలు విజయవంతంగా నిర్వహిస్తాం
### - దాతలు 15 పరదాలు విరాళం

**తిరుపతి,నవంబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలోని తిరుచానూరు శ్రీపద్మావతిఅమ్మవారి ఆలయంలో కార్తీకబ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించేలా ప్రణాళికలు రూపొందించినట్లు టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి తెలిపారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల తరహాలో పద్మావతిఅమ్మవారి బ్రహ్మోత్సవాలు తొమ్మిదిరోజులు అంగరంగవైభవంగా, భక్తులకు సకల సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. బ్రహ్మోత్సవాల ఆరంభానికి ముందు మంగళవారం ఉదయం ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించారు. అమ్మవారి ఆలయప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామాగ్రి తదితర వస్తువులను నీటితో శుభ్రం చేశారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరిపసుపు,పచ్చాకు. గడ్డక ర్పూరం, గంధంపొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధద్రవ్యాలు కలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా సంప్రోక్షణం చేశారు. అనంతరం భక్తులను సర్వదర్శనానికి అను మతించారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, బోర్డు సభ్యులు యానాదయ్య, నాగసత్యం,సుబ్బరాజు , ఆలయ డిప్యూటీ ఇఒ గోవిందరాజన్, విజిఒ బాలిరెడ్డి, ఎఇఒ రమేష్ ,పాంచరాత్ర ఆగమసలహాదారుడు శ్రీనివాసాచార్యులు, ఆలయ సూప రింటెండెంట్‌లు శ్రీవాణి, శేషగిరి, బాబుస్వామి, వేంపల్లి శ్రీనుస్వామి, మణికంఠస్వామి తదితరులు పాల్గొన్నారు.

-15పరదాలు వితరణ: కార్తీకబ్రహ్మోత్సవాలకు ముందు మంగళవారం జరిగిన కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం కార్యక్రమం అనంతరం పలువురు దాతలైన అమ్మవారి భక్తులు పరదాలను విరాళంగా అందించారు. హైదరాబాద్‌కు చెందిన స్వర్ణకుమార్‌రెడ్డి 11పరదాలు, గుంటూరుకు చెందిన అరుణ్‌కుమార్ .పద్మావతి, తిరుచానూరుకు చెందిన పవిత్ర, రజిని 4పరదాలు విరాళంగా టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డికి అందజేశారు.

-రేపు అంకురార్పణ: పద్మావతిఅమ్మవారి బ్రహ్మోత్సవాలకు 9వతేదీ గురువారం సాయంత్రం అంకురార్పణ, 10వతేదీ శుక్రవారం ధ్వజారోహణం ఘట్టాలు నిర్వహిస్తారు.

## 17న నాగులచవితి
### - ఆ రాత్రికి పెద్దశేషవాహనసేవ

**తిరుమల,నవంబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో కార్తీకమాసంలో ప్రత్యేక పర్వదినం దీపావళి తరువాత నాల్గవరోజు నాగులచవితి వేడుకలు శాస్త్రోక్తంగా జరిపిస్తారు. ఆ రోజు రాత్రి తిరుమలలో శ్రీదేవిభూదేవి సమేత మలయప్ప స్వామి ఉత్సవర్లు ఏడుతలల పెద్దశేషుని వాహనంగా చేసుకుని ఆలయ మాఢవీధుల్లో విహరించ నున్నారు. సర్పరాజైన ఆదిశేషువు జగన్నాధునికి నివాస భూమిగా, తల్పంగా, సింహాసనంగా స్వామివారికి విశేష సేవలందిస్తున్నారు. స్వామి దాసభక్తికి మారు రూపంగా నిలిచేప్రియ భక్తుడైన ఆదిశేషుడిపై ఉభయదేవేరులతో కలసి విహరిస్తూ భక్తులను



కటాక్షించనున్నారు. 17వతేదీ రాత్రి 7నుండి 9వరకు పెద్దశేషవాహనం సేవ జరగనుంది.

## రాష్ట్రంలో సంక్షేమపథకాలు ప్రజలందరికీ మేలుచేస్తున్నాయి
### -మంత్రి కారుమూరి



**తిరుమల,నవంబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో గత నాలుగన్నరేళ్ళుగా సంక్షేమపథకాలు ప్రజలందరికీ అందుతున్నాయని, దీనివల్ల అన్ని వర్గాల వారికి మేలుజరుగుతోందని రాష్ట్రపౌర సరఫరాల శాఖామంత్రి కారుమూరి నాగేశ్వరరావు తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి దిశగా అన్ని విధాలా ప్రణాళికలు రూపొందించి అమలుచేస్తున్న ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే చెల్లుతుందన్నారు. మళ్ళీ సిఎంగా జగన్ కావాలని ప్రజలు కోరు కుంటున్నారన్నారు. మంగళవారం ఉదయం తిరుమలకు వచ్చిన మంత్రి విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో స్వామివారిని దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.

## ప్రాచీనమండపం కట్టడాలను ధ్వంసం చేయకండి
### - తిరుమలలో పార్వేటమండపాన్ని పరిశీలించిన బిజెపి నేతలు

**తిరుపతి,నవంబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** ఎందరో రాజులు పరిపాలన చేసినపుడు పురాతనకట్టడాలు నిర్మించారని, అప్పట్లో సుమారు 500 సంవత్సరాలక్రిందట నిర్మించిన పార్వేటమండపాన్ని టిటిడి అధికారులు ధ్వంసం చేసి ,పునర్నించడాన్ని తప్పుపడుతూ బిజెపి నాయకులు మండపం పరిశీలన చేశారు. ప్రాచీన కట్టడాన్ని కాపాడి భావితరాల వారికి అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. విజయనగరసామ్రాజ్య రాజులు తిరుమలలో నిర్మించిన పార్వేటమండపాన్ని టిటిడి అధికారులు విధ్వంసం చేసి కట్టడం బాధాకరమన్నారు. హిందూ ధార్మికక్షేత్రం తిరుమలలో పార్వేటమండపాన్ని ప్రాచీన కళాఖండాలను నిర్వీర్యం చేసి టిటిడి అధికారులు భారతదేశం పురాతన చరిత్రను కనుమరుగు చేశారన్నారు. అలాంటిది పార్వేటమండపాన్ని తొలగించి మరొకటి కట్టడం చరిత్రను కనుమరుగు చేశారని భానుప్రకాశ్‌రెడ్డి ఆరోపించారు. బిజెపి నేతలతో కలిసి మంగళవారం ఉదయం పార్వేటమండపాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జిల్లా అధ్యక్షుడు చంద్రప్ప, న్యాయవాది అజయకుమార్, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అయితే ఇదిలా ఉండగా తిరుమల,తిరుపతిలో పురాతన



కట్టడాలు, ప్రాచీన మండపాలు శిథిలావస్థకు చేరుకోవడంతోనే పునర్నిర్మాణం చేపడతామని , రెండు మండపాల పునర్నిర్మాణం కూడా పురావస్తుశాఖ అనుమతులు అవసరం లేదని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి స్పష్టం చేసిన విషయం విదితమే. ఇవి పురావస్తుశాఖ పరిధిలో లేవన్నారు. పార్వేటమండపం, అలిపిరి పాదాలమండపం వద్ద విశ్రాంతిమండపాల పునర్నిర్మాణానికి సంబంధించి బిజెపి నేత భానుప్రకాష్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను టిటిడి ఇఒ ధర్మారెడ్డి ఖండించారు కూడా.

వార్త


మేధావి అంటే ఆశ్చర్యపడేవాడు కాదు, ఆశ్చర్యపరిచేవాడు.

- డేవిడ్ మెకాల్లే

# ఎవరి గోలలో వారు..

ఎవరిగోల వారికి ఆనందం అంటారు. పార్లమెంటు ఎన్నికలకు సెమీఫైనల్స్‌గా భావిస్తున్న ఐదు రాష్ట్రాల్లో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయ నేతలు వ్యూహాలు, ప్రతివ్యూహాలతో మునిగితేలుతుంటే మరోపక్క అదుపు లేకుండా పెరిగిపోతున్న ధరలతో సామాన్యులు అతలా కుతలమవుతున్నారు. ధరల నియంత్రణ విషయంలో పాలకులు చెప్తున్న మాటలకు, ఆచరణకు పొంతన లేకుండాపోతున్నదేమోననిపిస్తున్నది. అన్నింటికంటే ముఖ్యంగా ఉన్న చట్టాలను కూడా అమలు చేయించే సత్తా పాలకులకు లేకపోవడం, అమలు చేయాలనే చిత్తశుద్ధి అధికారగణానికి లోపించడంతో పరిస్థితి అంతకంతకు దిగజారిపోతున్నది. పెరుగుతున్న ధరలపై ఉక్కుపాదం మోపుతాం, నల్లబజారు వ్యాపారులపై ఎస్మా చట్టాన్ని ప్రయోగించడానికి వెనుకాడం, పాలకులు చేస్తున్న ప్రగల్భాలను చూసి సామాన్యులు సైతం ముక్కున వేలేసుకుంటున్నారు. ఇప్పుడే కాదు అధికారంలో ఏ పార్టీఉన్నా అక్రమ నిల్వలు చేసేవారిపై చర్యలు తీసుకొని జైళ్లకు పంపుతామని బెదిరించడం రివాజుగా మారిపోయింది. ఈ విషయంలో ఎప్పుడూ చర్యలు తీసుకోలేదని చెప్పడం లేదు.కానీ నల్లబజారు వ్యాపారులకు మాత్రం రానురాను భయభక్తులు సన్నగిల్లుతున్నాయి. గతంలో ప్రభుత్వమన్నా, అందులో పనిచేసే అధికారులన్నా గజగజలాడిన సందర్భాలు కోకొల్లలు. ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. కొందరు నల్లబజారు వ్యాపారులను చూసి అధికారులే సర్దుకుపోయే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇందుకు ప్రధాన కారణం రాజకీయాల్లో కీలకపాత్ర వహిస్తున్న కొందరు పెద్దలు. అక్రమ వ్యాపారులపై మమేకం కావడమే. కొన్ని ప్రాంతాల్లో నాయకులే వారి బంధుమిత్రుల పేరుతో వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. పెట్రోల్ వ్యాపారాన్నే తీసుకున్నా,గ్యాస్ ఏజెన్సీలు తీసుకున్నా కాంట్రాక్టు వ్యాపారాలు పరిశీలించిన ఏయే నాయకులకు చెందినవో ఆయా ప్రాంతాల్లోని ప్రజలు బహిరంగంగానే చెబుతున్నారు. లాభసాటిగా ఉండే అన్ని వ్యాపారాల్లో ఇదే పరిస్థితి. ఇదేమీ కొత్తకాకపోయినా ఇప్పటికిప్పుడు పుట్టకపోయినా ఈ సంప్రదాయం రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగిస్తున్నది. ఇటీవల కాలంలో విద్య ఒక వ్యాపారంగా రూపాంతరం చెందడానికి రాజకీయమే కారణమని చెప్పొచ్చు. ఎందరో రాజకీయ నాయకులు విద్యావ్యాపారంలో కోట్లాది రూపాయలు గడిస్తున్నారు.ఒకవేళ ఎవరైనా తనిఖీల పేరుతో హడావుడి చేస్తే వారికి శంకరగిరి మాన్యాలు తప్పవనే భయాందోళనలు నెలకొన్నాయి. వాస్తవంగా చూస్తే రాజకీయమే వ్యాపకంగా జీవనం సాగించే వారి సంఖ్య క్రమేపీ తగ్గిపోతున్నది. మరోమాటలో చెప్పాలంటే దుర్భిని పెట్టి వెతికినా అలాంటి వారు దొరకకపోవచ్చునేమో. డబ్బు సంపాదనే ధ్యేయంగా మారిపోతున్నది. ఎన్నికలు కూడా అలాగే రూపాంతరం చెందుతున్నాయి. ప్రతి ఎన్నికలకు దేశవ్యాప్తంగా వేలాది కోట్ల రూపాయలు వెచ్చించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. మొన్న తెలంగాణలో మునుగుడో అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో అన్ని పార్టీలు కలిపి దాదాపు ఐదారువందల కోట్లరూపాయలకుపైగా వెచ్చించారంటే ఎన్నికల వ్యయం ఎంతగా పెరిగిపోయిందో అర్థం చేసుకోవచ్చు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో పోలీసుల తనిఖీల్లో 130కోట్లు పట్టుబడితే ఈసారి ఇప్పటికీ 400 కోట్ల రూపాయలకుపైగా పెరిగిపోయింది. సరఫరా, పంపిణీ అవుతున్న డబ్బులో ఐదుశాతం కూడా పట్టుబడి ఉండదని అధికారవర్గాలే అభిప్రాయపడుతున్నాయి. ఈఎన్నికల వ్యయం కోసం చందాల రూపంలో కొందరు వ్యాపారులు, నిధులు అందించడంతో ఇద్దరి మధ్య అవినాభావ సంబంధాలు ఏర్పడుతున్నాయి.ఇలా ఎన్నికల్లో చందాల రూపంలో అందించడం ఆతర్వాత అవి రాబట్టుకోవడంకోసం ధరలు పెంచి అమ్ముకోవడం పరిపాటిగా మారిపోయింది. చివరికి ఈ భారమంతా ప్రజలపై పడుతుందనేది కాదనలేని వాస్తవం. దీంతో ఎన్ని కేకలు పెట్టినా, మరెన్ని హెచ్చరికలు చేసినా తమను ఏమీచేయలేవనే ధీమా ఈఅక్రమ వ్యాపారుల్లో పెరిగిపోయింది. ద్రవ్యోల్బణంతోపాటు మార్కెట్ మాయాజాలం, కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన జిఎస్టీ విధానం అన్నీ కలిపి నిత్యావసర సరుకుల ధరలను సైతం సామాన్యులు అందుకోలేనంతగా పెంచుతున్నాయి. పప్పు బెల్లాలే కాదు నిత్యం అవసరమయ్యే బియ్యం, నూనె, పాలు లాంటి నిత్యావసర వస్తువులు గతంలో ఎన్నడూ లేనంతగా పెరిగిపోయాయి. బియ్యం ధర గతంలో ముప్పై రూపాయల నుండి ఏకంగా అరవై రూపాయల వరకు చేరుకున్నది. నూనెల ధరల గురించి చెప్పాల్సిన పనిలేదు. ఈసారి చింతపండు అందకుండాపోతున్నది. నలభై, యాభై రూపాయలు ఉండే చింతపండు ఇప్పుడు ఏకంగా రూ.150 నుంచి రూ.200లకు చేరుకున్నది. కూరగాయల ధరలు ఆకాశాన్నిఅంటుతున్నాయి. ఎప్పుడు పెరుగుతాయో? ఎప్పుడు తగ్గుతాయో తెలియని గందరగోళ పరిస్థితి. వీటిని అదుపు చేయాల్సిన అధికారులు ఎవరో? ఎక్కడ ఉంటారో? అసలు ఫిర్యాదులు ఎవరికి చేయాలో తెలియని విచిత్ర పరిస్థితులు నెలకొన్నాయి. వ్యాపారులు లాభాల కోసమే వ్యాపారాలు చేస్తున్నారనేది వాస్తవం. కమిషన్ల కోసమే దళారులున్నారనేది నిజం. అలా వ్యవహరిస్తే వారిని పెద్దగా తప్పుపట్టలేం. కానీ ప్రజాసంక్షేమమే ధ్యేయమని చెప్పిప్రజల ఓట్లతో పదవు లెక్కి ప్రజలు కట్టే పన్నులతో సర్వసౌఖ్యాలు అనుభవిస్తూ ప్రజానాయకులమని చెప్పుకుంటున్న నేతలు ఈ ధరలను అదుపు చేయకపోతే ఏమనుకోవాలి?అలాగే ప్రజాసొమ్మును నెలనెలా జీతభత్యాల రూపేణా తీసుకుంటున్న అధికారగణం కూడా ఆత్మవిమర్శ చేసుకోవాలి.

ప్రజల భాషలో మాట్లాడాలి, మేధావుల ఒరవడిలో ఆలోచించాలి.



అరిస్టాటిల్

మేధావి తాను పొందిన వాటికన్నా ఎక్కువ అవకాశాలు కల్పిస్తాడు.



ఫ్రాన్సిస్ బేకన్

# ఐరాస సంస్కరణలతోనే ప్రపంచ శాంతి

*గతం, వర్తమాన పరిణామాలను చూస్తున్నప్పుడు ఐరాసను ఒక ప్రజాస్వామిక సంస్థగా మార్చేందుకు సమగ్ర సంస్కరణలు అవసరమన్నదిస్పష్టం. నూట నలభై కోట్ల జనాభా ఉన్న భారత్, చైనాలు ఐరాస సాధారణ అసెంబ్లీలో ఒక్కో ఓటును మాత్రమే కలిగి ఉంటాయి. అది ప్రజా స్వామ్య బద్ధమే అయినప్పటికీ అక్కడ చేసే తీర్మానాలకు ఎలాంటి విలువ ఉండదు. పదిహేను మంది ప్రతినిధులు ఉండే భద్రతా మండలిలో ఏదైనా ఒక తీర్మానాన్ని 14మంది ఆమోదించినా ఐదు శాశ్వత సభ్యదేశాలలో ఏ ఒక్కటికాదన్నా దానికి అదే గతి పట్టడం పెద్దలోపం.*

ఎన్.సీతారామయ్య

ప్రపంచంలో శాంతి, దేశాల భద్రత కాపాడేందుకు మారణ కాండలను నివారించేందుకు ఏర్పాటు చేసుకున్న ఐక్య రాజ్యసమితి వైఫల్యం మరోసారి వెల్లడైంది. ఇజ్రాయెల్ జరుపుతున్న మారణకాండ నివారణలో భాగంగా గాజాలో దాడులు నిలిపివేయాలని కోరే తీర్మానాలను భద్రతా మండలిలో అమెరికా అడ్డుకుంది. ఇజ్రాయెల్‌కు ఆత్మరక్షణ హక్కు ఉందని, అందు వలన అది చేస్తున్న దాడులు సమర్థనీయమే అంటూ అమెరికా తెచ్చిన తీర్మానాన్ని చైనా,రష్యా వీటో చేశాయి. దాడులను నిరసిస్తూ మెజారిటీ ఆమోదించిన ఐరాస సాధారణ అసెంబ్లీ తీర్మానం దేనికి కొరగాకుండాపోయింది. 1948లో ఐరాస చరిత్రలో ఐరాస సాధించిన విజయం ఇది అని చెప్పుకొనేందుకు ఒక్కటంటే ఒక్కటి లేదంటే అతిశయోక్తి కాదు. ఇదే సందర్భంలో శాంతి పరిరక్షక దళాల మాటున హైతీలో కలరా బాక్టీరియాను విస్తరింపచేసిన దుర్మార్గానికి అది పాల్పడటాన్ని చరిత్ర మరిచిపోదు. ఉద్రిక్తతలు తలెత్తిన ప్రాంతాల్లో శాంతిపరిరక్షక దళాల ఏర్పాటును విజయంగా కొందరు వర్ణిస్తారు. అంతిమంగా సాధించింది ఏమిటన్నదే గీటురాయి. ఇప్పటివరకు గడిచిన ఏడున్నర దశాబ్దాల్లో వివిధ ప్రాంతాలు,దేశాల్లో ఇరవై లక్షల మంది శాంతి దళాలను ఏర్పాటు చేశారు. వివిధ దేశాల్లో జరిగిన దాడులు, ప్రతిదాడుల ఉదంతాల్లో 4,200 మందికి పైగా ఈ దళాల్లోని సైనికులు ప్రాణాలు కోల్పోయారు. ఇజ్రాయెల్ అరబ్ కాల్పుల విరమణ ఒప్పందాల అమలును పరిరక్షించేందుకు 1948లో భద్రతా మండలి అక్కడికి శాంతి పరిరక్షక దళాలను పంపాలని నిర్ణయించింది. అవి చేసిందేమీ లేకపోగా తరువాత దురహంకారులు ఇరుగు పొరుగు దేశాల మీద, పాలస్తీనా ప్రాంతాల మీద దాడులుచేసి వాటిని ఆక్రమించుకుంటూనే ఉన్నారు. సాధారణ జనాన్ని అణచివేస్తున్నా గుడ్లప్పగించి చూడటం తప్ప ఐరాస చేసిందేమీ లేదు. ప్రచ్ఛన్న యుద్ధం వలన ప్రపంచంలో శాంతి కొరవడిందని అనేక మంది చెబుతారు. దానికి సోవియెట్ యూనియన్ అని కూడా నిందించే వారు లేకపోలేదు. దాన్ని 1990 దశకంలో విచ్ఛిన్నం చేశారు. అప్పటికి వివిధ ప్రాంతాల్లో పదకొండు వేలమంది శాంతి పరిరక్షణ దళాలు ఉన్నాయి. పదహారు చోట్ల 2014 నాటికి లక్షా 30వేలకు పెరిగారు. దీనికి అమెరికా దాని మిత్రదేశాలే కారణం. ఆఫ్రికా, ఆసియా,ఐరోపా, మధ్యప్రాచ్య ప్రాంతంలో పన్నెండు సమస్యాత్మక ప్రాంతాల్లో 87వేల మంది పనిచేస్తున్నారు. ఘోరమైన వైఫల్యాలుగా చెప్పుకోవాల్సివస్తే 1994లో ఆఫ్రికా దేశమైన ర్వాండాలో టుట్సీ హుటు తెగలమధ్య తలెత్తిన హింసాకాండను నివారించుటలో చేతులెత్తేసింది. ఫలితంగా ఎనిమిది లక్షలమంది ప్రాణాలు పోయాయి. ఐరోపాలో 1995లో జరిగిన బోస్నియా దాడుల్లో ఎనిమిదివేల మంది ముస్లింలను చంపివేసినా చేసిందేమీ లేదు. 1950 దశకంలో ఉత్తర కొరియా మీద జరిపిన దాడుల్లో పదిహేను లక్షల మందికిపైగా మరణించగా ప్రతిదాడుల్లో దాదాపు పది లక్షల మంది దక్షిణ కొరియన్లు చనిపోయారు. దీనికి ఐరాస చేసిన నిర్ణయమే కారణం. కమ్యూనిస్టుల పాలనలో ఉన్న చైనాకు బదులు కొద్ది మంది తిరుగుబాటుదారుల్లో తైవాన్‌లో తిష్టవేసిన ప్రభుత్వానికి బదులు ప్రధాన భూభాగంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాన్నే గుర్తించాలని కోరుతూ సోవియట్ యూనియన్ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని భద్రతా మండలి తిరస్కరించింది. దాంతో తాము 1950 జనవరి 13 నుంచి ఐరాసను బహిష్కరిస్తున్నట్లు సోవియట్ ప్రకటించింది. సరిగ్గా ఆ సమయంలో ఉత్తర కొరియా దురాక్రమణకు పాల్పడిందనే సాకుతో అమెరికా, దాని మిత్రదేశాలు ప్రవేశపెట్టిన తీర్మానం ఆమోదం పొందడంతో ఉత్తర కొరియా మీద దాడి జరిగింది. దాంతో సోవియెట్ చైనా రెండూ ఉత్తర కొరియా రక్షణకు రంగంలోకి దిగాయి.1953 కాల్పుల విమరణ ఒప్పందం జరిగింది. అప్పటి నుంచి ఇప్పటివరకు అదే కొనసాగుతోంది తప్ప సాంకేతికంగా యుద్ధ విరమణ జరగలేదు. ఉభయ కొరియాల విలీనానికి ఇంకా తగిన తరుణం రాలేదనే పేరుతో అమెరికా ఇతర దేశాలు అడ్డుపడుతున్నాయి. చైనాలో తైవాన్ ఒక



రాష్ట్రం తప్ప దేశం కాదంటూ ఐరాస గుర్తించి అంతకుముందు దానికి ఉన్న గుర్తింపును రద్దు చేసి కమ్యూనిస్టు చైనాను గుర్తించి నాలుగు దశాబ్దాలు దాటినా తైవాన్ విలీనం బలవంతంగా జరగకూడదు అంటూ దానికి అడ్డుపడుతున్నారు. ఒక దేశంగా పరిగణించి ఆయుధాలు పెద్దఎత్తున అందచేస్తూ చైనా మీద తిరుగుబాటుకు మద్దతు ఇస్తున్నారు. ఇలా తాను చేసిన తీర్మానాలను అమలు జరిపేందుకు తరువాత తానే వెనక్కు తగ్గడం లేదా అసమర్థంగా ఉండటం, ఇతర అనేక అంశాల పరిష్కారంలో ఐరాస విఫలమైంది.వర్తమాన అంశం పాలస్తీనాలో జరుగుతున్నది కూడా అదే. ఆత్మరక్షణ పేరుతో గాజాలో సాధారణ పౌరుల మీద వైమానిక, టాంకులతో ఇజ్రాయెల్ సాగిస్తున్న హత్యాకాండ నివారణను అడ్డుకొనేవారే లేరా అన్న ప్రశ్నకు సమాధానం లేదు. ప్రతిరోజూ పిల్లలు, మహిళలతో సహా వందలాది మందిని చంపివేయటాన్ని ఆపాలని భద్రతా మండలిలో ప్రవేశపెట్టిన తీర్మానాలను అమెరికా ఇప్పటికీ వీటోచేసి మరోసారి తానేమిటో ప్రపంచానికి వెల్లడించింది. ఒక నిర్వాసిత శిబిరం, ఒక ఆస్పత్రి అనిలేదు. జనం ఎక్కడ ఉంటే అక్కడ బాంబులు వేస్తూ మారణకాండ సాగిస్తున్నది. దానికి అమెరికా కూడా ప్రత్యక్షంగా పాల్గొని సాయం చేస్తున్నది. గాజా ప్రాంతం మీద దాడులు చేస్తున్న ఇజ్రాయెల్ మిలిటరీకి అవసరమైన సమాచారం అందించేందుకు గాజా ప్రాంతం మీద మానవరహిత డ్రోన్లను అమెరికా ఎగురవేస్తున్నది. హమాస్ వద్ద బందీలుగా ఉన్నవారి కోసమే అలా చేస్తున్నట్లు అమెరికా రక్షణశాఖ పెంటగన్ నిర్ధారించింది. మానవతా పూర్వక చర్యగా కాల్పులను విరమించాలన్న తీర్మానాన్ని వీటో చేసిన అమెరికా ఏ అధికారంతో ఈ పనిచేస్తున్నది. దానికి భద్రతా మండలి తీర్మానం లేదా మరొకటి లేదు. ఇది అడ్డగోలు వ్యవహారం తప్ప మరొకటి కాదు. బందీలను విడుదల చేయించాల్సిన బాధ్యతను తీసుకోవాల్సింది ఐరాస. రోజూ వందలమందిని హతమారుస్తుంటే అది తీసుకున్న చర్యలేమీ లేవు. బందీల ప్రాణాలెంత విలువైనవో పాలస్తీనా అమాయక పౌరుల ప్రాణాలు కూడా అంతే విలువైనవి కాదా! డ్రోన్లతో ఇజ్రాయెల్‌కు మద్దతు ఇస్తే పరిస్థితి మరింత విషమిస్తుంది తప్ప మెరుగుపడుతుందా? ఐరాస చేసిన తర్మానం మేరకు ఏర్పడాల్సిన పాలస్తీనాను అడ్డుకోవటమే గడచిన ఏడున్నర దశాబ్దాలుగా అక్కడ సాగుతున్న అణచివేత ప్రతి ఘటనకు మూలం. దీనిపై భద్రతా మండలి ఏర్పడిన నాటి నుంచి ఇప్పటివరకు శాంతి నెలకొనేందుకు, ఇజ్రాయెల్‌ను ఖండిస్తూ పాలస్తీనాకుమద్దతుగా ప్రవేశపెట్టిన 42తీర్మానాలను అమెరికా వీటో చేసింది. ఇప్పటివరకు భద్రతా మండలి చరిత్రలో అమెరికా చేసిన మొత్తంవీటోలే 83కాగా సగానికిపైగా ఇజ్రాయెల్‌ను కాపాడేందుకు ప్రయోగించిందంటే అమెరికా దుర్మార్గం ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు. దురహంకారులను సమర్థిస్తూ ప్రవేశపెట్టిన మరో రెండింటిని రష్యా, చైనా అడ్డుకున్నాయి. లెబనాన్‌పైదాడి, సిరియా గోలనగుట్టలను ఆక్రమించుకోవడంతోసహా ఇజ్రాయెల్ ప్రమేయం ఉన్న మొత్తం 46 తీర్మానాలను అమెరికాఅడ్డుకున్నది. దుర్మార్గం ఏమంటే జరూసలెం నగరాన్ని తటస్థంగా ఉంచుతూ ఐరాసచేసిన నిర్ణయాన్ని ఉల్లంఘించి ఆక్రమించుకొని తమ రాజధాని అనిఇజ్రాయెల్ ప్రకటించుకుంది. దాన్ని అమెరికా 2017లో గుర్తించింది. ఐరాస తీర్మానాలకు అనుగుణంగా దానిభవిష్యత్ నిర్ణయం జరగాలని భద్రతా మండలిలో 14దేశాలు ఓటు వేస్తే అమెరికా వీటో చేసింది.1991 నుంచి 2011 కాలంలో అమెరికా 24 వీటోలు చేయగా వాటిలో 15 ఇజ్రాయెల్‌కు కాపుకాసేందుకే. పాలస్తీనా ప్రాంతాల్లో మారణకాండకు పాల్పడుతున్నది ఇజ్రాయెల్ మిలిటరీ. ఉగ్రవాదులు అయినప్పటికీ వారిని వెనుక ఉండి నడిపిస్తున్నది అమెరికా, ఇతర పశ్చిమ దేశాలు గనుక అక్కడ చిందే ప్రతి రక్తపు బొట్టుకూ బాధ్యత నుంచి తప్పించుకోలేవు.గతం, వర్తమాన పరిణామాలను చూస్తున్నప్పుడు ఐరాసను ఒక ప్రజాస్వామిక సంస్థగా మార్చేందుకు సమగ్ర సంస్కరణలు అవసరమన్నది స్పష్టం. నూట నలభై కోట్ల జనాభా ఉన్న భారత్, చైనాలు ఐరాస సాధారణ అసెంబ్లీలో ఒక్కో ఓటును మాత్రమే కలిగి ఉంటాయి. అది ప్రజాస్వామ్య బద్ధమే అయినప్పటికీ అక్కడ చేసే తీర్మానాలకు ఎలాంటి విలువ ఉండదు. పదిహేను మంది ప్రతినిధులు ఉండే భద్రతా మండలిలో ఏదైనా ఒక తీర్మానాన్ని 14మంది ఆమోదించినా ఐదు శాశ్వత సభ్యదేశాలలో ఏ ఒక్కటికాదన్నా దానికి అదే గతి పట్టడం పెద్దలోపం.గాజాలో జరుపుతున్న దాడులను మానవతా పూర్వకంగా నిలిపివేయాలని సాధారణ అసెంబ్లీలో 121దేశాలు అనుకూలంగా,14వ్యతిరేకంగా ఓటుచేయగా మనతోసహా 44 దేశాలు ఓటింగ్‌కు దూరంగా ఉన్నాయి. భద్రతా మండలిలో ప్రవేశపెట్టిన నాలుగు తీర్మానాలను అమెరికా వీటో చేసింది. ఇజ్రాయెల్‌కు ఆత్మరక్షణ దాడులు చేసే హక్కుందని అమెరికా తెచ్చిన తీర్మానాన్ని రష్యా, చైనా అడ్డుకున్నాయి.ఇప్పుడు మెజరిటీ దేశాలు అన్ని వ్యతిరేకిస్తున్నందున ప్రజాస్వామిక అభిప్రాయాన్ని అడ్డుకొనేందుకు వీటోను ఆయుధంగా చేసుకుంటోంది. అందుకే పైకి ఏమి చెప్పనప్పటికీ ఆచరణలో ఐరాస సంస్కరణలకూ అది ససేమిరా అంటున్నది.●

# ఆర్థికాభివృద్ధిలో ప్రభుత్వ బ్యాంకుల పాత్ర

గుర్రం రాంమోహన్ రెడ్డి

ప్రభుత్వ బ్యాంకులు లాభాల బాటలో పయనిస్తున్నాయి. నష్టాలను అధిగమించి ఆర్థిక వృద్ధి సాధించినప్పటికీ ప్రభుత్వరంగ బ్యాంకులను ఒక పథకం ప్రకారం విధ్వంసం చేసి కార్పొరేట్, ప్రైవేట్ సంస్థలకు, వ్యక్తులకు, ధారాదత్తం చేసేందుకు గత పదేళ్లుగా ముమ్మర ప్రయత్నాలు జరిగాయి. కింది స్థాయి నుంచి ఉన్నత స్థాయి ఉద్యోగుల వరకు సమిష్టి కృషిలో శ్రమించడంతో కొన్ని బ్యాంకులు ఆర్థిక వృద్ధి నమోదు చేసుకొని దేశ అభివృద్ధిలో పారిశ్రామిక ప్రగతిలో ప్రధాన భూమిక పోషిస్తున్నాయి. కేంద్రంలో అధికారంలో ఉన్న పాలకులు 2014 అధికారాన్ని తొలి కైవసం చేసుకున్న నాటినుంచి ప్రభుత్వ బ్యాంకులను ప్రమాదంలో నెట్టివేశాయి. 2019 మే రెండవసారి అధికార పీఠాన్ని చేజిక్కించుకున్నతర్వాత బ్యాంకింగ్ రంగంపై కన్నేసింది. ప్రైవేటీకరణ యత్నాలు ప్రారంభించిన క్రమంలో ప్రజల నుంచి నిరసన వెల్లువకావడంతో ఉద్దేశపూర్వకంగా పలు బ్యాంకులను కీలక బ్యాంకుల్లో విలీనం చేసినప్పటికీ ఆర్థిక ప్రగతిని బ్యాంకులు సాధించడం విశేషం. ఎస్.బి.ఐలో ఎస్‌బిహెచ్‌ను ఇండియన్ బ్యాంకులో అలహాబాద్ బ్యాంకును, కెనరా బ్యాంకులో సిండికేట్ బ్యాంకును, ఇలా బ్యాంకులను విలీనం చేసినప్పటికీ ఏనాడు కూడా ప్రభుత్వ బ్యాంకింగ్‌రంగం ఒడిదొడుకులు ఎదుర్కోకుండా ఆర్థిక వృద్ధిని సాధించడంతో పాటు, నిరకలాభాలను ఆర్జించాయి. 2020-2021, 2021-2022, 2022-2023, 2023-2024 ఆర్థిక సంవత్సరంలో ఆర్థిక ఫలితాలను విశ్లేషిస్తే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్, ఇండియన్ బ్యాంక్, కెనరా బ్యాంకు, బరోడా బ్యాంక్ ఇలా కొన్ని బ్యాంకులు 40 నుంచి 43 శాతం ఆర్థిక వృద్ధిని నమోదు చేసుకున్నాయి. బ్యాంకింగ్ రంగాన్ని పాలకులు దెబ్బతీయాలని చూసినప్పటికీ గడిచిన నాలుగు, ఐదేళ్ల కాలంలోని మొదటి, రెండవ, మూడవ, నాల్గవ, ఆర్థిక ఫలితాలను గమనిస్తే అనూహ్య లాభాలు నికరలాభాలు ఆర్జించాయి. 2021-22, 2022-23 వార్షిక సంవత్సరాలు 40 శాతంపైగా వృద్ధిని నమోదు చేసుకున్నాయి. ఆయా సంవత్సరాలకు భిన్నంగా 2023-2024 ఆర్థిక సంవత్సరానికి గాను రెండవ త్రైమాసికంలో 43 శాతం నికరలాభాలను ఆయా బ్యాంకులు ఆర్జించాయి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 40 శాతం ఆర్థిక వృద్ధిని నమోదు చేసుకుంది. పంజాబ్ నేషనల్ బ్యాంకు 2023-24 రెండవ త్రైమాసికంలో 1,757 కోట్ల నికరలాభాన్ని ఆర్జించింది. 2021-22 రెండవ త్రైమాసికానికి పోల్చి చూస్తే 4 నుంచి ఐదు శాతం అధికం. గత సంవత్సరం రెండవ త్రైమాసికంలో 41.2 శాతం కోట్ల రూపాయల లాభాన్ని ఆర్జించింది. వడ్డీ ఆదాయం గత యేడాదికి పోల్చిచూస్తే 26వేల కోట్ల రూపాయల లాభాలను సాధించింది. ఇండియన్ బ్యాంకులో అలహాబాద్‌ను విలీనం చేసిన తరువాత గణనీయంగా 2023-24 రెండవ క్వాటర్‌లో 1900 కోట్ల రూపాయలు లాభాలు సాధించి 62 శాతం వృద్ధిని సాధించింది. వడ్డీ ఆదాయం ఎప్పుడూ లేని విధంగా 2023-24లో పది వేల కోట్ల నుంచి 13వేల కోట్ల రూపాయలకుపైగా లాభాలు సాధించింది. కెనరా బ్యాంకులో సిండికేట్ బ్యాంకును విలీనం చేసిన అనంతరం 2వ క్వాటర్ ముగిసే నాటికి 1600 కోట్ల రూపాయలకుపైగా లాభాలు నమోదు చేసుకుంది. ఇలా ప్రభుత్వరంగ బ్యాంకులు లాభాలు ఆర్జించి దినదినం ఆర్థికాభివృద్ధి సాధిస్తుంటే పాలకులు నిర్వీర్యం చేసి ప్రైవేట్‌పరం ప్రయత్నాలు ఆరంభించాయి. దేశ ఆర్థిక అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న ప్రభుత్వ బ్యాంకులంటనే జాతి సంపదగా గుర్తించాలి. ●

# ప్రపంచ బ్యాంకు చైనాకి పోటీదారు అవుతుందా?

బి. లలితానంద ప్రసాద్

గత సంవత్సర కాలంగా అమెరికా ట్రెజరీ సెక్రటరీ జానెట్ యెల్లెన్ 79 సంవత్సరాలుగా తమ నేతృత్వంలోని ప్రపంచ బ్యాంకుకు కొత్త ఊపిరిలు ఊదాలని, నూతన జవసత్వాలు ఇవ్వాలని ప్రయత్నిస్తున్నారు. ఈ ప్రయత్నాలన్నీ అభివృద్ధి చెందుతున్న దేశాల్లోని పేదరిక నిర్మూలనకు, కొవిడ్ మహమ్మారి నుండి కోలుకునేందుకు లాంటి వాటితోపాటు వాతావరణ మార్పులు అరికట్టే పర్యావరణ పరిరక్షణ లాంటి సత్సంకల్పం కొరకు వీటన్నింటితోపాటు మారుతున్న ప్రపంచ పరిణామాలలో చైనా కన్నా తన ఆధిక్యతను చాటుకునేందుకు అనేది సుస్పష్టం. అయితే దక్షిణ ప్రపంచం (గ్లోబల్ సౌత్) ఇదే రీతిలో సమకాలీన పరిణామాల్ని పరిగణించడం లేదనేది వాస్తవం. ఇది గత సంవత్సరం ఉక్రెయిన్‌పై రష్యా దాడిని ఖండించలేకపోవడం, రష్యాపై రుద్దిన ఆంక్షలను బలపరచకపోవడం దీన్ని రుజువు పరుస్తున్నాయి. ఇదే సమయంలో ఈ దాడి లేక చొరబాటు సందర్భంగా అభివృద్ధి చెందిన ప్రజాస్వామ్య దేశాలన్నీ ఐక్యతారాగం ఆలపించడం ప్రదర్శితమైంది. వారి అందరి తీవ్ర అసంతృప్తికి అసలు కారణం దక్షిణ ప్రపంచం అంతటిమద్దతు వారికి లభించడం లేదనేది. ఈ మద్దతు కొరతకు కారణాలు అనేకం. అందుకు వారిలో కొందరికి గల చారిత్రక సంబంధాలు ఒకటి ముఖ్య కారణం. కొన్ని దేశాల విషయంలో వారికి పశ్చిమ దేశాలపట్ల దీర్ఘకాల నిరాశ, నిస్పృహ చెప్పుకోదగినవి. వారి దృష్టిలో సొంత సమస్యలు అభివృద్ధి కన్నా ఉక్రెయిన్ వారికి ప్రాధాన్యత గలదిగా అవతరించడం, ఆవిర్భవించడం మరొకటి. కొందరికి అయితే సైనిక,జాతీయ భద్రత నియంత్రణ సైతం డాలర్‌తో, అంతర్జాతీయ నిబంధనలతో ముడిపెట్టడంపై తీవ్ర తిరస్కరణ పాలవుతుంది అగ్రరాజ్యం. అంతిమంగా ద్రవ్యమారక చెల్లుబాటు, సర్దుబాట్లు అన్ని విధాల అన్ని స్థాయిల్లో పరస్పర సంబంధాలను పలురీతుల్లో ప్రభావితం గావిస్తాయి. గత దశాబ్దంలో చైనా ప్రపంచ బ్యాంకు కన్నా మిన్నగా సమకూర్చగలిగింది. ఈ అసమానతను సరిదిద్దుటకు యెల్లెన్ లక్ష్యం ఆయన మాటల్లో ఈ దేశాలు కచ్చితంగా సంపన్నదేశాలు తమ దృష్టిని వారిపై కేంద్రీకరించేలా చేశాయి. ప్రపంచ బ్యాంకు వాటాదారులలో అత్యధిక శాతం గల అమెరికా రుణ సామర్థ్య పెంపును రాబోవు దశాబ్దంలో 50 బిలియన్ డాలర్లకు పెంచేలా సమ్మతి తెలిపింది. బ్యాంకు వార్షిక సమావేశం అక్టోబరు నెలలో మొరాకోలో జరిగింది. ఈ సమావేశంలో మరొక 100 బిలియన్ డాలర్లు అదనంగా సమకూర్చేందుకు చర్చలు జరిపారు. ఈ జూన్ నాటికి బ్యాంకు దాని అనుబంధ సంస్థలకు 460 బిలియన్ డాలర్లు రాబట్టవలసిన రుణాలు ఉన్నాయి. ఈ ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్య నిధి 1944లో బ్రెట్టన్వుడ్స్ నెలకొల్పారు. ఐఎమ్ఎఫ్ తాత్కాలిక ఆర్థిక ఇబ్బందులను అధిగమించడానికి రుణాలు ఇస్తుంది. ప్రపంచ బ్యాంకు ఆర్థిక అభివృద్ధిని వేగవంతం




చేయడం కోసం దీర్ఘకాల రుణాలు అందిస్తుంది. 1970-80లలో అనేక అభివృద్ధి చెందుతున్న దేశాలు పశ్చిమ దేశాలరుణాల బారిన పడ్డాయి. అవి పునర్వ్యవస్థీకరణతో ముగిశాయి. 1996లో ఈ రెండు సంస్థలు పేదదేశాలలో రుణభారాన్ని సంపూర్ణ రద్దుగావించుటకు చొరవ తీసుకున్నాయి. అనంతరం ఆర్థికసాయం అంతా గ్రాంట్స్ రూపంలోనూ, రాయితీల రుణాల రూపంలోనూ కొనసాగాయి.ఇవి సాపేక్షకంగా తిరిగి సులభ చెల్లింపుల షరతులకు అనుగుణంగా కలవు. ఎంతో నైపుణ్యంతో ఎన్నెన్ని కల్లబొల్లి మాటలతో నగిషీగా చెప్పినప్పటికీ షరతులు పాటించి తీరవలసిందే. ఎంతో మృదువుగా పరస్పర ప్రయోజనాలకు అవి ఎల్లప్పుడూ ఏకపక్షం అనేది అక్షరాల జగమెరిగిన సత్యం.అయితే ప్రపంచ బ్యాంకుకు పేద దేశాల్లో వారికి కావాల్సిన మౌలిక సదుపాయాలు ఏర్పరచ దానికి అవసరమైన విధాన నిబద్ధతగాని, బ్యాలెన్స్ షీట్ సామర్థ్యం గాని సానుకూలంగా లేవు. బ్రాడ్ సెట్సర్ అంతర్జాతీయ ద్రవ్యనిపుణులు, విదేశీ సంబంధాల కౌన్సిల్ సమావేశంలో ఆయా పేద దేశాలలో పాతకాలపు హైవేస్ ఏర్పాటు స్థానంలో వైద్యరంగ బలోపేతానికి, బలహీన వర్గాల సమతుల్య అభివృద్ధికి తమ వ్యూహాలలో ప్రాధాన్యతనిచ్చి నిధులు సమకూర్చాలని సంకల్పించింది. అనేక బడుగు దేశాలలో అవసరాలు ఎవరికోసం ఆగవు. ఆశించిన వారి నుండి అవసరానికి కావలసినవి అందనప్పుడు అక్కడ సంక్షోభంతోపాటు శూన్యం ఏర్పడుతుంది. అటువంటి ఆందోళనకర శున్యాన్ని నింపడానికి చైనా సరైనసమయంలో చొరవ తీసుకుంది. సెట్సర్ లెక్కల ప్రకారం 2011 నుండి 2019 మధ్య ప్రపంచ బ్యాంకు, ఇతర బహుళ బ్యాంకులు స్వల్ప,మధ్య ఆదాయ దేశాలకు అందించినది 241 బిలియన్ డాలర్లు. ఇదే కాలంలో చైనా బ్యాంకులు ఇతర దేశాలకు ఇచ్చింది 473 బిలియన్ల డాలర్లు. రెండింటి మధ్య దాదాపు రెట్టింపు వ్యత్యాసం తెలుపుతుంది ఏమి జరిగింది అనేది. మారుతున్న పరిస్థితుల్లో ఎవరి పాత్ర ఏమిటి అనేది కూడా. ప్రపంచ బ్యాంకు వారి ప్రాంతీయ సహా సంస్థలకు భిన్నంగా చైనా బ్యాంకులో రుణసదుపాయాలన్నీ, వాణిజ్యపరమైనవి. అవి సహజసంగానే చైనా సంస్థల ప్రయోజనాలు కాపాడేవి. అంతేగాక వారు పశ్చిమ దేశాలలో వారిలా అవినీతి,మానవహక్కులు, పర్యావరణ ప్రభావాలు లాంటి ఇబ్బందికర ప్రశ్నలు అడగరు. అయితే పరిస్థితుల్లో మార్పులు వస్తున్నాయి. బహుళపక్ష రుణదాతలు కొవిడ్‌కాలంలో తమకార్యకలాపాలను ముమ్మరంచేశారు. సెట్సెర్ఛ్ డేటాప్రకారం చైనా బ్యాంకులు ఇదే సమయంలో పాత రుణాలు తిరిగి రానందున వెనక్కు తగ్గాయి. కొన్ని పేద దేశాల రుణాల పునఃసమీక్ష ప్రయత్నాలు చైనా బ్యాంకుల తిరస్కరణ కారణంగా ఫలించలేదు. ఈ రెండింట్లో ఎవరైనా రుణదాతలు రుణదాతలే. వారిదే ఎల్లప్పుడూ పైచేయి. రుణగ్రహీతలు గ్రహీతలే. ఎన్నెన్ని రూపాల్లో ఎన్నెన్ని విధాల చెప్పినా వారు ఎల్లప్పుడూ పరాధీనులే. ఎన్నెన్ని వ్యూహాలతో బడుగు బలహీన దేశాల ఉద్ధరణ పేరుతో వారి వారి పబ్బం ఎంతగా గడుపుకున్నారు అనుటకు గత చరిత్ర అంతా సాక్ష్యం.ఈ గత,ప్రస్తుత అనేక చేదు అనుభవాలుఅన్నింటిని పేద దేశాల వారందరూ తప్పక పరిగణ నలోకి తీసుకోవాలి.అంత సులభతరం కాకపోయినా పరాధీనత నుండి తప్పించుకునేందుకు లేక విముక్తి పొందేందుకు శక్తివంచన లేకుండా ప్రయత్నించాలి.●

# ప్రజావాక్కు



## పాత పెన్షన్‌పై వ్యాఖ్యలు సరికాదు

ఉద్యోగులకు పాతపెన్షన్ విధానం అమలుచేస్తేదేశ ఆర్థికవ్యవస్థ నాశనం అవుతుందని మాజీ ఐఎఎస్ అధికారి జయప్రకాశ్ వ్యాఖ్యలు సమంజసం కాదు. దేశంలో ఉన్న ఉద్యోగులందరూ సంఘటితంగా కాంట్రిబ్యూటరీ పెన్షన్ రద్దుచేసి పాతపెన్షన్ పునరుద్ధరించాలని పోరాటం చేస్తుంటే ఒక ఉద్యోగిగా, రిటైర్డ్ సీనియర్ ఐఎఎస్ జయప్రకాశ్ మద్దతు ఇవ్వాల్సిందిపోయి ఇలా వ్యాఖ్యలు చేయడం సరైనది కాదు. ప్రభుత్వ పథకాలను ప్రజలందరికీ చేరుస్తూ దాదాపు 35 సంవత్సరాలు ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉన్న ఉద్యోగులకు పెన్షన్ తీసేసి ఐదు సంవత్సరాలు పదవిలో ఉండే ఎంపి, ఎమ్మెల్యేలకు పెన్షన్ ఇవ్వడం సమంజసంకాదు.ఓపిఎస్ పునరుద్ధరిస్తే దేశం దివాలా తీస్తుందంటూ జేపి వ్యాఖ్యలు చేయడం, ఉద్యోగులకు అన్యాయం చేసేలా మాట్లాడడం తగదు.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

## పాడిపరిశ్రమను ఆదుకోవాలి

గ్రామాలలో చాలా మంది గేదెల ద్వారా పాలు ఉత్పత్తి చేసి జీవనం గడిపేవారు. అయితే కాలక్రమంలో తమ పిల్లల చదువు,తమ పిల్లల ఉద్యోగాలనిమిత్తం చాలా మంది పట్టణాలకు వలస వెళ్లిపోతున్నారు.ఈ కారణంగా పాలు ఉత్పత్తి చేసే వారు బాగా తగ్గిపోతున్నారు.పాడిపరిశ్రమ అనేది తగ్గిపోతుండడం బాధాకరం.గతంలో ప్రభుత్వాలు పాడిపరిశ్రమకు సముచిత స్థానం ఇచ్చి, తగురీతిలో ప్రోత్సాహం ఇచ్చారు. ప్రస్తుతం అలాంటి ప్రోత్సాహం పాడి పరిశ్రమకు ఇవ్వాలి. ప్రభుత్వం పాడి పరిశ్రమను నమ్ముకొని జీవనాధారం సాగించే వారికి బ్యాంకుల ద్వారా విరివిగా రుణాలు మంజూరు చేయాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

## ప్రాంతీయ భాషల్లో బోధన మేలు!

మనదేశంలో ఇటీవల ఇంగ్లీషు మీడియం చదువులకు గిరాకీ ఎక్కువైంది.కాని ఇంగ్లీషు మీడియం వలన విద్యార్థులకు ఏమి ఒరుగదు. విషయ పరిజ్ఞానం పెరగదు. అదే తెలుగు మీడియంలో అయితే విషయాలు విద్యార్థిని విద్యార్థులకు సులభతరంగా అర్థమవుతాయి. అందువలన ప్రాంతీయ భాషల్లోనే విద్యాబోధన చేయాలి. విదేశీ చదువులు, ఉద్యోగాల మోజుతో విద్యార్థినీవిద్యార్థులు ఇంగ్లీషు చదువులకు ఎగపడుతున్నారు. ఇది మంచిది కాదు. కావునా ప్రభుత్వాలు ప్రాంతీయ భాషల్లో విద్యాబోధనకే ప్రాధాన్యత ఇవ్వాలి.

- సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేట జిల్లా

## అభ్యర్థుల గుండెల్లో టెన్షన్

రాష్ట్రంలో త్వరలో జరగబోయే ఎన్నికల్లో వివిధరాజకీయ పార్టీల్లో టికెట్ల కోసం గాడ్‌ఫాదర్ల చుట్టూ తిరగడం, తిరిగి తిరిగి టికెట్లు సంపాదించుకోవడం ఒక ఎత్తు అయితే అలిగిన వారిని బుజ్జగించడం, జంపుజలానీలకు అడ్డుకట్ట వేయడం, ఆలనా పాలన,ఆర్థిక సామాజిక రాజకీయ హామీలతో అలక విరమింప చేయడంజరుగుతుంది. దాదాపు ఒక నెలరోజులు గడువు ఉన్న సమయంలో ఓట్లను రాబట్టడంకోసం శ్రమించడం ప్రతి ఓటర్‌ను కలవడం, ఎన్నికల వరకు రాజకీయ ఎత్తుగడలు వేయడం, డిసెంబర్ 3న ఫలితాల కోసం వేచి చూడడం అనేది అభ్యర్థుల గుండెల్లో అనుక్షణం ఆలోచనలు, ఆశయాలు అమలు విధానం గురించి ఎప్పటికప్పుడు కార్యకర్తలతో కలిసి సమీక్షలు నిర్వహించడం జరుగుతుంది.ఐదు సంవత్సరాల్లో హాయిగా ఉన్న నాయకులు ఎలక్షన్ టైం దగ్గర పడుతుండడంతో తినడానికి కూడా తీరిక లేకుండా బిజీబిజీగా ఉన్నారు. ఏదిఏమైనా తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే 119నియోజకవర్గాల్లో జాతీయ పార్టీలు, ప్రాంతీయ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు.

-ఈదునూరి మహేష్, వరంగల్‌జిల్లా

## ఉద్యోగాల కల్పనపై దృష్టి పెట్టాలి

ఎన్నికలు రాగానే రాజకీయ పార్టీలకి ప్రజలపట్ల ఎనలేని ప్రేమాభిమానాలు పుట్టుకొస్తాయి.ఆరోగ్యంపట్ల శ్రద్ధ,ఉద్యోగాల నోటిఫికేషన్లు, వగైరా అభివృద్ధి పనులు గుర్తుకొస్తాయి. ఎన్నిసార్లు ప్రజలను మోసం చేస్తారు?ఉద్యోగాలు అనేవి లేవు. ఉద్యోగాలు ప్రభుత్వం కల్పిస్తేనే మనీ సర్కులేషన్ సాగుతుంది. ప్రైవేట్ సంస్థల వల్ల మనీ సర్కులేషన్ చాలా తక్కువ. కనుక కనీసం పది శాతం ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తే కొనుగోలు శక్తి పెరిగి అభివృద్ధి సాధ్యమవుతుంది. కనుక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగాల భర్తీపై దృష్టి పెట్టాలి.

-కె.స్వామి, దొండపర్తి, విశాఖపట్నం

## దర్జీ కులస్తులకు చేయూతనివ్వాలి

రెడీమెడ్ దుస్తుల్లో కంపెనీ కుట్టిన దుస్తులు మానవ శరీరాకృతి అనుసరించి కొలతలు లేకపోవడం, నాసిరకం వస్త్రాలతో డ్రస్సులు ఉండడం వలన త్వరగా బట్టలు చినిగిపోవడం జరుగుతుంది.కుట్టుయంత్రాలపై పనిచేసేవారు తగ్గిపోవడం,కుట్టుకూలీ రేట్లుపెరగడంవలన ప్రజలరెడీమెడ్ దుస్తులకు మొగ్గుచూపడం జరుగుతుంది. కావున ప్రభుత్వం దర్జీ కులవృత్తిని ఆదరించి ఆర్థికసాయం అందించాలి.

-ఆళవందార్ వేణుమాధవ్, హైదరాబాద్

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఇజ్రాయెల్ దళాల ముట్టడిలో ఉత్తర గాజా

మిగిలిన ప్రాంతంతో తెగిన సంబంధాలు

భూతల దాడుల విస్తరణకు సైన్యం సిద్ధం

పోరాటానికి హమాస్ సమాయత్తం

భారీగా ప్రాణనష్టం జరిగే అవకాశం

10వేలు దాటిన మృతుల సంఖ్య



**డెయిర్ అల్-బలా, నవంబరు 7:** ఇజ్రాయెల్ దళాలు సోమవారం ఉదయం గాజా నగరాన్ని ముట్టడించాయి. ఉత్తర గాజాతో మిగిలిన ప్రాంతానికి సంబంధాలను తెంచేశాయి. హమాస్ ఉగ్రవాదులు ఉధికంగా ఉండే ఈ ప్రాంతంపై పూర్తిస్థాయి భూతల దాడికి అవి సిద్ధమవుతున్నాయి. మంగళవారం నుంచి దాడులను విస్తృతం చేసే అవకాశం ఉంది. అటు హమాస్ మిలిటెంట్లు పోరాటానికి సిద్ధంగానే ఉన్నారు. దీనితో వీధి వీధినా పోరాటం జరిగే అవకాశం కనిపిస్తోంది. దీని వల్ల ప్రాణనష్టం సంభవించవచ్చనే ఆందోళన వ్యక్తం వ్యక్తమవుతోంది. ఆదివారం రాత్రి గాజా మొత్తం కమ్యూనికేషన్ల వ్యవస్థ స్తంభించిపోయింది. ఆ తర్వాత కొన్ని గంటలకు మళ్లీ పునరుద్ధరించారు. 'గాజా నగరాన్ని మేం చుట్టుముట్టాం. ఉత్తర గాజా దక్షిణ గాజాగా విభజించాం. ఈ యుద్ధంలో ఇది చాలా ముఖ్యమైన దశజ మేం మరింత కీలకంగా దాడులు చేయబోతున్నాం' అని ఇజ్రాయెల్ సైన్యం అధికార ప్రతినిధి డేనియల్ హగారీ మీడియాకు మీడియాకు వెల్లడించారు. భూతల దాడి మొదలైనప్పటి నుంచి ఇప్పటిదాకా 30 మంది సైనికులు మరణించారని తెలిపారు. సోమవారం 450 లక్ష్యాలపై వైమానిక దాడులు చేశామని వెల్లడించారు. దాడుల్లో సీనియర్ హమాస్‌మిలిటెంట్ జమాల్ మూసా చనిపోయాడని తెలిపారు. ఇటు ఇజ్రాయెల్‌పైకి ఇంకా హమాస్‌రాకెట్లను ప్రయోగిస్తూనే ఉంది. ఇప్పటికే సరిహద్దులోని వేలమంది ఖాళీ చేసి వెళ్లిపోయారు. యుద్ధం కారణంగా ఇప్పటిదాకా గాజాలో మరణించిన వారి సంఖ్య 10 వేలను దాటింది. తూర్పు జెరూసలెంలో ఇద్దరు ఇజ్రాయెల్ పారామిలిటరీ సరిహద్దు పోలీసులను పాలస్తీనా వ్యక్తి కాల్చిచంపాడు. అంతకుముందు వారిద్దరినీ ఈడ్చుకుంటూ వెళ్లాడు. జోర్డాన్ సైనిక కార్గో విమానం ఒకటి సోమవారం గాజా ఉత్తర ప్రాంతంలోని అబ్దుల్లా ఆస్పత్రి సమీపంలో వైద్య సామాగ్రి విడిచి వెళ్లింది. ఇజ్రాయెల్, హమాస్ యుద్ధం ప్రారంభమయ్యాక ఇలా జారవిడవడం ఇదే ప్రథమం. ఉత్తర గాజాలో రెండు రోజుల్లో ఏడు నీటిసరఫరా వ్యవస్థలు ధ్వంసమయ్యాయి. అత్యంత శక్తిమంతమైన అణుశక్తి సబ్‌మెరైన్‌ను పశ్చిమాసియాలో అమెరికా మోహరించింది. ఈ విషయాన్ని ఆ దేశ సెంట్రల్ కమాండ్ ఓ ట్వీట్‌లో వెల్లడించింది. పాలస్తీనాకు మద్దతుగా తుర్కియేలోని అంకారాలో చేపట్టిన ర్యాలీ ఉద్రిక్తతలకు దారితీసింది. అమెరికా విదేశాంగ మంత్రి రాక సందర్భంగా నిరసనకారులు, అమెరికా సైనిక బలగాలు ఎయిర్‌బేస్‌కి దూసుకువచ్చే ప్రయత్నం చేశారు. దీంతో పోలీసులు జంట ఫిరంగులను ప్రయోగించి ఆందోళనకారులను చెదరగొట్టారు. రెచ్చిపోయిన నిరసనకారులు పోలీసులపైకి కుర్చీలు, రాళ్లు విసిరారు. పరిస్థితి మరింత దిగజారడంతో పోలీసులు బాష్పబాయువును ప్రయోగించారు.

## యుద్ధానికి స్వల్ప విరామాలపై పరిశీలన
## ఇజ్రాయెల్ కాస్త తగ్గుతోందా?

**జెరూసలేం, నవంబరు 7:** ఇజ్రాయెల్-హమాస్ ఘర్షణ మొదలై నెలరోజులు పూర్తయింది. కానీ ఇంతవరకు బందీలు విడుదల కాలేదు. గాజాపై భీకర దాడులు ఆగలేదు. ఈ తరుణంలో దాడులకు స్వల్ప విరామాలు ఇచ్చే విషయాన్ని ఇజ్రాయెల్ పరిశీలిస్తోంది. హమాస్‌ను భూస్థాపితం చేసేవరకు గాజాపై తమ దాడులు ఆపమన్న ఇజ్రాయెల్.. భీకర ఘర్షణలకు ప్రదేశాల వారీగా స్వల్ప సడలింపులు ఇచ్చేందుకు మాత్రం ముందుకు వచ్చింది. మానవతా సాయం, బందీల విడుదల కోసం గాజాలో వ్యూహాత్మక విరామాలను వెల్లడించింది. 'మానవతా సాయాన్ని సులభతరం చేయడానికి, బందీలను విడిపించేందుకు వ్యూహాత్మక స్వల్ప విరామాలను మా దేశం పరిశీలిస్తోంది' అని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తెలిపారు. అమెరికా శ్వేతసౌధ ప్రతినిధి జాన్ కిర్బీ కూడా ఈ విరామాల గురించి ప్రస్తావించారు. ఈ యుద్ధం గురించి అమెరికా అధ్యక్షుడు బైడెన్, నెతన్యాహు మధ్య జరుగుతున్న చర్చల గురించి వివరిస్తూ ఈ విషయాన్ని వెల్లడించారు. ఇదిలా ఉంటే.. అంతర్జాతీయంగా తీవ్ర ఒత్తిడి వస్తున్నప్పటికీ, కాల్పుల విరమణకు మాత్రం ఇజ్రాయెల్ ససేమిరా అంటోంది. యుద్ధం తర్వాత సుదీర్ఘ కాలం గాజా భద్రతను తాము చూడాల్సి వస్తుందని భావిస్తున్నట్లు నెతన్యాహు అభిప్రాయం వ్యక్తం చేశారు.

గాజాలో ఇజ్రాయెల్ భూతల దాడుల్ని విస్తరిస్తోంది. హమాస్ ఉగ్రవాదులు అధికంగా ఉండే ఉత్తరగాజాలో పూర్తి స్థాయి భూతల దాడికి సిద్ధమవుతోంది. అటు హమాస్ కూడా పోరాటానికి సిద్ధంగానే ఉంది. దీంతో వీధివిధినా పోరాటం జరిగే అవకాశం కనిపిస్తోంది. దీని వల్ల భారీగా ప్రాణ నష్టం సంభవించవచ్చనే ఆందోళన వ్యక్తమవుతోంది. పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులపై ప్రధాని మోడీ, ఇన్ అధ్యక్షుడు సయ్యద్ ఇబ్రహీం రైసీ సోమవారం ఫోన్‌లో మాట్లాడుకున్నారు. గాజాలో ఇజ్రాయెల్ చర్యలకు ముగింపు పలకడానికి భారత్ తన శక్తిని ఉపయోగించాలని రైసీ కోరారు. ఇజ్రాయెల్, పాలస్తీనా విషయంలో ఎంతోకాలంగా అనుసరిస్తున్న విధానానికే తాము కట్టుబడి ఉన్నామని ఈ సందర్భంగా మోడీ ఆయనకు గుర్తు చేశారు.



ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు

# జైల్లో నిరాహారదీక్ష చేపట్టిన నోబెల్ గ్రహీత



**టెహ్రాన్,నవంబర్7 :** నోబెల్ శాంతి బహుమతి విజేత నార్గిస్ మొహమ్మది సోమవారం జైల్లో నిరాహార దీక్ష చేపట్టారు. ఇరాన్‌లో మహిళల హక్కుల కోసం పోరాతున్న ఆమె అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న అనుఆస్పత్రికి తీసుకెళ్లేందుకు జైలు అధికారులు నిరాకరించడంతోనే అధికారుల చర్యను నిరసిస్తూ ఆమె ఈ దీక్షను ప్రారంభించారు. నార్గిస్‌మొహమ్మది ఇరాన్ సంప్రదాయాలకు వ్యతిరేకంగా మహిళల హక్కుల కోసం పోరాటం చేస్తున్నారు. న్యాయపోరాటం చేస్తున్న ఆమెను అరెస్టు చేసి జైలు శిక్ష విధించారు. ఈ క్రమంలోనే ఆమెకు ఆరోగ్య సమస్యలు తలెత్తాయి. గుండె, ఊపిరితిత్తుల సమస్యలతో బాధపడుతున్న నార్గిస్ తనను ఆస్పత్రికి తీసుకెళ్లాలని అధికారులను కోరారు. మహిళలు హిజాబ్ ధరించడం ఇరాన్ సంప్రదాయం దీనిని వ్యతిరేకించే ఆమెకు హిజాబ్ ధరించి ఆస్పత్రికి వెళ్లాలని జైలు అధికారులు షరతు విధించారు. దీనికి ఆమె అంగీకరించక జైలులోనే దీక్ష చేపట్టినట్లు స్థానిక మీడియా కథనంలో పేర్కొంది. నార్గిస్‌కు వైద్యసేవలను నిరాకరిచడంపై నార్వేజియన్ నోబెల్ కమిటీ స్పందించింది. ఆస్పత్రిలో చేరాలంటే మహిళా ఖైదీలు తప్పనిసరిగా హిజాబ్ ధరించాలనే నిబంధన అమానవీయమని ప్రకటనలో పేర్కొంది. ఇది అనైతికమని ఆమెకు తక్షణమే వైద్య సహాయం అందించాలని అధికా రులను కోరింది. ఇదిలా ఉండగా మహిళా హక్కుల కోసం తన గళమెత్తిన నార్గిస్ ఇప్పటి వరకు 13 సార్లు అరెస్టు అయ్యారు. ఐదుసార్లు శిక్షలను ఎదుర్కొన్నారు. 154 కొరడా దెబ్బలు కూడా తిన్నారు. ఇరాన్‌లో రాజకీయ ఖైదీలు, ముఖ్యంగా మహిళల పట్ల జరుగుతున్న లైంగిక హింసకు వ్యతిరేకంగా నార్గిస్ జైల్లోనే ఉద్యమం ప్రారంభించారు. ఆమె చేస్తున్న పోరాటానికిగానూ అక్టోబరు 6న నార్గిస్‌ను నోబెల్ శాంతి బహుమతి వరించింది.

# పంజాబ్‌లో రైతులు వ్యర్థాల కాల్చివేతను ఆపేయాలి

## ఢిల్లీ వాయుకాలుష్యంతో 'సుప్రీం' ఆదేశం




**న్యూఢిల్లీ, నవంబరు 7:** దేశరాజధాని ఢిల్లీలో నానాటికీ పెరుగుతున్న వాయు కాలుష్యంపై సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. క్షీణిస్తున్న గాలి నాణ్యత, ప్రజల ఆరోగ్యాన్ని ఖూనీ చేస్తోందని ఆవేదన చెందింది. ఈ సందర్భంగా వాయు కాలుష్యంపై కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పరం నిందలు వేసుకోవడంపై సుప్రీంకోర్టు సీరియస్ అయింది. ఇది రాజకీయ యుద్ధం కాకూడదని సూచించింది. వాయు కాలుష్యానికి ప్రధాన కారణమవుతున్న పంట వ్యర్థాల దగ్ధాన్ని తక్షణమే ఆపాలని ఢిల్లీ పొరుగు రాష్ట్రాలను ఆదేశించింది. ఢిల్లీ, ఎన్‌సిఆర్ ప్రాంతాల్లో ఆందోళనకర రీతిలో పెరుగుతున్న వాయు కాలుష్యంపై దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు మంగళవారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ప్రభుత్వాల తీరుపై న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రతి ఏడాది ఢిల్లీ ఇలా కాలుష్యం కోరల్లో నలిగిపోకూడదు. ప్రతిసారి దీన్ని రాజకీయం చేయకూడదు. పొరుగున్న ఉన్న పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో పంట వ్యర్థాల దగ్ధాలతో యేటా శీతాకాలంలో ఢిల్లీలో కాలుష్యం తీవ్రంగా పెరుగుతోంది. ఈ పంట వ్యర్థాల దగ్ధం ఆగాలి. ఎలా ఆపుతారో మాకు సంబంధం లేదు. అది మీ పని. కొన్నిసార్లు కఠిన చర్యల ద్వారా, మరికొన్ని సార్లు ప్రోత్సాహకాల ద్వారా ఎలాగైనా సరే ఇది ఆగాలి. తక్షణమే జరగాలి. ఈ రోజు నుంచే ఆ పని ప్రారంభించండి అని ఆ నాలుగు రాష్ట్రాలను సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ సందర్భంగా ఢిల్లీ ప్రభుత్వానికి కూడా కోర్టు పలు సూచనలు చేసింది. ఢిల్లీ ప్రభుత్వం కూడా బాధ్యతాయుతంగా ప్రవర్తించాలి. బస్సులు కూడా కాలుష్యానికి కారణమవుతున్నాయి. వాటిని సగం సామర్థ్యంతో నడపండి. ఘన వ్యర్థాలు బహిరంగ ప్రదేశాల్లో కాల్చకుండా చర్యలు తీసుకోండి అని కోర్టు స్పష్టం చేసింది. సరి, బేసి విధానంపైన కోర్టు స్పందించింది. ఇలాంటి విధానాలు, కాలుష్య నియంత్రణపై పెద్దగా ప్రభావం చూపించకపోవచ్చు అని అభిప్రాయపడింది. ఇక, పంట వ్యర్థాల దగ్ధాన్ని ఆపే చర్యలపై చర్చించేందుకు యూపి, రాజస్థాన్, హర్యానా, పంజాబ్, ఢిల్లీ ప్రభుత్వాలతో కేంద్రం బుధవారం అత్యవసర సమావేశం నిర్వహించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. దీంతోపాటు, వాహన ఉద్గారాలు, కాలుష్యానికి కారణమయ్యే ఇతర అంశాలపైనా చర్యలు తీసుకోవాలని పేర్కొంది. అనంతరం దీనిపై తదుపరి విచారణను నవంబరు 10వ తేదీకి వాయిదా వేసింది. ఢిల్లీలో గాలి నాణ్యత విపరీతంగా క్షీణిస్తోంది. దీంతో కాలుష్య నివారణకు ఆమ్ ఆద్మీ సర్కార్ కీలక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగానే ఈ నెల 13 నుంచి 20 వరకు వాహనాలకు సరిబేసి విధానాన్ని అమలు చేయనున్నారు. అటు విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని అన్ని పాఠశాలల భౌతిక తరగతుల నిర్వహణను రద్దు చేశారు.

## నోయిడాలో నవంబర్ 10 వరకూ పాఠశాలలకు సెలవు

**న్యూఢిల్లీ, నవంబరు 7:** దేశ రాజధాని ఢిల్లీ కాలుష్యకోరల్లో చిక్కుకుంది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తీవ్ర వాయు కాలుష్యం కారణంగా ఉత్తరప్రదేశ్ నోయిడాలోని అన్ని పాఠశాలలకు అధికారులు సెలవు ప్రకటించారు. నవంబర్ 10వ తేదీ వరకూ ప్రీ స్కూల్స్ నుంచి 9వ తరగతి వరకు పాఠశాల సెలవు ప్రకటిస్తూ జిల్లా మెజిస్ట్రేట్ ఉత్తర్వులు జారీ చేసింది. పాఠశాలలు తెరిచే వరకు ఆన్‌లైన్‌లో తరగతులు నిర్వహించాలని ఆదేశించింది. చలికాలం వచ్చిందంటే చాలా ఢిల్లీ గజగజ వణుకుతోంది. గడ్డకట్టించే చలి ఒక్కటే కాదు, ఊపిరాడనీయని కాలుష్యము అందుకు కారణం. ప్రస్తుత సీజన్‌లో ఢిల్లీ కాలుష్యం డబ్ల్యుహెచ్ఓ అనుమతించిన స్థాయి కంటే 100 రెట్లు అధికంగా ఉన్నట్లు వచ్చిన వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. పంజాబ్, హర్యానా రైతులు పంటలు వేసేందుకు ముందు పొలాల్లోని గడ్డీగాదాన్న తగులబెట్టడం వల్ల ఏర్పడే పొగ గాలిలో కలిసి ఢిల్లీ దిశగా వస్తుంది. ఈ కాలుష్యం కేవలం ఢిల్లీకే పరిమితం కావడంలేదు. చుట్టుపక్కల ఉన్న పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ సహా ఉత్తరాది రాష్ట్రాల్లో ఇదే పరిస్థితి. మరోవైపు ఢిల్లీ కాలుష్య సమస్యపై తాజాగా సుప్రీంకోర్టు స్పందించింది. తక్షణమే పంట వ్యర్థాల కాల్చివేతను నిలిపేయాలని పంజాబ్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. అన్ని వేళలా రాజకీయాలు తగవని వ్యాఖ్యానించింది. పంట వ్యర్థాల కాల్చివేత వెంటనే ఆగిపోవాలన్నదే తమ అభీష్టమని సర్వోన్నత న్యాయస్థానం తన ఆదేశాల్లో పేర్కొంది. పంట వ్యర్థాల కాల్చివేత వెంటనే ఆగిపోవాలన్నదే తమ అభీష్టమని సర్వోన్నత న్యాయస్థానం తన ఆదేశాల్లో పేర్కొంది. పంట వ్యర్థాల కాల్చివేత ఆగిపోవాలని మేం కోరుకుంటున్నాం. మీరేం చేస్తారో, ఎలా చేస్తారో తెలియదు. స్టబుల్ బర్నింగ్‌ను నిలిపివేయడం మీ బాధ్యత. తప్పనిసరిగా స్టబుల్ బర్నింగ్ ఆగిపోవాలి. అందుకోసం తక్షణమే ఏదో ఒక చర్య చేపట్టాలి అని సుప్రీంకోర్టు పంజాబ్ ప్రభుత్వాన్ని ఆదేశించింది.

# వారంలో 3 రోజులు ఆఫీసుకి రావాల్సిందే: విప్రో

**బెంగళూరు, నవంబరు 7:** కరోనా మహమ్మారి భయాలు పూర్తిగా తొలగిపోయిన నేపథ్యంలో ఐటి కంపెనీలు తమ ఉద్యోగులను ఆఫీసులకు రావాలని ఆదేశిస్తున్నాయి. ఇప్పటి వరకు ఇంటి నుంచి పనిచేస్తున్న వారు ఇక నుంచి ఆఫీసుకి రావడాన్ని తప్పనిసరి చేస్తున్నాయి. మధ్యేమార్గంగా కొన్ని రోజులు ఇంటి దగ్గర, మరికొన్ని రోజులు ఆఫీసుకు వచ్చే హైబ్రిడ్ విధానాన్ని అమలు చేస్తున్న విషయం విదితమే. అయితే ఈ విధానంలో ఉద్యోగులు ఆఫీసుకు రావడం వారి ఇష్టానికి వదిలిపెట్టారు. కానీ ఇప్పుడు దానికీ స్వస్తి పలికేందుకు కంపెనీలు సిద్ధమయ్యాయి. తాజాగా విప్రో ఈ మేరకు ఉద్యోగులకు మెయిల్ ద్వారా సమాచారం అందించింది. ఇప్పటికే ఇన్ఫోసిస్, టిసిఎస్ ఆ దిశగా చర్యలు తీసుకున్నాయి. నవంబరు 15 నుంచి ఉద్యోగులంతా ఆఫీసుకు రావాలని విప్రో తాజా ఆదేశించింది. వారంలో కనీసం మూడు రోజులు ఆఫీసులోనే పనిచేయడాన్ని తప్పనిసరి చేసింది. వీటిని ఉల్లంఘించిన వారిపై కంపెనీ పాలసీ ప్రకారం క్రమశిక్షణ చర్యలు ఉంటాయని స్పష్టం చేసింది. ఆఫీసుకు నేరుగా వచ్చి సహోద్యోగులతో కలిసి పనిచేస్తేనే ఫలితాలు మెరుగ్గా ఉంటాయని భావించే ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ వివరించింది. బృంద స్ఫూర్తి, సహచరులతో ప్రత్యక్ష చర్చల వంటివి ఉత్పాదకతను పెంచుతాయని అభిప్రాయ పడింది. టిసిఎస్ ఇప్పటికే వారంలో ఐదు రోజులు ఆఫీసు నుంచి పనిచేయడాన్ని తప్పనిసరి చేసింది. ఇన్ఫోసిస్ కూడా నవంబరు 20 నుంచి వారంలో కనీసం మూడు రోజులు ఆఫీసుకు రావాలని వారి ఉద్యోగులకు తెలియ చేసింది. ఈ ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో పలు ఐటి కంపెనీల ఆదాయాలు, లాభాల్లో క్షీణత నమోదైన విషయం విదితమే. ఈ నేపథ్యంలో టీమ్ వర్క్ వల్ల ఉత్పాదకత పెరిగే అవకాశం ఉందనే అభిప్రాయం కంపెనీల నుంచి వ్యక్తమవుతోంది.






## మొబైల్ యూజర్లకు త్వరలో కస్టమర్ ఐడి

**ముంబై, నవంబరు 7:** మొబైల్ సబ్‌స్క్రైబర్‌లకు త్వరలో ప్రభుత్వం ఒక ప్రత్యేకమైన కస్టమర్ ఐడిని కేటాయించనుంది. మొబైల్ యూజర్ల ప్రాథమిక, యాడ్‌ఆన్ ఫోన్ కనెక్షన్‌లకు సంబందించిన ప్రతిదానికీ ఒకే కస్టమర్ ఐడి ఉంటుంది. వినియోగ దారులను సైబర్ ఫ్రాడ్‌ల నుంచి రక్షించడంతో పాటు ప్రభుత్వ ప్రాయోజిత ఆర్థిక ప్రయోజనాలను అందించడం కోసం భారత టెలికమ్యూనికేషన్స్ విభాగం దీన్ని తీసుకొస్తున్నట్లు తెలిసింది. ఆయుష్మాన్ భారత్ డిజిటల్ హెల్త్ అకౌంట్ ద్వారా వ్యక్తి మెడికల్ రికార్డులు అన్నీ ఒకేచోట అందుబాటులో ఉంటాయి. ఇది వైద్య, ఇన్సూరెన్స్ నిపుణులకు ఎంతో ఉపయోగపడుతుంది. అదేమాదిరిగా యూజర్లకు ఉన్న సిమ్ కార్డులను ట్రాక్ చేయడానికి, సులభంగా వినియోగదారులను గుర్తించడానికి మొబైల్ కస్టమర్ ఐడి ఉపకరిస్తుంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒక వ్యక్తి తొమ్మిది సిమ్‌కార్డులకు మించి వినియోగించకుండా కూడా ఈ ఐడి నంబర్ ద్వారా తనిఖీ చేయవచ్చు. ప్రస్తుతం లైసెన్స్ పొందిన ప్రాంతాల వద్ద కృత్రిమ మేధస్సు ఆధారంగా ముఖ గుర్తించి సాంకేతికతలను ఉపయోగించి ఆడిట్ చేస్తేనే పరిమితులకు మించిన సిమ్ కనెక్షన్‌ల సమాచారం తెలిసే వీలుంది. సిమ్‌కార్డు ఉపయోగిస్తున్న వినియోగదారుల గుర్తించి సమస్యలను పరిష్కరించడానికి సిమ్ తీసుకునే సమయంలో కుటుంబంలో కనెక్షన్‌ను ఎవరు ఉపయోగిస్తారనే విషయాన్ని కూడా చెప్పాలినస ఉంటుంది. డేటా పరిరక్షణ చట్టం ప్రకారం పిల్లల డేటా విషయంలో తల్లిదండ్రుల అనుమతి తప్పనిసరి చేయనున్నారు. ఇందుకు ఈ కస్టమర్ ఐడి సహాయపడుతుందని తెలిసింది. ప్రభుత్వం ఇటీవల టెలికామ్ కంపెనీలకు కొత్త నిబంధనలను ప్రవేశపెట్టింది. వీటి ప్రకారం సిమ్ కార్డు విక్రయించే వారి వివరాలను నమోదు చేయాలి. బల్క్ సిమ్ కార్డుల అమ్మకాలను నిలిపివేయాలి. డిసెంబర్ 1 నుంచి ఈ నియమాలు అమల్లోకి రానున్నాయి. గత ఆరు నెలల్లో ముఖ గుర్తింపు సహాయంతో కేంద్రం దాదాపు 60 లక్షల ఫోన్ కనెక్షన్‌లను నిలిపి వేసింది.

# ఆస్క్ ఆటోమోటివ్ లిస్టింగ్ షురూ

**ముంబై, నవంబరు 7:** ఆస్క్ ఆటోమోటివ్ ఐపిఒ మంగళవారం ప్రారంభమైంది. ఈ నెల 9న ముగియనుంది. ధరల శ్రేణిగా రూ.268-282ను నిర్ణయించారు. పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్‌గా రానున్న ఈ ఐపిఒతో రూ.834 కోట్లు సమీకరించనున్నారు. యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి ఇప్పటికే రూ.250 కోట్లు సమీకరించారు. నవంబర్‌లో ఇది మూడో ఐపిఒ. ఇప్పటికే ఇఎస్ఎఎఫ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు, ప్రొటీయన్ ఇగవ్ టెక్ ఐపిఒలు ప్రారంభమయ్యాయి. ఒఎఫ్ఎస్ కింద ఆస్క్ ఆటోమోటివ్ 2.95 కోట్ల షేర్లను తాజా ఐపిఒలో ఉంచింది. ఈ పబ్లిక్ ఇష్యూ పూర్తిగా ఒఎఫ్ఎస్ అయిన నేపథ్యంలో సమకూరే నిధులన్నీ వాటాదారులు, ప్రమోటర్లకే చెందనున్నాయి. కంపెనీకి ఎలాంటి నిధులు వెళ్లవు. ఇష్యూలో అందుబాటులో ఉన్న షేర్లలో 50శాతం క్వాలిఫైడ్ కేటాయించారు. ఇన్వెస్టర్లు కనీసం 63 షేర్లకు బిడ్లు దాఖలు చేయాల్సి ఉంటుంది. ఈ లెక్కన గరిష్ట ధర వద్ద కనీసం రూ.1,946 పెట్టుబడిగా పెట్టాల్సి ఉంటుంది. ఆస్క్ ఆటోమోటివ్ గురుగావ్ కేంద్రంగా పనిచేస్తోంది. ద్విచక్ర వాహనాల్లో ఉపయోగించే బ్రేక్-షూ సహా అత్యాధునిక బ్రేకింగ్ వ్యవస్థలను ఈ కంపెనీ తయారు చేస్తోంది. 2021-22 ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి భారత్ మార్కెట్లో ఈ కంపెనీ వాటా 50 శాతం. అలాగే వాహనాలకు అవసరమైన వివిధ భద్రతా వ్యవస్థలు సహా ఇతర కీలక ఇంజినీరింగ్ సొల్యూషన్లను కంపెనీయే రూపొందించి తయారు చేసి సరఫరా చేస్తోంది. టివిఎస్ మోటార్ కంపెనీ లిమిటెడ్, హీరో మోటోకార్ప్, గ్రీవ్స్ ఎలక్ట్రిక్ మొబిలిటీ, బజాజ్ ఆటో సంస్థలు ఆస్క్ ఆటోమోటివ్‌కు క్లయింట్లుగా ఉన్నాయి. జెఎం ఫైనాన్షియల్ లిమిటెడ్, యాక్సిస్ కేపిటల్ లిమిటెడ్, ఐసిఐసిఐ సెక్యూరిటీస్, ఐఐఎఫ్ఎల్ సెక్యూరిటీస్ ఈ ఐపిఒకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి. మామాఎర్త్ వంటి బ్రాండ్లతో సౌందర్య, వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తులను విక్రయిస్తున్న హోనాసా కన్స్యూమర్ షేర్లు మంగళవారం స్టాక్ మార్కెట్లో లిస్టయ్యాయి. ఇష్యూ ధర రూ.324తో పోలిస్తే ఎన్ఎస్ఇలో ఈ షేరు 1.85శాతం లాభంతో రూ.330 వద్ద ట్రేడింగ్ ప్రారంభిం చింది. బిఎస్ఇలో మాత్రం రూ.324 వద్ద ఫ్లాట్‌గా ప్రయాణాన్ని మొదలుపెట్టింది. ఐపిఒలో ఈ కంపెనీ షేర్లు 7.61 రెట్లు సబ్‌స్క్రైబ్ అయ్యాయి. గరిష్ట ధర వద్ద కంపెనీ రూ.1,701 కోట్లు సమీకరించింది. వీటిని బ్రాండ్ విజిబిలిటీ సహా ప్రత్యేక ఔట్‌లెట్ల ఏర్పాట్లు, అనుబంధ సంస్థ బీబ్లంట్‌లో ఇన్వెస్ట్ చేయడానికి వినియోగించనున్నట్లు తెలిపింది.



## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 7:** మూడు రోజుల వరుస లాభాల నుంచి స్టాక్ మార్కెట్లు మంగళవారం బ్రేక్ తీసుకున్నాయి. సెన్సెక్స్, నిఫ్టీ సూచీలు స్వల్ప నష్టాలతో ట్రేడింగ్‌ను ముగించాయి. ఉదయమే ప్రతికూలంగా ప్రారంభమైన మార్కెట్లు మధ్యాహ్నం భారీ నష్టాల్లోకి జారుకున్నాయి. కనిష్టాల వద్ద కొనుగోళ్ల మద్దతుతో పుంజుకున్నప్పటికీ, పూర్తిస్థాయి లాభాల్లోకి మాత్రం రాలేకపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు మార్కెట్లపై ప్రభావం చూపాయి. చివరికి సెన్సెక్స్ 16.29 పాయింట్ల స్వల్ప నష్టంతో 64,942.40 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 5.05 పాయింట్లు నష్టపోయి 19,406.70 పాయింట్ల వద్ద నిలిచింది. మార్కెట్లు ముగిసే సమయానికి డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ రూ.83.27 వద్ద నిలిచింది. బజాజ్ ఫైనాన్స్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, రిలయన్స్ ఇండస్ట్రీస్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఐటిసి, టిసిఎస్, విప్రో, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఎల్అండ్‌టి, భారతీ ఎయిర్‌టెల్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. సన్‌ఫార్మా, ఎన్‌టిపిసి, ఎస్‌బిఐ, ఇండస్ ఇండ్ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. బ్యారెల్ బ్రెంట్ చమురు ధర 2.12 శాతం తగ్గి 83.37 డాలర్లకు చేరింది.



# వాణిజ్యం

## కోవర్కింగ్ సంస్థ 'వివర్క్' దివాలా పిటిషన్!

**వాషింగ్టన్, నవంబరు 7:** ఒకప్పుడు దాదాపు 47 బిలియన్ డాలర్ల మార్కెట్ విలువతో ఒక వెలుగు వెలిగిన కోవర్కింగ్ స్టార్టప్ 'వివర్క్' మంగళవారం అమెరికాలో చాప్టర్ 11 దివాలా పిటిషన్ దాఖలుచేసింది. సంస్థ సిఇఒ డేవడ్ టోల్లే మాట్లాడుతూ, మా గత లీజులను పరిష్కరించి, బ్యాలెన్స్ షీట్‌ను వేగంగా మెరుగుపర్చి దూసుడుగా ముందడుగు వేయాల్సిన సమయం ఇది. మా ఉత్పత్తుల్లో పెట్టుబడులు పెట్టడానికి కట్టుబడి ఉన్నాం. ప్రపంచ శ్రేణి ఉద్యోగుల బృందం కంపెనీకి మద్దతు అందించేందుకు సిద్ధంగా ఉంది' అని పేర్కొన్నారు. న్యూజెర్సీ కోర్టులో దాఖలు చేసిన దివాలా పిటిషన్ ఆధారంగా ఈ కంపెనీ చెల్లింపులు చేయాల్సిన మొత్తం 10 బిలియన్ డాలర్ల నుంచి 50 బిలియన్ డాలర్ల వరకు ఉంటుందని అంచనా. తాజా పిటిషన్‌తో రుణదాతల నుంచి వివర్క్‌కు రక్షణ లభించడంతో పాటు లీజు ఇచ్చిన వారితో చర్చలుజరిపేందుకు అవకాశం లభిస్తుంది. 2010లో ప్రారంభమైన ఈ సంస్థ 2023 జూన్ నాటికి ప్రపంచవ్యాప్తంగా 700 చోట్ల కార్యకలాపాలను నిర్వహిస్తోంది. ఆఫీస్ వర్క్‌లో విప్లవాత్మక మార్పులను వివర్క్ సంస్థ తీసుకొచ్చేందుకు ప్రయత్నించింది. పని ప్రదేశాల్లో క్రాఫ్టెడ్ బీర్ ఏర్పాటు వంటి నిర్ణయాలు తీసుకొంది. 2019లో సాఫ్ట్‌బ్యాంకు ఈ కంపెనీ విలువ 47 బిలియన్ డాలర్లుగా లెక్కించి 2 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టింది. అప్పట్లో ఈ సంస్థ ఐపిఒకు వచ్చేందుకు యత్నించే సమయంలో కీలక విషయాలు వెలుగులోకి రావడంతో కష్టాలు మొదలయ్యాయి. ఊహించిన దానికంటే కంపెనీ అధిక లీజులు తీసుకోవడం, కంపెనీ సహవ్యవస్థాపకుడు, నాటి సిఇఒ ఆడమ్ న్యూమాన్ సొంత ప్రయోజనాల కోసం పనిచేయడం వంటివి విమర్శల పాలయ్యాయి. ఆడమ్ నిర్ణయాలు, పనితీరు కారణంగా కంపెనీ వేగంగా వార్తల్లో కెక్కింది. ఈ క్రమంలోనే పెట్టుబడిదారుల ఒత్తిడితో అతడిని పక్కనపెట్టారు. ఆ తర్వాత కొవిడ్ వ్యాప్తితో వర్క్‌ఫ్రమ్ హోం విదానం మొదలై చాలా ఆఫీసులు మూతపడ్డాయి. 2021లో వివర్క్ విలువ మరింత పతనమై 9 బిలియన్ డాలర్లకు చేరింది. ఆ సమయంలో ఐపిఒకు వచ్చింది. మరోవైపు కంపెనీ కార్యాలయాలు, విస్తరణ ఖర్చు భారంగా మారింది. ఈ యేడాది తొలి అర్థభాగంలో కంపెనీ బిలియన్ డాలర్ల వరకు నష్టం చవి చూసింది.


## వోల్టాస్ గృహోపకరణాల వ్యాపారానికి 'టాటా'!

**ముంబై, నవంబరు 7:** ప్రస్తుతం ఉన్న పోటీ మార్కెట్లో వ్యాపారాన్ని పెంచుకోవడంలో ఇబ్బందులను ఎదుర్కొంటున్నందున వోల్టాస్ లిమిటెడ్ కింద ఉన్న గృహోపకరణాల వ్యాపారాన్ని విక్రయించాలని టాటా గ్రూప్ పరిశీలిస్తోందని విషయం తెలిసిన వర్గాలు తెలిపాయి. రాబోయే రోజుల్లో తన వ్యాపారాన్ని విస్తరించడంలో ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన వస్తుందని టాటా గ్రూప్ యాజమాన్యం భావిస్తోంది. మార్కెట్ పరిస్థితుల దృష్ట్యా టాటా గ్రూప్ మేనేజ్‌మెంట్ ఈ వ్యాపారాన్ని విక్రయించే అవకాశం గురించి చర్చించింది. అయితే జాయింట్ వెంచర్ భాగస్వామి ఆర్సెలిక్ ఏఎస్‌ను ఈ డీల్‌లో చేర్చాలా వద్దా అనేది ఇప్పటి వరకు నిర్ణయించలేదు. ప్రస్తుతం దీనికి సంబంధించిన చర్చలు ఇంకా ప్రారంభ దశలోనే ఉన్నాయని తెలుస్తోంది. టాటా గ్రూప్ ఈ ఆస్తిని ఎక్కువ కాలం తన వద్దే ఉంచుకోవాలని భావించవచ్చని వర్గాలు చెబుతున్నాయి. ఈ వ్యవహారంపై టాటా గ్రూప్ ఇప్పటి వరకు అధికారికంగా స్పందించలేదు. వోల్టాస్ సంస్థ 1954లో స్థాపించబడింది. ప్రస్తుతం ఈ కంపెనీ మార్కెట్ విలువ దాదాపు 3.3 బిలి యన్ డాలర్లుగా ఉంది. ఈయేడాది వోల్టాస్ కంపెనీ షేర్లు దాదాపు 3శాతం మేర పెరిగాయి. కంపెనీ ఎయిర్ కండిషనర్లు, వాటర్ కూలర్లు, కమర్షియల్ చిల్లింగ్ యూనిట్లను తయారు చేస్తోంది. ఇండియాలోనే కాక కంపెనీ మధ్య ప్రాచ్యం, ఆగ్నేయాసియా, ఆఫ్రికాలో కూడా తన వ్యాపారాన్ని నిర్వహిస్తోంది. కంపెనీ భారతదేశంలో ఆర్సెలిక్‌తో జాయింట్ వెంచర్‌ను కలిగి ఉంది. వోల్టాస్ బెకో బ్రాండ్ పేరుతో దేశంలో అనేక గృహోపకరణాలను విడుదల చేసింది. గత ఆర్థిక సంవత్సరంలో వోల్టాస్ బెకో ఆదాయం దాదాపు రూ.96.7 బిలియన్లుగా ఉంది.



# పేరుపాలెం బీచ్ పర్యాటకులకు ప్రత్యేక ఏర్పాట్లు - ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాద్ రాజు

ప్రభాతవార్త నరసాపురం : ఈనెల 14,వ తేదీ నుండి కార్తీక మాసం కానుండడంలో బీచ్ లో నిర్వహించవలసిన ఏర్పాట్లు పర్యాటకుల సౌకర్యార్థం తీసుకోవలసిన జాగ్రత్తలపై మంగళవారం నరసాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం వీసి హాలులో ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశమునకు ఆర్డీవో డాక్టర్ ఎం అచ్యుత అంబరిష్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమమునకు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఈనెల 14,వ తేదీ నుండి ,డిసెంబరు 12,వ తేదీ వరకు కార్తీకమాసం కానుండటం వలన మొగల్తూరు మండలం పేరుపాలెం బీచ్ కి వచ్చే పర్యాటకుల రాకపోకలు ఎక్కువగా ఉంటాయన్నారు. ముఖ్యముగా శని, ఆదివారం రోజుల్లో పెద్ద సంఖ్యలో పర్యాటకులు వస్తారు అన్నారు. మన జిల్లా నుండి కాకుండా వేరే జిల్లాల నుండి కూడా వచ్చే పర్యాటకులతో బీచ్ కిక్కిరిసిపోతుందన్నారు. వచ్చే పర్యాటకులకు ఎటువంటి అసౌకర్యాలు కానీ ప్రమాదాలు కానీ జరగకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఇటీవల కాలంలో పేరుపాలెం సముద్రంలో స్థానాలకు దిగి గల్లంతైన ఘటనలు అనేకం ఉన్నాయని ఆయన అన్నారు. ఏట కార్తీక్ మాసంలో ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. అధికారులు అప్రమత్తంగా ఉండి ఎటువంటి ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పోలీస్ శాఖ వారు ప్రత్యేక రక్షణ తీసుకోవాలన్నారు. బీచ్ లో ప్రమాద స్థలాలను గుర్తించి నిగా ఎక్కువగా పెట్టాలన్నారు. మద్యం సేవించి సముద్ర స్థానాలకు దిగకుండా తగు చర్యలను తీసుకోవాలని ఆయన చెప్పారు. పర్యాటకులు సముద్రం లోపలికి వెళ్లకుండా ప్రత్యేక పోలీసులను ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు. మహిళలకు ప్రత్యేకమైన ఏర్పాటును చేయాలన్నారు. ట్రాఫిక్కు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. విచ్చలవిడిగా మద్యం సేవించడం వంటి కార్యకలాపాలను నివారించాలని ఆయన అన్నారు. శానిటేషన్ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులతో ఆయన అన్నారు. ఫోకస్ లైటింగ్ ను ఏర్పాట్లు చేయాలని చెప్పారు. బీచ్ లో స్పెషల్ ఆఫీసర్ని నియమించాలని ఆర్డీవో కి సూచించారు. పర్యాటకులకు సౌకర్యార్థం ప్రత్యేక ఆర్టీసీ బస్సులను నడపాలని ఆ శాఖ అధికారులు ఆదేశించారు. సీసీ కెమెరాల ఏర్పాటు లైఫ్ జాకెట్లు, గజ ఈతగాళ్లు అందుబాటులో ఉంచాలని ప్రభుత్వ చీపి ముదునూరు ప్రసాదరాజు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో అచ్యుతాంబరిష్ మాట్లాడుతూ గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని అధికారులు అప్రమత్తంగా ఉండి బీచ్ కి వచ్చే పర్యాటకులకు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. పర్యాటకులకు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకే బీచ్ లో స్థానాలు చేయుటకు అనుమతిస్తామని ఆయన అన్నారు. బీచ్ లో ఎటువంటి అసంఘిక



కార్యకలాపాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మహిళలకు ఎటువంటి అసౌకర్యాలు జరగకుండా చూడాలన్నారు. మద్య సేవించి అల్లర్లు చేసే వారిపై చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖను ఆయన ఆదేశించారు. యువకులు బైకులు పై మితిమీరిన వేగములు చేయకుండా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ట్రాఫిక్కు ఇబ్బందులుకలక్కుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మొగల్తూరు జడ్పిటిసి తిరుమల బాబ్జి నరసాపురం , తాసిల్దార్ సయ్యద్ మౌలాల పాజిల్ మొగల్తూరు తాసిల్దార్లు జి.అనిత కుమారి జి.శ్రీనివాస్ యాదవ్, ప్రజా ప్రతినిధులు అందె భుజంగరావు ,తిరుమణి లక్ష్మీనరసింహ మూర్తి, కేపీ పాలెం సర్పంచ్ అందే వెంకటలక్ష్మి, ఎంపీటీసీ అందే ముక్తేశ్వరరావు. వివిధ శాఖల అధికారులు తదితరులు .పాల్గొన్నారు.

# పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# మోడీ పడగ నుండి దేశాన్ని కాపాడుకోవాలి

- సిపిఎం నాయకురాలు ధనలక్ష్మి
- అసమానతలు లేని సమాజం రావాలి
- రాష్ట్ర కార్యవర్గ సభ్యు లు సీతారాం
- నరసాపురంలో సిపిఎం జాత
- బస్సు యాత్రకు ఘన స్వాగతం





ప్రభాతవార్త నరసాపురం: సిపిఎం పార్టీ అధికారంలోకి వచ్చే అంత శక్తి లేదు కానీ బస్సు యాత్రలు జాతాలు ఎందుకు నడుపుతోందని చాలామంది ప్రశ్నిస్తారని కానీ దేశాన్ని అసమానతలు లేని సమాజానంగా తీసుకురావడం కోసం ముఖ్యంగా విష నాగు పడగవంటేమోడీ పడగనుండి దేశాన్ని కాపాడుకోవడం కోసం సిపిఎం పార్టీ నిరంతరం పనిచేస్తుందని ఈ దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడడం కోసం ఎర్రజెండా నిత్యం శక్తివంతంగా పనిచేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు టీ ధనలక్ష్మి అన్నారు .నరసాపురంలో మంగళవారం రాత్రి జరిగిన సిపిఎం జాతా బహిరంగ సభలో మాట్లాడారు. సభకు కౌరు పెద్దిరాజు అధ్యక్షత వహించారు. ముచ్చర్ల త్రిమూర్తులు స్వాగతం పలికారు. సిపిఎం నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంతెన సీతారాం కె లోకనాథ్ బి బలరాం మాజీ ఎమ్మెల్యే దిగుపాటి రాజగోపాల్ తదితర నాయకులు ఈ వేదిక నుండి మాట్లాడారు. ధనలక్ష్మి మాట్లాడుతూ బీజేపీ పరిపాలనను ఏకరు పెట్టారు. 9:30 సంవత్సరాలు పాలించిన మోడీ ఈ దేశానికి అందించింది అధిక ధరలు అసమానతలు అని ఎద్దేవా చేశారు. బటన్ నొక్కినంత మాత్రాన రాష్ట్రంలో రోడ్లు ఆసుపత్రులు బాగుపడవని సంక్షేమం నీడన రాష్ట్రం పూర్తిగా సంక్షోభంలోకి వెళ్లిపోయింది అన్నారు సీఎం జగన్ పరదా మాట నుండి బయటకు రావాలన్నారు బిజెపి చెప్పేవన్నీ అబద్ధాలు అని నోట్లు రద్దు విషయంలో సాధించినది శూన్యం అన్నారు. అసమానతలు లేని సమాజాన్ని స్థాపించడం కోసం ప్రణాళిక బద్ధంగా 30 అంశాలతో సిపిఎం ప్రజల ముందుకు వస్తోంది అన్నారు. ఈ నెల 15న విజయవాడలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశామన్నారు. మంతెన సీతారాం మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ కేంద్రంలో మోడీ ఇద్దరు ఒకటేనని వారు సాధించింది ఏమీ లేదన్నారు రాజధాని లేకపోవడం వల్ల రాష్ట్రం ఆగబడిపోయింది పోలవరం ముంపు బాధితులను ఆదుకోవాలని కోరారు జగన్ నాలుగు సార్లు రాష్ట్రంలో కరెంట్ బిల్లులు పెంచారని ఎద్దేవా చేశారు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లోకనాథ మాట్లాడుతూ విశాఖ రైల్వే జోన్ ప్రత్యేక హోదా ఇవ్వడంలో కేంద్రం అన్యాయం చేసింది అన్నారు నరసాపురం ఎంపీ నాలుగున్నర సంవత్సరాలలో ఏం సాధించారో చెప్పాలని ప్రశ్నించారు ప్రజల ఆత్మగౌరవానికి నిలబడింది ఎర్రజెండా అని చెప్పారు రాష్ట్రంలో 2.90 లక్షలు ఉద్యోగాలు ఇవ్వడంలో జగన్ విఫలమయ్యారు అన్నారు దేశంలో 18 కోట్లు ఉద్యోగాలు ఇవ్వవలసి ఉండగా దేశాన్ని కార్పొరేటర్ చేతుల్లో పెట్టి మోడీ దేశాన్ని అన్ని విధాల నష్టపరిచారు మోడీ వచ్చినప్పుడు 300 ఉన్న గ్యాస్ ఇప్పుడు 1200 అయిందని 40 రూపాయలు ఉండే కందిపప్పు ?200 అయిందని నిత్యవసర వస్తువులు అతి దారుణంగా పెరిగాయని విమర్శించారు కౌరు పెద్దిరాజు మాట్లాడుతూ నర్సాపురంలో కనీసం కంపోస్ట్ చేయాలి మురికి నీరు మంచినీరుగా సరఫరా చేస్తున్నారని వర్షం వస్తే మురుగునీరుపారుదల లేదని వశిష్ట వారిదే ఎన్నికల ప్రసన్నంగా మారిందని నరసాపురం అన్ని విధాల నష్టపోయి జీవనోపాధి లేని పట్టణంగా మారిందన్నారు పేరుపాలెం బీచ్ మృత్యువుకు కేంద్రంగా మారింది అన్నారు కొల్లాటి శ్రీనివాస్ ఏం మారాజు హరిబాబు ఏవీ నాగేశ్వరరావు వై రాంబాబు వై రాము బలరాం రాజా రామ్మోహన్ రాయ్ జల్లి రామ్మోహన్ ఎడ్ల చిట్టిబాబు పి పూర్ణ కటకం శెట్టి సత్యనారాయణ టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# జగనన్న పాలనలో అన్నదాతకు అగ్రపీఠం

- వ్యవసాయం దండగన్న చంద్రబాబుకు మాట్లాడే అర్హత లేదు
- మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ సభలో డిప్యూటీ సీఎం కొట్టు




తాడేపల్లిగూడెం, నవంబర్ 7 : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో అన్నదాత కు అవుతుంది అగ్ర పీఠం వేశారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి (దేవదాయ ధర్మాదాయ శాఖ) కొట్టు సత్యనారాయణ అన్నారు. నాడు వ్యవసాయం దండగన్న చంద్రబాబుకు నేడు వ్యవసాయ రంగం గురించి గానీ రైతు గురించి గాని మాట్లాడే కనీస అర్హత లేదని ధ్వజమెత్తారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ లో జరిగిన సభలో నూతన పాలకవర్గం చేత మంత్రి కొట్టు ప్రమాణ స్వీకారం చేయించారు. చైర్మన్ గా ముప్పిడి సంపత్ కుమార్, వైస్ చైర్మన్ గా చోడగిరి సత్యనారాయణ (చినబాబు), డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొట్టు మాట్లాడుతూ ఆనాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి కరెంట్ బిల్లులు బకాయిలు మాఫీ, ఉచిత విద్యుత్తు తో రైతులు జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. రాజశేఖర్ రెడ్డి వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్ ఇస్తానంటే చంద్రబాబు కరెంటు తీగల మీద బట్టలు ఆరేసుకోవాలని అపహాస్యం చేశారని గుర్తు చేశారు. కానీ ఆనాడు రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన ఉచిత విద్యుత్తు పథకం గత 19 ఏళ్లుగా నిరాటంకంగా కొనసాగుతూనే ఉంది అన్నారు. రాజశేఖర్ రెడ్డి ప్రజా రంజక పాలనకు తెలుగుదేశం పార్టీ తోపాటు చంద్రబాబు 10 ఏళ్లు కొనుమరుగైపోయాడని పేర్కొన్నారు. తిరిగి 2004లో మాయ మాటలు, మోసపు వాగ్దానాలు ఇచ్చి మరోసారి రాష్ట్ర ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఆ తర్వాత రుణమాఫీ హామీలు ఎగ్గొట్టి రైతులకు, డ్వాక్రా మహిళలకు తీరని ద్రోహం చేశాడని మంత్రి కొట్టు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. చంద్రబాబు మేక వన్నె పులిలాంటివాడనీ ఆయన విమర్శించారు. ఒక నాయకుడు చనిపోతే కొన్ని వందల గుండెలు ఆగిపోయిన చరిత్ర భారతదేశంలో ఎక్కడ లేదని ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాత్రమే డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చనిపోయినప్పుడు కొన్ని వందల గుండెలు ఆగిపోయాయి అన్నారు. అనంతర పరిణామాల్లో వైయస్ జగన్ మోహన్ రెడ్డిని కాంగ్రెస్ దూరం చేసుకొందని, ఆ కారణంగానే కాంగ్రెస్ దేశవ్యాప్తంగా సర్వనాశనం అయిపోయిందని మంత్రి కొట్టు గుర్తు చేశారు. తండ్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను పునికి పుచ్చుకున్న వైయస్ జగన్మోహన్ రెడ్డి సొంతంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని స్థాపించి 2019లో రాష్ట్రంలో తిరుగులేని మెజారిటీతో అధికారంలోకి రావడం జరిగిందన్నారు. జగన్ ప్రవేశపెట్టిన ఎన్నికల మేనిఫెస్టో నవరత్నాలు అమలుకు దేశ బడ్జెట్ సరిపోదని ప్రతిపక్ష తెలుగుదేశం చంద్రబాబు వ్యంగ్యంగా మాట్లాడారన్నారు. కానీ గత నాలుగున్నర ఏళ్లుగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నవరత్నాలే కాకుండా 100కు పైగా సంక్షేమ పథకాలను దిగ్విజయంగా అమలు చేస్తూ ఇంతవరకు రెండు లక్షల నలభై వేల కోట్ల రూపాయలు మొత్తాన్ని లబ్ధిదారులు ఖాతాలకు నేరుగా జమ చేయడం జరిగిందన్నారు. 2014 నుంచి 2019 వరకు అధికారాన్ని అడ్డం పెట్టుకుని ప్రజాధనాన్ని అడ్డంగా దోచేసి అనేక కుంభకోణాలలో ఆధారాలతో సహా చంద్రబాబు దొరికిపోతున్నాడని అన్నారు. అవినీతి కుంభకోణాలు చంద్రబాబు పీకకు చుట్టుకోవడం ఖాయమని మంత్రి కొట్టు ఉద్ఘాటించారు. హామీలు సమర్థవంతంగా అమలు చేస్తూ వాలంటీరు, సచివాలయం వ్యవస్థలతో పారదర్శక పాలన అందిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి భారత దేశానికి ఆదర్శ ముఖ్యమంత్రిగా నిలిచారన్నారు. దేశమంతా ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ వైపే చూస్తోందని, ఈక్కడ సీఎం జగన్ అమలు చేస్తున్న పాలన సంస్కరణలు, సంక్షేమ పథకాలను అనేక రాష్ట్రాలు అధ్యయనం చేసి అమలు చేస్తున్నాయన్నారు. సంక్షేమ పాలనతో ఇంత పెద్ద ఎత్తున ప్రజాభిమానం సంపాదించుకున్న ముఖ్యమంత్రి రాష్ట్రంలో మరెవరూ లేరన్నారు. గ్రామ గ్రామాన రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు వ్యవసాయానికి అవసరమైన అన్ని సేవలను ప్రభుత్వం అందిస్తుందన్నారు. నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులతో పాటు రైతు పండించిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వమే ఆర్ బి కే లు ద్వారా కొనుగోలు చేస్తుందన్నారు.

3వ పేజీలో

# నిడదవోలు నియోజకవర్గం లో రైతు భరోసానిధులు 9.53 కోట్లు విడుదల

నిడదవోలు నవంబర్ 7 (ప్రభాతవార్త) : తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు నియోజకవర్గం సమిశ్రగూడెం గీతా మందిరం నందు డా.వై.యస్.ఆర్ రైతు భరోసా & పియం కిసాన్ వరుసగా 5వ ఏడాది 2వ ఇన్స్టాల్మెంట్ నగదు విడుదల కార్యక్రమంలో పాల్గొన్న నిడదవోలు నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ.జి.శ్రీనివాస్ నాయుడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ.వై.యస్.జగన్మోహన్ రెడ్డి ఈ రోజు డా.వై.యస్.ఆర్ రైతు భరోసా & పియం కిసాన్ వరుసగా 5వ ఏడాది 2వ ఇన్స్టాల్మెంట్ నగదు నేరుగా రైతుల ఖాతాలో జమ చేస్తున్నారన్నారు. దీని ద్వారా నిడదవోలు నియోజకవర్గంలోని 22548 మంది రైతులకు రూ.9.53 కోట్ల రూపాయల లబ్ది చేకూరుతుందన్నారు. ప్రతి రైతు ఐదేళ్ళ గా రూ.65,500 లబ్ది డా.వై.యస్.ఆర్ రైతు భరోసా పథకం ద్వారా నగదు జమచేశామన్నారు. రైతు భరోసా ద్వారా నిడదవోలు నియోజకవర్గంలో రూ.143 కోట్లు లబ్ది చేకూరిందన్నారు. పెరవలి ఉండ్రాజవరం మండలాల్లో అరటి సాగు చేసే రైతులకు అండగా ఉండేందుకు అరటి పంటను వైయస్సాఆర్ ఉచిత పంటల భీమాలో చేర్పించి మొట్టమొదటి సారి ఇన్సూరెన్స్ వర్తింపచేశామన్నారు. యంత్ర సేవ పథకం ద్వారా రైతులకు సబ్సిడీతో వ్యవసాయ యంత్రాలను అందజేశామన్నారు. గతంలో ఎప్పుడు లేనివిదంగా నియోజకవర్గంలోని రైతులకు సుమారుగా రూ.200 కోట్ల మేర లబ్ది చేకూరిందన్నారు. ధాన్యం కొనుగోలు క్రమంలో రైతులకు అండగా ఉంటామన్నారు. ఎమ్మెల్యే గారితో నిడదవోలు



మండల ఎంపీపీ, జడ్పీటీసీ, గ్రామ సర్పంచ్, వైస్ ఎంపీపీ, ఎంపీటీసీ, నిడదవోలు పెరవలి ఉండ్రాజవరం మండలాల వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు, రైతు సలహా మండలి చైర్మన్లు, జేసియస్ మండల ఇంచార్జులు, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ నాయకులు నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# 12 మంది ఔట్సోర్సింగ్ ఉద్యోగుల నియామకం
## - ముదునూరి కృషికి కృతజ్ఞత





ప్రభాత వార్త నరసాపురం : నర్సాపురం మున్సిపాలిటీలో 12 మంది కారుణ్య నియామక పోస్టుల భర్తీకి సంబంధించి ఔట్సోర్సింగ్ లో వారిని నియమించడం జరిగిందని ఈ మేరకు ఉత్తర్వులు తేవడంలో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరు ప్రసాదరాజు చేసిన కృషి ఎనలేనిదని పారిశుధ్య కార్మిక సంఘం నాయకులు అభినందించారు .మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు ఈ సందర్భంగా కొత్తగా కొనుగోలు చేసిన రెండు ఫాగింగ్ యంత్రాలను కూడా ఆయన ప్రారంభించారు. మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ కమీషనర్ కోడూరు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా నడిపే బస్సులపై చర్యలు తప్పవు : డిటిసి శాంతి కుమారి హెచ్చరిక

ప్రభాతవార్త-ఏలూరు : ఏలూరు జిల్లా పరిధిలో నిబంధనలు విరుద్ధంగా నడిపే బస్సులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఉప రవాణా అధికారి ఎస్.శాంతకుమారి చెప్పారు. మంగళవారం ఏలూరు ఫైర్ స్టేషన్ సెంటర్ లో పాఠశాల, కళాశాల బస్సులను డిటిసి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో నిబంధనలను విరుద్ధంగా నడుపుతున్న 17 బస్సులపై కేసులు నమోదు చేసి అపరాధ రుసుము విధించారు. అదేవిధంగా జంగారెడ్డిగూడెంలో కూడా పాఠశాల బస్సులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిటిసి శాంతకుమారి మాట్లాడుతూ పాఠశాల, కళాశాలల యాజమాన్యం తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే అటువంటి బస్సులను సీజ్ చేస్తామని స్పష్టం చేశారు. రవాణా శాఖ నిబంధనల ప్రకారం ప్రతి బస్సులో ఫస్ట్ ఎయిడ్ బాక్స్ తో పాటు అత్యవసర ద్వారం కలిగి ఉండి పరిమితికి లోబడి బస్సులను పూర్తి ఫిట్నెస్ కలిగి నడపాలని ఆదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న బస్సులకు భారీగా అపరాధ రుసుములు విధించడంతో పాటు తరచుగా నిబంధనలను వ్యతిరేకించే బస్సులను సీజ్ కూడా చేస్తామని హెచ్చరించారు. మంగళవారం ఏలూరులోని ఫైర్ స్టేషన్ సెంటర్లో పాఠశాల కళాశాల బస్సులను తనిఖీ చేసి పది బస్సులపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. వీటిలో ఐదు బస్సులకు ప్రథమ చికిత్స కిట్లు లేవని గుర్తించగా, ఆరు బస్సుల్లో అత్యవసర ద్వారం లేదని గుర్తించడం జరిగిందన్నారు. అదే విధంగా డ్రైవర్లకు లైసెన్సులు లేవని, నాలుగు బస్సుల్లో పరిమితికి మించి విద్యార్థులను తరలిస్తున్నట్లు గుర్తించి రూ 24 వేల రూపాయలు అపరాధ రుసుము విధించినట్లు డిటిసి చెప్పారు. ఈ తనిఖీల్లో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ విజయరాజు, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



# రబీ కి సాగునీటి లేకుండా ప్రణాళిక సిద్ధంచేసుకోవాలి :కలెక్టర్ ప్రశాంతి





భీమవరం నవంబర్ 7 ప్రభాతవార్త :రానున్న రబీ పంట సాగులో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి అన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఇరిగేషన్, వ్యవసాయ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న రబీ సాగుకు నీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆమె స్పష్టం చేశారు. ధవళేశ్వరం నుండి వంతుల వారి విధానంలో సాగునీరు అందించడం జరుగుతుందని, భవిష్యత్ సాగునీటి అవసరాలు దృష్ట్యా వరి సాగుకు బదులుగా ఇతర ప్రత్యామ్నాయ పంటల సాగుకు రైతులను ప్రోత్సహించాలని అన్నారు. డెల్టా ప్రాంతంలో అనువైన పంటలు ఏ రకం సాగు చేస్తే రైతులకు అధిక లాభం కలుగుతుందో వాటిని గుర్తించాలన్నారు. డెల్టా ప్రాంతంలో చెరుకు, చిరుధాన్యాలు పంటల సాగుకు సాధ్య అసాధ్యాలను ఆమె సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఓ అండ్ ఏమ్, ఇతర గ్రాంట్ల నుండి పెండింగ్ లో ఉండి, యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయవలసిన పనులకు సంబంధించిన నివేదికను వెంటనే ఇవ్వాలని ఆమె ఆదేశించారు. నరసాపురం మండలం ధర్మరేవు, కాజా గేట్స్ ,శేషవతారం ప్రాజెక్ట్, మరమ్మత్తు నిర్మాణం పనులు, ఉండి మండలం బలుసుపూడి నుండి చెరుకువాడ ప్రధాన కాలువ, గొస్తనది ఛానల్, రేలంగి ఛానల్, లోసరి ప్రధాన కాలువ, గుంపాడు ప్రధాన కాలువ తదితర వాటిలో తూడు, కిక్కిస తొలగింపు, బండ్ నిర్మాణం, షట్టర్లు , స్లూయిస్ మరమ్మతు పనులు సంబంధించిన నివేదికను వెంటనే సమర్పించాలన్నారు. రబీ పంట సాగుకు నీటి ఇబ్బందులు తలెత్తకుండా డిసెంబర్ నెలలో తూడు, కిక్కిస తొలగింపు పనులు యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించి పూర్తి చేయాలన్నారు. భారత ప్రభుత్వం నిర్దేశించిన సీడ్ వేరియంట్ను మాత్రమే ప్రొక్యూర్మెంట్ కు తీసుకోవడం జరుగుతుందని, ఈ విషయాన్ని రైతులకు అవగాహన కల్పించి అదే వేరియంట్ విత్తనాలు తో పంట సాగు చేసేవిధంగారైతులను ప్రోత్సహించాలన్నారు. సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి, జిల్లా వ్యవసాయశాఖ అధికారిజెడ్.వెంకటేశ్వరరావు, ఇరిగేషన్ డి ఈ సుబ్రహ్మణ్యేశ్వర రావు, దక్షిణామూర్తి, ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులు, వ్యవసాయ శాఖ ఏడీలు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో వ్యవసాయ శాఖ పనిచేస్తుందా
## - నూజివీడు టిడిపి ఇంచార్జ్ ముద్రబోయిన

( చనుబండ), చాట్రాయి, నవంబర్ 7, ప్రభాతవార్త : రాష్ట్రంలో వ్యవసాయ శాఖ ఉందా లేక మూసేసారా అని నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం చాట్రాయి మండలం, చనుబండ గ్రామంలో భవిష్యత్తుకు గ్యారెంటి కార్యక్రమాన్ని నిర్వహించారు. గత తెదేపా ప్రభుత్వ హయాంలో ఇరిగేషన్ కోసం రూ.63 వేల కోట్లు వ్యయం చేస్తే..ప్రస్తుత ప్రభుత్వం రూ.20 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసిందన్నారు.కరవు ప్రభావిత ప్రాంతాలను గుర్తించి కరువు మండలాలను ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. సుమారు 60 శాతం వర్షపాతం లోటున్నా కేంద్రం



నుంచి నిధులు తెప్పించుకోలేని అసమర్థ ముఖ్యమంత్రి జగన్ అన్నారు. పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేల చొప్పున ఖరీఫ్ పంటకాలంలో రైతులకు ఇచ్చిన రుణాలు మాఫీ చేయాలని, ఆయా పంటలకు నష్ట పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు, మండల టిడిపి అధ్యక్షులు మరిడి చిట్టిబాబు, పుచ్చకాయల నోబుల్ రెడ్డి, గారపాటి మారేష్, పర్సా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పండే సమయంలో ఎండబెట్టింది పండిన పంటను తడిసిపెడుతోంది





చాౖట్రాయి, నవంబర్ 7, ప్రభాతవార్త : పంటకు నీరు అవసరమైన సమయంలో వర్షం పడకపోవడంతో వందలాది ఎకరాల పంట ఎండిపోయింది. ఎన్నో కష్టాలు పడి అన్నదాత పంటను పండించుకుంటే వర్షం కురిసి పండిన పంట తుడుస్తోంది. దీంతో అన్నదాతలు బోరున విలపిస్తున్నారు. తుఫాన్ ప్రభావం కారణంగా గత రెండు రోజుల నుండి వర్షాలు పడుతుండటంతో కోసిన వరి ధాన్యాన్ని భద్రపరుచుకునేందుకు అన్నదాతలు అష్ట కష్టాలు పడుతున్నారు. నోటి దగ్గరికి వచ్చిన పంట చేజారి పోతుందేమోనని ఆందోళన చెందుతూ కళ్ళల్లోనే పట్టాలు వేసి పంట తడవకుండా కాపాడుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. చాౖట్రాయి మండలంలో వరి 12,000 ఎకరాల వరకు సాగు చేయగా చాలా వరకు పంటలు ఎండిపోయాయి. మోటార్ల కింద సాగుచేసిన రైతులు పంటను పండించుకున్నారు. అంతేకాకుండా గోతుల్లో వాగుల్లో ఉన్న నీటిని వేలాది రూపాయలకు ఖర్చు చేసి ఇంజన్ల ద్వారా పంటకు రక్షించుకున్నారు. ఈ విధంగా రైతులు ఆరుగాలం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని పండించగా పంట చేతికి వచ్చింది. కోతలు మొదలవడంతో పచ్చి ధాన్యాన్ని అమ్ముకునేందుకు కూడా రైతులు సిద్ధంకాగా వరుణ దేవుడు కక్ష కట్టినట్లు వర్షం పడుతుండటంతో అన్నదాతలు విలపిస్తున్నారు. ఎండిపోయిన రైతు పెట్టుబడి కూడా రాలేదని ఏడుస్తుంటే నానా ఇబ్బందులు పడి పండించిన రైతు మరో విధంగా కన్నీరు పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది.

## ఆరోగ్యానికి ఎంతో మేలు ఆర్గానిక్ కూరగాయలు

ఉండి. నవంబర్6. ప్రభాతవార్త : ప్రజల ఆరోగ్యానికి ఆర్గానిక్ కూరగాయలు ఎంతో దోహదపడతాయని ఆర్గానిక్ ఉండి డివిజన్ క్లస్టర్ ఎం. టి. రెడ్డి రమణమ్మ అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన ఉండిలో ఆర్గానిక్ కూరగాయలు క్రయ విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. ప్రజలు ఆర్గానిక్ కూరగాయల పట్ల ఆసక్తి చూపుతున్నారు. ఈ సందర్భంగా ర వణమ్మ మాట్లాడుతూ ఇటీవల కాలంలో ఆర్గానిక్ కూరగాయల వినియోగం బాగా పెరిగింది అన్నారు. ప్రజల ఆరోగ్యానికి ఆర్గానిక్ కూరగాయలు ఎంతో దోహదపడుతున్నాయని వెల్లడించారు. కూరగాయలు రోగ నిరోధక శక్తిని పెంచడమే కాకుండా శరీరంలో ఉన్న ఎన్నో రుగ్మతలకు దివ్య ఔషధంగా పనిచేస్తున్నయని తెలిపారు. మాంసాహారం కంటే శాఖాహారంలో నే ఎక్కువ పోషకాలు ఉన్నాయన్న విషయాన్ని ప్రజలు గ్రహించారన్నారు. ఆర్గానిక్ ఆహారం ప్రజలను ఉత్తేజ పరుస్తుందటంలో ఎటువంటి సందేహం లేదని తెలిపారు. మండల ఇన్చార్జ్ దుర్గా మాట్లాడుతూ ఆర్గానిక్ కూరగాయల లో పోషకాలతో పాటు నాణ్యత ప్రమాణాలను కూడా పాటిస్తున్నామన్నారు. ఆర్గానిక్ కూరగాయలు క్రయ విక్రయాలలో ప్రజల ఆదరణ రోజురోజుకు పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ సి ఆర్ పి అంగర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అంతర్ జిల్లాల కబాడీ పోటీలో విజేతగా నిలిచిన తూర్పు, శ్రీకాకుళం జిల్లా జట్లు



నిడదవోలు నవంబర్ 7 (ప్రభాత వార్త): తూర్పుగోదావరి జిల్లా నిడదవోలులో స్థానిక సెయింట్ అంబ్రోస్ హై స్కూల్ గ్రౌండ్ నందు గత మూడు రోజులుగా జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 67వ రాష్ట్రస్థాయి అండర్ 19 అంతర్ జిల్లాల బాల బాలికల కబాడీ పోటీలలో తూర్పుగోదావరి జిల్లా బాలుర జట్టు, శ్రీకాకుళం జిల్లా బాలికల జట్టు, విజేతలుగా నిలిచినట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ముగింపు సభలో ముఖ్య అతిథులుగా పెనుమత్స చందు, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, నీలం నాగేంద్రప్రసాద్, డాక్టర్ వినోద్ పరిమి, రంగా వెంకటేశ్వరరావు, బయ్యే చిరంజీవి, పాల్గొని విజేతకు జ్ఞాపికలు సర్టిఫికెట్లను అందజేశారు. బాలికల విజేతలకు రంగా వెంకటేశ్వరరావు గ్యాస్ స్టవ్ లను బహూకరించారు. అనంతరం కర్ణాటకలో జరగనున్న అండర్ 19 జాతీయ స్థాయి బాల బాలికల కబడ్డీ పోటీలలో పాల్గొని ఆంధ్రప్రదేశ్ బాల, బాలికల జట్లు ఎంపికైన క్రీడాకారులు పాల్గొంటారని పశ్చిమగోదావరి జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి కే జయరాజు తెలిపారు. మూడు రోజులపాటు జరిగిన కబాడీ పోటీలను వివిధ జిల్లాల జట్లు తలపడి ఉత్సాహంగా ఈ పోటీల్లో పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో టాలీ విత్ జీఎస్టీ



**జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త :** జంగారెడ్డిగూడెం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం కామర్స్ విభాగం ఆధ్వర్యంలో టాలీ విత్ జీఎస్టీ సర్టిఫికెట్ కోర్సును ప్రారంభించారు. ఈ సంరసద్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.ప్రసాద్‌బాబు మాట్లాడుతూ కళాశాలలో మొత్తం 40 శాతం విద్యార్థులు కామర్స్ విద్యార్థులే అని వారికి ఎంత గానో ఉపయోగపడే టాలీ విత్ జీఎస్టీ సర్టిఫికెట్ కోర్సును కళాశాలలోనే నేర్పించడం మంచిదన్నారు. ఈ సర్టిఫికెట్ కోర్సు బయట నేర్చుకోవాలంటే చాలా ఖర్చవుతుందన్నారు. ఇక్కడున్న కామర్స్ విద్యార్థులందరూ దీన్ని సద్వినియోగం చేసుకుంటే భవిష్యత్‌లో దీనిపై ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయన్నారు. వైస్ ప్రిన్సిపల్ బి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇటీవల కాలంలో గ్రీన్ అకౌంట్స్ అనేది వెలుగులోకి వచ్చిందని, ఒక రూపాయి ఆదాయం సంపాదించడానికి ఎన్ని రూపాయలు ఖర్చు చేయవలసి వస్తుందనే దానిపై అకౌంట్స్ నిర్వహిస్తున్నారని, ప్రతీ డిపార్ట్‌మెంట్‌లోనూ అకౌంట్స్ విభాగం ఒకటి ఉంటుందన్నారు. ఈ విధంగా కొన్ని అకౌంటింగ్ కోర్సులు కళాశాల నుంచి ప్రారంభిస్తే విద్యార్థుల భవిష్యత్ బాగుంటుందన్నారు. కామర్స్ విభాగం నుంచి సీహెచ్ రమాదేవి మాట్లాడుతూ ఇటీవల కాలంలో జీఎస్టీ ఎంతో ప్రాచుర్యంలో ఉందనే అంశం గురించి, జీఎస్టీతో కలిపి అకౌంట్స్ వేయడం వల్ల కలిగే ప్రయోజనాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఔఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.మధు, రసాయన, కామర్స్ విభాగాల నుంచి యు.వెంకటాచార్యులు, కేవీవీ.శిరీష, కామర్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం అందించాలి



**జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త :** వర్షాలు లేక పంట సాగులో నష్టపోయిన రైతులు, కౌలు రైతులకు ప్రభుత్వం ఎకరానికి రూ. 25వేల నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టిన ౹్రజారక్షణ భేరి బస్సు యాత్ర జంగారెడ్డిగూడెం పట్టణానికి చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక సీపీఎం మండల కార్యదర్శి జీవరత్నం అధ్యక్షతన బస్టాండ్ వద్ద బహిరంగ సభ జరిగింది. సభలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజాకార్మిక సమస్యల పరిష్కారం కోసం అసమానతలు లేని అభివృద్ధిఖి సీపీఎం ఆధ్వర్యంలో ప్రజారక్షణ భేరి బస్సు యాత్ర జరుగుతుందన్నారు. పోలవరం నిర్వాసితులను తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ల్యాండ్ సీలింగ్, ఎర్ర కాలువ రిజర్వాయర్ మిగులు భూముల ఉ 15వేల ఎకరాలను పేదలకు పంపిణీ చేయాలన్నారు. ఎల్‌టీఆర్ భూమలును గిరిజనులకు పంచాలన్నారు. సభలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వి.వెంకటేశ్వర్లు, కే.సురేందర్, రాష్ట్ర కమిటి సభ్యులు డి.సుబ్బారావు, ఎ.అశోక్, జిల్లా కార్యదర్శి ఎ.రవి, సభ్యులు టి.నాగమణి, ఆర్.లింగరాజు, టి.రామకృష్ణ, పి.సూర్యారావు, ఎస్‌కే.సుభాషిణి, జె.సూర్యచంద్రం, సూర్యకిరణ్, ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు. పట్టణంలో భారీ ప్రదర్శన జరిగింది. పలువురు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాలు అందజేశారు.

## ఉద్యోగ అవకాశాల కల్పనలో ప్రభుత్వం విఫలం: ధర్మరాజు



గణపవరం ప్రభాతవార్త నవంబర్ 7: ఉద్యోగ అవకాశాల కల్పనలో ప్రభుత్వం విఫలమైందని,అబద్ధహామిలతో యువతని మోసం చేశారు అని పత్సమట్ల ధర్మరాజు పేర్కొన్నారు. జనంలోకి జనసేన కార్యక్రమంలో భాగంగా మంగళవారం గణపవరం మండలం జల్లికొమ్మర గ్రామంలో పత్సపట్ల ధర్మరాజు రెండవ రోజు పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి జనసేన పార్టీ సిద్ధాంతాలను, ఆశయాలను ప్రజలకు వివరించారు. స్థానికంగా ప్రజలు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఏట జాబ్ క్యాలెండర్ ఇస్తామంటూ నిరుద్యోగులను మోసం చేశారని మండిపడ్డారు. రాష్ట్రంలో కొత్త కంపెనీలు తీసుకురాకపోగ, ఉన్న కంపెనీలను వేరే రాష్ట్రాలకు వెళ్లిపోయేలా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో చదువుకున్న యువతకు ఉద్యోగాలు లేక పక్క రాష్ట్రాలకు వలస వెళ్తున్నారని తెలియజేశారు. గ్రామంలో పెద్దలు,యువత,మహిళలు ధర్మరాజుకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు మద్దాల మహంకాళి, చిన్నం ఆనంద్,చిన్నం సంజు,మద్దాల సురేష్, జక్కంపూడి నాగు, పవన్, రాజు, సాయి పవన్, చంద్రయ్య, రామారావు,తోట శ్రీను,తానేటి జోగేశ్వరావు,అవుల సూర్య చంద్ర,కొత్తపల్లి చంటి, కొండవీటి వీర భద్రరావు, కోటి, బాలు, నాయుడు ప్రభాకర్, కుంకట్ల రామాంజనేయులు,వెజ్జు బాబు నాయుడు, వెజ్జు సూరిబాబు, ఇల్లిందల సురేష్,నియోజవర్గ జనసేన నాయకులు, గ్రామ జనసైనికులు,తదితరులు పాల్గొన్నారు.

# అసమానతలు లేని అభివృద్ధి కావాలి

అత్తిలి – నవంబర్ 7( ప్రభాత వార్త ):అసమానతలు లేని అభివృద్ధి కోసం జరుగుతున్న ప్రజారక్షణ బేరి సభను విజయవంతం చేయాలని వేల్పూరు సిపిఎం గ్రామ కార్యదర్శి బళ్ళ చిన వీరభద్రరావు పిలుపునిచ్చారు. సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక సాలిపేటలో సిపిఎం రూపొందించిన ప్రజా ప్రణాళిక కర్ర పత్రాలను పంపిణీ చేస్తూ బహిరంగ సభ ప్రాధాన్యతను ప్రజలకు వివరించినారు. ఈ సందర్భంగా వీరభద్రరావు మాట్లాడుతూ దేశ ప్రజలు అనేక త్యాగాలతో సాధించుకున్న హక్కులు చట్టాలను నేడు మోడీ ప్రభుత్వం దుర్మార్గంగా కాలరాస్తుందని వీరభద్రరావు విమర్శించారు. పోరాడి సాధించుకున్న చట్టాలు. హక్కులను కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కాలరాస్తుందని వీరభద్రరావు విమర్శించారు. దేశ ప్రజలకు కార్మిక వర్గానికి ద్రోహం చేస్తున్న మతోన్మాద బిజెపిని ఓడించాలని బిజెపి కి కొమ్ము కాసే అధికార ప్రతిపక్ష పార్టీలను వ్యతిరేకించి నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతున్న సిపిఎం ను బలపరచాలని ఆయన కోరారు ఈ నేపథ్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను ఎండగట్టేందుకు విజయవాడలో జరుగుతున్న మహా ప్రదర్శన భారీ బహిరంగ సభలో కార్మికులు ,ఉద్యోగులు,ప్రజలు అధిక సంఖ్యలో సభను విజయవంతం చేయవలసిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తాడిశెట్టి రామాంజనేయులు, తిప్పా వెంకటేశ్వరరావు, నక్కవెంకన్న, తాడిశెట్టి రమణ, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## పాలిస్తానపై ఇజ్రాయిల్ దాడులు ఆపాలి



చింతలపూడి ప్రభాకర్ నవంబర్ 7..... పాలిస్త న పై ఇశ్రాయేలు దాడులు ఆపాలని సిపిఐ సీనియర్ నాయకులు మామిళ్ళపల్లి వసంతరావు పిలుపునిచ్చారు ఈరోజు సిపిఐ మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ఫైర్ స్టేషన్ సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించారు ఈ సందర్భంగా వసంతరావు మాట్లాడుతూ పాలిస్తే నాపై ఇజ్రాయిల్ దాడులు సరికాదని ఐక్యరాజ్యసమితిలో పాల్గొన్న అనేక దేశాలు పాలిస్తే నాకు మద్దతు తెలియపోయాయని ఐక్యరాజ్యసమితిలో పాలిస్తే నాపై ఇజ్రాయిల్ దాడులు ఆపాలని సమస్యను చర్చల ద్వారా పరిష్కరించాలని తీర్మానం చేశారని దీనిని అమలు చేయాలని పాలస్తీనా స్వతంత్రాన్ని గుర్తించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు ఈ ప్రదర్శనలో సిపిఐ ఎంఎల్ రెడ్ స్టార్ జిల్లా నాయకులు డి రంగనాథ్ సిపిఐ మండల కార్యదర్శి కంచర్ల గురవయ్య సహాయ కార్యదర్శి తొర్లపాటి బాబు పట్టణ కార్యదర్శి ఎస్కే జానీ మండల కమిటీ సభ్యులు జంగా రామచంద్రారెడ్డి దంతా కృష్ణ బోడ వజ్రం గంధం అంజమ్మ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి చేపలి శ్రీనివాసరావు ఎస్కే మస్తాన్ ఎస్.కె కాలేశా రైతు సంఘం నాయకులు తాడిగడప మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వాసుపత్రిలో న్యాయ విజ్ఞాన సదస్సు



**జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త :** జంగారెడ్డిగూడెం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో శిశు రక్షణ దినోత్సవం సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అచ్యుత శ్రీనివాసరావు మాట్లాడుతూ అప్పుడే పుట్టిన శిశువులు ఆరోగ్యంగా సురక్షితంగా ఉంఆడలని, ప్రతీ తల్లి, కుటుంబంలోని ప్రతీ ఒక్కరూ కోరుకుంటారన్నారు. తల్లిదండ్రులకు నవజాత శిశువులను రక్షించుకోవాలని అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా నవజాత శిశు మరణాల రేటు తగ్గించడానికి, శిశువులో రోగ నిరోధక శక్తిని పెంచడానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలో అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమ ముఖ్యోద్దేశ్యమన్నారు. బార్ అసోసియేషన్ కార్యదర్శి ఏవీవీ.భువనేశ్వరి, డాక్టర్ శోభారాణి, డాక్టర్ రాంబాబు, నర్సింగ్ సూపరింటెండెంట్ వి.సామ్రాజ్యం, బార్ సభ్యులు ఎం.క్రాంతికుమార్, బల్లే సాయికుమారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజారక్షణ భేరి బహిరంగ సభను జయప్రదం చేయండి



నిడమర్రు, నవంబరు 7, ప్రభాతవార్త : విజయవాడలో ఈ నెల 15వ తేదిన నిర్వహించ తలపెట్టిన ప్రజారక్షణ భేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఎం మండల కన్వీనర్ నారపల్లి రమణారావు పిలుపునిచ్చారు. మంగళవారం సాయంత్రం మండల కేంద్రమైన నిడమర్రు ప్రజాసంఘాల కార్యాలయంలో బహిరంగ సభ గోడ పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమణారావు మాట్లాడుతూ ఈ నెల 9, 10వ తేదిల్లో నిడమర్రు మండలంలో జీపు ప్రజారక్షణ భేరి ప్రచార యాత్ర నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గవర సత్యనారాయణ, వెలగలేటి మోహన్, లావేటి సోంబాబు, కానూరు రాజు, కమిలి నాని తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న పాలనలో అన్నదాతకు అగ్రపీఠం

**ఒకటి తరువాయి**

వ్యవసాయాన్ని పండగ చేసిన ఘనత సీఎం జగన్ కే దక్కుతుందన్నారు. ఒక్క మన తాడేపల్లిగూడెం నియోజకవర్గంలోనే 67,312 మంది రైతులకు 210 కోట్ల 50 లక్షల రూపాయలు ఇచ్చి అన్ని విధాల ప్రభుత్వం ఆదుకుందన్నారు. ధాన్యం కొనుగోలు తో పాటు పంటల భీమా, సున్నా వడ్డీ, ఇన్ పుట్ సబ్సిడీ, వ్యవసాయ యాంత్రీకరణ వంటి పథకాల ద్వారా అన్నదాతకు జగనన్న ప్రభుత్వం అండగా నిలుస్తుంది అన్నారు. వ్యవసాయం దండగన్న చంద్రబాబుకు, వ్యవసాయం అంటే ఏమిటో తెలియని పవన్ కళ్యాణ్ కు రైతుల గురించి గానీ, వ్యవసాయ రంగం గురించి గానీ మాట్లాడే కనీస అర్హత లేదని మంత్రి కొట్టు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కాపు ద్రోహిగా ముద్రపడిన చంద్రబాబుకు కాపు సామాజిక వర్గం ఓటు వేయదనే గ్రహించి పవన్ కళ్యాణ్ ద్వారా కాపులు ఓట్లు కోసం చంద్రబాబు పవన్ కళ్యాణ్ ను ఒక పావుల వాడుకుంటున్నాడని వివరించారు. తెలంగాణలో కాంగ్రెస్ కోసం పని చేస్తున్న తెలుగుదేశం, బిజెపితో పొత్తు పెట్టుకున్న జనసేన ఇక్కడకు వచ్చి ఉమ్మడి మేనిఫెస్టో జనాన్ని ఏం ఉద్ధరిస్తాయని ఆయన ప్రశ్నించారు. అక్కడ బద్ధ శత్రువులైన ఆ రెండు పార్టీలతో వీరు వేరువేరుగా అంట కాగుతూ ఈ ఇద్దరు ఇక్కడ మన రాష్ట్రంలో కలిసి రాజకీయాలు చేయడం ఈ రెండు పార్టీల దగుల్బాజీ తనానికి నిదర్శనమని మంత్రి కొట్టు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. చిత్తశుద్ధి లేని, ప్రజల విశ్వసనీయత కోల్పోయిన ప్రతిపక్ష పార్టీల మాటలు నమ్మవద్దని, మనకోసం నిబద్ధతతో పనిచేస్తున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ కోరారు. ఇంకా ఈ సభలో టౌన్ వైకాపా ప్రెసిడెంట్ గుండుబోగుల నాగు, జడ్పిటిసి ముత్యాల ఆంజనేయులు తదితరులు మాట్లాడారు. ఈ సభలో యూత్ లీడర్ కొట్టు విశాల్, సిజిఎఫ్ కమిటీ మెంబర్ కర్రి భాస్కరరావు, వన్ టౌన్ సచివాలయాల కన్వీనర్ కొలుకులూరి ధర్మరాజు, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కైగాల శ్రీనివాసరావు, తాడేపల్లిగూడెం పెంటపాడు మండలాల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ లు ముప్పిడి వెంకట్రామిరెడ్డి (పెద్దబ్బు), కట్టుబోయిన కృష్ణ ప్రసాద్, మండల పార్టీ ప్రెసిడెంట్ వెలిశెట్టి నరేంద్ర కుమార్, పెంటపాడు జడ్పిటిసి ఉప్పులూరి వరలక్ష్మి, ఎంపీపీ దాసరి హైమావతి, పెంటపాడు మండలం పార్టీ గౌరవ అధ్యక్షులు గుండుమోగుల సాంబయ్య, మహిళా ప్రెసిడెంట్లు నూనె రాధ, బోనం విజయనిర్మల, సొసైటీ చైర్మన్లు జద్దు హరిబాబు, గుమ్మల్ల తాతారావు, జగన్నాధపురం గ్రామ సర్పంచ్ ఉండ్రాజవరపు చంద్రిక, మారంపల్లి ఉపసర్పంచ్ సరిపల్లి చిట్టిబాబు, ఏడీఏ మురళీకృష్ణ, మార్కెట్ కమిటీ సెక్రటరీ ఎం.ఎన్.వి. ప్రభాకర్ రావు, ఇంకా వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, సొసైటీలు ప్రెసిడెంట్లు, డైరెక్టర్లు, దేవస్థానాలు పాలకవర్గాల సభ్యులు, కార్పొరేషన్ డైరెక్టర్లు, పలువురు రైతులు పాల్గొన్నారు.

**అట్టహాసంగా గూడెం మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం**

చైర్మన్ సంపత్, వైస్ చైర్మన్ చినబాబు, డైరెక్టర్ల చేత ప్రమాణం చేయించిన డిప్యూటీ సీఎం కొట్టు తాడేపల్లిగూడెం, నవంబర్ 7: తాడేపల్లిగూడెం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం మహోత్సవం మంగళవారం ఎంతో అట్టహాసంగా, అంగరంగ వైభవంగా జరిగింది. మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి (దేవదాయ ధర్మాదాయ శాఖ) కొట్టు సత్యనారాయణ ఏఎంసీ నూతన పాలకవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. చైర్మన్ గా ముప్పిడి సంపత్ కుమార్, వైస్ చైర్మన్ గా చోడగిరి సత్యనారాయణ (చినబాబు), డైరెక్టర్లుగా సలుమూరి సూర్య ప్రకాష్, జాలపర్తి నాగేశ్వరరావు, మద్దుకూరి సుబ్బలక్ష్మి, కండెల్లి వెంకటలక్ష్మి, నీలపాల విజయలక్ష్మి, గోపి కనకదుర్గ, గార్లపాటి వీరకుమార్, షేక్ వలి భాష, చినమర్తి వెంకటలక్ష్మి, సబితి లక్ష్మి చంద్ర, నున్న శ్రీ నాగలక్ష్మి, దెందుకూరి వెంకట సూర్యనారాయణ రాజు, కర్రి వరహాల రెడ్డి, ముదునూరు సొసైటీ ప్రెసిడెంట్ బూరాడ శ్రీనివాస్ లు పదవి బాధ్యతలు స్వీకరిస్తూ ప్రమాణం చేశారు. దీనికి ముందు పలువురు డైరెక్టర్లు వారి వారి గ్రామాల నుంచి భారీ ఊరేగింపుగా సభస్థలికి తరలివచ్చారు. డీజే సౌండ్లు, బాణసంచా కాల్పులు, పూల వర్షంతో ఎంతో అట్టహాసంగా ఊరేగింపులు కొనసాగాయి. ప్రమాణ స్వీకారం సందర్భంగా చైర్మన్ సంపత్, వైస్ చైర్మన్ చినబాబు, డైరెక్టర్లను అనేకమంది పూలమాలలతో సత్కరించి, శాలువాలతో సన్మానించారు. కార్యక్రమం ఆద్యంతం ఎంతో కోలాహలంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని పలువురు ప్రజా ప్రతినిధులు, నామినేటెడ్ పదవులు పొందిన వారు, వైకాపా నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దాడి చేసిన యువకులు అరెస్ట్

ఉండ్రాజవరం, నవంబర్ 7, ప్రభాతవార్త : ఉండ్రాజవరం మండలం పాలంగి వినాయకుని గుడి వద్ద అన్న సమారాధన కార్యక్రమం లో మంగళవారం అకారణంగా దాడికి పాల్పడిన యువకులను అరెస్టు చేసినట్లు ఎస్ఐ కె. రామారావు తెలిపారు. భోజనాలు వడ్డిస్తున్న వారిపై తణుకు పట్టణం టి .వేమవరానికి చెందిన కొందరు యువకులు అకారణంగా ఘర్షణ పడి పాలంగికి చెందిన మేడూరి మధు కుమార్, మంకు దుర్గారావు, దొడ్డా సూర్యనారాయణ లపై దాడి చేశారు. దాడికి పాల్పిడిన నిందుతులను అరెస్టు చేసి, రిమాండ్ నిమిత్తం తణుకు కోర్టు ముందు హాజరు పరిచినట్లు ఎస్సై తెలిపారు . యువత అసాంఘిక చర్యలకు పాల్పడిన, చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేసిన, కఠిన చర్యలు తప్పవన్నారు. అవసరమైతే వారిపై రౌడీషీట్లు తెరుస్తామని ఎస్ఐ హెచ్చరించారు.

## టిప్పర్ లారీ డ్రైవర్ కు గాయాలు.

అత్తిలి – నవంబర్ 7( ప్రభాత వార్త ):తణుకు పట్టణ పరిధిలోని జాతీయ రహదారిపై రహదారి నిర్వహణ పనులు చేస్తున్న వాహనాన్ని టిప్పర్ లారీ ఢీకొట్టడంతో ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో టిప్పర్ లారీ డ్రైవర్ కు తీవ్ర గాయాలయ్యాయి. రావులపాలెం వైపు నుంచి వస్తున్న టిప్పర్ లారీ హైవే నిర్వహణ వాహనాన్ని ఢీకొట్టడంతో వాహనం డివైడర్ పైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో టిప్పర్ లారీ ముందు భాగం నుజ్జయింది. తీవ్రంగా గాయపడిన డ్రైవర్ను చికిత్స నిమిత్తం తణుకులోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.

## పాఠశాల వద్ద పరిశుభ్రత కార్యక్రమం




నిడమర్రు, నవంబరు 7, ప్రభాతవార్త : మండల కేంద్రమైన నిడమర్రు నెంబర్.1 పాఠశాల సమీపంలో గ్రామస్తులు వేసిన చెత్తను పంచాయతీ అధికారులు జేసీబీ సాయంతో తొలగించారు. గ్రామంలో శానిటేషన్ లేకపోవడం, గ్రామస్తులు పాఠశాల వద్ద చెత్త వేయడం వద్ద దుర్వాసన వెదజల్లుతుందని సర్పంచ్ ఉమామహేశ్వరరావు తెలిపారు. దీంతో తల్లిదండ్రులు తమ పిల్లల్ని పాఠశాలకు పంపించేందుకు ఇష్టపడటం లేదన్నారు. సోమవారం చెత్తను తొలగించినట్లు తెలిపారు. ఎమ్పీటీసీ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి నరసింహస్వామి పాల్గొన్నారు.

## వ్యవసాయ పండుగను తీసుకొచ్చిన సీఎం



**జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త :** నాడు తెలుగుదేశం ప్రభుత్వంలో వ్యవసాయం దండగ అనే పరిస్థితి నుంచి నేడు వైఎస్సార్ ప్రభుత్వంలో వ్యావసయం పండుగ అనే పరిస్థితికి తీసుకొచ్చిన ఘనత సీఎం జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. బుట్టాయగూడెం మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన రైతు భరోసా చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ రైతే దేశానికి వెన్నుముక అని, రాష్ట్ర వ్యాప్తంగా సీఎం జగన్మోహన్‌రెడ్డి రైతులకు పెద్ద పీట వేశారని, పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించామన్నారు. ఎంపీపీ కారం శాంతిరమణ, పోలవరం ఏఎంసీ చైర్‌పర్సన్ శాంతికుమారి, జెడ్పీటీసీ మొడియం రామతులసీ, మండల పార్టీ కన్వీనర్ అల్లూరి రత్నాజీ, వైస్ ఎంపీపీలు గగులోతు మోహనరావు, కుక్కల వరలక్ష్మి, సర్పంచ్ తెల్లం వెంకాయమ్మ, సొసైటీ ప్రెసిడెంట్ ఆరేటి సత్యనారాయణ, కోకన్వీనర్ సోదెం సుధాకర్, కోఆప్షన్ ఎమ్పీటీసీ షేక్ బాజీ, సచివాలయాల మండల కన్వీనర్ తెల్లం సింహాచలం, పలువురు సర్పంచ్‌లు,ఎమ్పీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రంగనాథరాజుకు కృతజ్ఞతలు



పెనుమంట్ర, నవంబర్–07, ప్రభాతవార్త: పెనుమంట్ర మండలం సోమరాజు ఇల్లింద్రపర్రు గౌడ బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణ నిమిత్తం ఆచంట శాసనసభ్యులు చెరుకువాడ శ్రీ రంగనాథరాజు రూ. 5.00 లక్షల మంజూరు చేశారు. అయితే గతంలో రూ. 20 లక్షలు మంజూరు కాగా (నిర్మాణ దశలో ఉంది) పెండింగ్ పనులు నిమిత్తం సంఘ పెద్దలు శ్రీరంగనాథ రాజును అదనంగా ఐదు లక్షలు కావాలని కోరగా ఆయన మంజూరు చేశారు. ఇందుకు తూర్పు పాలెం క్యాంప్ కార్యాలయంలో శ్రీ రంగనాథరాజుని గౌడ బిసి సంఘ పెద్దలు మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వనం సూర్యనారాయణ, మారిశెట్టి శ్రీను, ముప్పిడి ఏసు, మాన్యం మాణిక్యాలు, మారిశెట్టి పెద్ద శీను, మాన్యం రామకృష్ణ, దాసరి శీను, కావలి శీను, మోద శీను పాల్గొన్నారు.

# సిపిఎం ప్రజారక్షణ బేరి బస్సు యాత్ర

నరసాపురం నవంబర్ 7 ప్రభాతవార్త : మంగళవారంవీవర్స్ యునైటెడ్ ఫ్రంట్ కమిటీహా ఆధ్వర్యంలోహాహా సిపిఎంహా ప్రజారక్షణ బేరి బస్సు యాత్రలు భాగంగా నర్సాపురం బస్టాండ్ సెంటర్లోహా సిపిఎంరాష్ట్ర బృందం నాయకులకు చేనేత కార్మికుల సమస్యలుహా పరిష్కరించాలని వినతి పత్రం అందజేసిన వీవర్స్‌హా ఈ సందర్భంగాహా వీవర్స్ యూనిటెడ్ ఫ్రంట్ జిల్లా కన్వీనర్ కనకం వరప్రసాద్,పట్టణకార్యదర్శి ఒగ్గుసత్యనారయణ మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన జాతీయ ఉద్యమంలోచారిత్రకపాత్ర నిర్వహించిన మానవ సమాజానికి నాగరికతను అందించిన చేనేత వృత్తినేడుహా కష్టాల కడలిలో చిక్కుకొని విలవిల్లాడుతోందిఅని ఉద్యమం ద్వారా సాధించుకున్న చేనేతకు 11 రకాల వస్త్రాల రిజర్వేషన్ చట్టాన్ని సక్రమంగాహా అమలు జరవకుండా ఉల్లంఘించినవారిపైనహా చర్యలుతీసుకోకుండా చేనేత కార్మికులను ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయని నేతన్న నేస్తం పథకాన్ని ప్రతి చేనేత కార్మికుడికి (పెద్ద చేనేత కార్మికులకి, ఉపవృత్తుల కార్మికులకి) వర్తింప చెయ్యాలని చేనేతపైన జి.ఎస్.టి.ని పూర్తిగా రద్దు చెయ్యాలి కేంద్ర ప్రభుత్వం 2023–24 వార్షిక బడ్జెట్ రు. 45,03,097 (నలభై ఐదు లక్షల 3 వేల 97) కోట్ల బడ్జెట్ లో చేనేతకు రు. 200 కోట్లు మాత్రమే కేటాయించారు. 25 వేల కోట్లు కేటాయించాలిఅనిఅన్నారుఈ కార్యక్రమంలో,వీవర్స్ యునైటెడ్ ఫ్రంట్‌హా నాయకులు ,దేశెట్టిహా సత్యనారాయణ, సమతంబులోడు,వాసారవినాథ్ ,సమతం మలికార్జునరావు, ఊటుకురిదుర్గాప్రసాదు,బళ్ళరమేష్, అకురాతు భీమేశ్వరరావు,నీలి సాయిబాబు తదితరులుపాల్లున్నారు

## ఈ వి ఎం ల చెకింగ్ పూర్తిచేయాలి :కలెక్టర్ ప్రశాంతి




భీమవరం నవంబర్ 7 ప్రభాతవార్త :ఈవీఎంలు, వివి ప్యాట్స్ ల ఫస్ట్ లెవెల్ చెకింగ్ కార్యక్రమాన్ని ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి అన్నారు.భీమవరం సి.డబ్ల్యూ.సి గోడౌన్లో లో ఏర్పాటుచేసిన ఈవీఎం గోడౌన్ ను మంగళవారం జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ రామ్ సుందర్ రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నియమ నిబంధనల ప్రకారం గడువులోపు సజావుగా ఫస్ట్ లెవెల్ చెకింగ్ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించారు. చెకింగ్ లో గుర్తించి పనిచేయని ఈవీఎంలను బెంగళూరుకు పంపించాలన్నారు. పోలీస్ చెక్ పాయింట్, రిజిస్టర్, సీసీ కెమెరాలు పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంలో జిల్లా జాయింట్ కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి, ఫస్ట్ లెవెల్ చెకింగ్ సూపర్వైజర్ మరియు జిల్లా రెవిన్యూ అధికారి కె. కృష్ణవేణి, డియల్డివో, ఇంచార్చి జిల్లా సహకార శాఖ అధికారి కెసిహెచ్ అప్పారావు, ఎన్నికల విభాగం సూపరింటిండెంట్ లక్కు నరసింహారావు, డిప్యూటీ తహశీల్దారు యం .సన్యాసిరావు, తదితరులు పాల్గొన్నారు.

## పది విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పై అవగాహన




పెనుమంట్ర, నవంబర్-07, ప్రభాతవార్త: మానవత స్వచ్ఛంద సేవా సంస్థ పెనుమంట్ర శాఖ ఆధ్వర్యంలో మార్టేరు లోని విద్యార్థి స్కూల్ మరియు శ్రీ వేణుగోపాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పై అవగాహన కల్పించడం జరిగింది. మానవతా కెరీర్ గైడెన్స్ జిల్లా కమిటీ చైర్మన్ కోడూరి రాధా పుష్పవతి విద్యార్థినీ విద్యార్థులకు పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచే విధంగా మెలకువలు నేర్పించారు. 9వ తరగతిలో గత సంవత్సరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఈ సంవత్సరం పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు 9 మందికి మెడల్స్ సర్టిఫికెట్స్ మెమెంటో అందించి ప్రోత్సహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మానవత పెనుమంట మండల అధ్యక్షులు బాణాల శ్రీనివాసరావు, పెనుమంట్ర మండల మానవత చైర్మన్ చిర్ల సూర్యనారాయణ రెడ్డి, పూర్వ అధ్యక్షులు కదలి సుబ్రమణ్యం, మానవతా ఆత్మీయ సహకార కమిటీ చైర్మన్ చిర్ల శ్రీనివాసరెడ్డి, జిల్లా మానవతా కార్యదర్శి కొత్త సత్యనారాయణమూర్తి, విద్యార్థి స్కూల్ కరస్పాండెంట్ పడాల వెంకటరెడ్డి, వేణుగోపాల జిల్లా పరిషత్ హెడ్మాస్టర్ చిర్ల చిన్న సూర్యనారాయణ రెడ్డి, మానవతా వైస్ ప్రెసిడెంట్ కర్రి కృష్ణారెడ్డి మానవతా సభ్యురాలు కే పద్మావతి మరియు ఉపాధ్యాయులు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## గృహ నిర్మాణ లబ్ధిదారులకు ఉచిత రవాణా సదుపాయం.....

### రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



భీమవరం నవంబర్ 7 ప్రభాతవార్త : విస్సా కోడేరు జగనన్న లేఅవుట్ కాలనీలో వేగవంతంగా గృహ నిర్మాణాలు జరుగుతున్నాయని, 3 వేల 800 మంది లబ్ధిదారులకు గాను ఇప్పటికే రెండు వేల గృహాలు నిర్మాణంలో ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. విస్సాకోడేరు జగనన్న లేఔట్ కాలనీలో లబ్ధిదారుల కోరిక మేరకు గృహ నిర్మాణాలు చేపట్టిన తారకరామా కన్స్ట్రక్షన్స్ కంపెనీ లబ్ధిదారులకు ఉచిత రవాణా సదుపాయాన్ని ఏర్పాటు చేస్తూ వాహనాన్ని సిద్ధం చేసింది. ఈ వాహనాన్ని మంగళవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ లే అవుట్ కాలనీలో గృహాలు నిర్మించుకుంటున్న లబ్ధిదారులు తమ ఇంటి నిర్మాణ నాణ్యతను తెలుసుకోవడానికి, ఇంటి పనులు ఎక్కడ వరకు వచ్చాయి అనేదానిపై చూడటానికి గాను లబ్ధిదారులు ఈ లేఔట్ కాలనీకి వెళ్లడానికి చార్జీలు పరంగా ఇబ్బందులు పడుతున్నారని, అందుకే ఉచిత రవాణా సదుపాయాన్ని ఈ తారకరామా కనెక్షన్ కంపెనీ చైర్మన్ పళ్ళ ఏసుబాబు ఏర్పాటు చేశారని, ఈ సందర్భంగా ఆయనను అభినందిస్తున్నట్లు తెలిపారు. ఈ కాలనీలో 3 వేల 800 మంది లబ్ధిదారులకు ఇళ్ళ స్థలాలను పంపిణీ చేసి పట్టాలు కూడా ఇవ్వడం జరిగిందని అన్నారు. అంతేకాకుండా ఇంటి నిర్మాణాలకు ప్రభుత్వం ద్వారా ఉచితంగా లక్ష 80 వేల నిధులను అందించడంతో పాటుగా బ్యాంకుల ద్వారా కూడా రుణాలు ఇప్పించడం జరుగుతుందని అన్నారు. ఆ తర్వాత లబ్ధిదారుల వాటాగా వారి స్తోమతను బట్టి డబ్బులు వేసుకొని సొంతింటి కలలు నిజం చేసుకుంటున్నారని అన్నారు. అయితే మొత్తం మూడు వేల ఎనిమిది వందల మంది లబ్ధిదారులు ఒకేసారి సొంతంగా గృహ నిర్మాణాలు ప్రారంభించుకుంటే సుమారుగా 6 ,7 నెలల సమయంలో గృహ నిర్మాణాలు పూర్తయ్యే అవకాశం ఉంటుందని అన్నారు. కాని పేదలు, మధ్యతరగతి వర్గాలు ఏదో ఒక పనికి వెళ్లి కుటుంబాన్ని పోషించుకోవాల్సి ఉండడంతో ఎవరికి వారు సొంతంగా పనులు మానుకుని గృహ నిర్మాణాలు చేసుకోలేకపోతున్నారని అన్నారు. ఈ సమయంలో తారకరామా కనెక్షన్స్ కంపెనీ చైర్మన్ పళ్ళ ఏసుబాబును పిలిచి ఈ గృహ నిర్మాణాలు అప్పగించడం జరిగిందని అన్నారు. అయితే మొత్తం 3 వేల 800 మంది లబ్ధిదారులకు ఒకేసారి ఫౌండేషన్ వేయడం గాని, గృహ నిర్మాణాలు చేపట్టడం కాని టెక్నికల్ గా సాధ్యపడదని అన్నారు. లబ్ధిదారులు ఈ విషయంపై అవగాహన కల్పించుకుని సహృదయంతో అర్థం చేసుకోవాలని అన్నారు. ఇప్పటికే రెండు వేల గృహాలు నిర్మాణ దశలో ఉన్నాయని మిగిలిన గృహ నిర్మాణాలు కూడా త్వరగా జరిగే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. విస్సాకోడేరు లేఔట్ లో 108 ఎకరాల భూమిని సేకరించడం జరిగిందని, గునుపూడి లేఅవుట్లో మరో 75 ఎకరాల భూమిని సేకరించడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్కరు సొంతిల్లు కలిగి ఉండాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, ఎంపీపీ ల జిల్లా సంఘం అధ్యక్షులు పేరిచర్ల విజయ నరసింహారాజు, కోమటి రాంబాబు, మానుకొండ ప్రదీప్, గూడూరి ఓంకార్, పళ్ళ ఏసుబాబు, చెల్లబోయిన సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సొంతనిధులతో విద్యార్థులకు ఉచిత బస్సు పాసులు.



ఆగిరిపల్లి నవంబర్ 7 ప్రభాతవార్త. :నూజివీడు శాసనసభ్యులు మేకా వెంకట ప్రతాప అప్పారావు తమ సొంత నిధులతో స్థానిక ఉన్నత పాఠశాలలో చదువుతున్న 230 మంది విద్యార్థులకు ఉచితంగాబస్సు పాసులు మంగళవారం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం పి పుష్పలత మండల పార్టీ అధ్యక్షులు చల్లగాని నరసింహారావు జిల్లా పార్టీ కార్యదర్శి మచ్చా హరిబాబు, ఎంపీపీ గొల్ల అనూష ఇషాక్ జడ్పిటిసి పి వీరబాబు జిల్లా పార్టీ ఉపాధ్యక్షురాలు టి సుజనకు కుమారి, నాయకులు నాగుల్ మీరా బోయిన శ్రీమన్నారాయణ పి. రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరులో సంగీత కళాశాల ఏర్పాటుకు కృషి ఎంపీ కోటగిరి



ప్రభాతవార్త-ఏలూరు : జిల్లా కేంద్రమైన ఏలూరులో సంగీత కళాశాల మంజూరుకు ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తానని ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్ అన్నారు. మంగళవారం బీసీ సంక్షేమ సంఘం ఉభయ గోదావరి జిల్లాల కన్వీనర్ ఎం.సూర్యనారాయణ, బీసీ జేఏసీ చైర్మన్ లంక వెంకటేశ్వరరావు, వాయిద్య కళాకారులు-నాయి బ్రాహ్మణుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎలమందరావు, నాయకులు నవగాపు లక్ష్మణరావు, పరిటాల వీరాస్వామి, ఇంజినీ రాజు, నందేశ్వరరావు, నాగరాజు, వెంకటేశ్వరరావు, జైబాబుల ఆధ్వర్యంలో ఎంపీ కోటగిరి శ్రీధర్ ను కలిశారు. ఏలూరు జిల్లాలో 25 వేల మంది వైద్య కళాకారులు, నాయి బ్రాహ్మణులు ఉన్నారని, రాష్ట్రంలో 10 లక్షల మంది ఉన్నారని ఒక సంగీత కళాశాల కూడా లేకపోవడం వల్ల ఆవేదన వ్యక్తం చేశారు 50 ఏళ్లకే అర్హులైన వారికి పెన్షన్ మంజూరుతో పాటు కమ్యూనిటీ హాలు, హెల్త్ కార్డులు సౌకర్యం కల్పించాలని వినతి పత్రాన్ని అందజేశారు. వాయిద్య కళాకారుల నాయి బ్రాహ్మణ దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎంపీ అన్నారు. కార్యక్రమంలో జేఏసీ వైస్ చైర్మన్ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## నాసా పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు



ప్రభాతవార్త-ఏలూరు : ప్రపంచవ్యాప్తంగా నాసా (నేషనల్ ఏరోనాటిక్స్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్) నిర్వహించిన ప్రతిభ పరీక్షల్లో ఏలూరు నగరంలోని విద్యానగర్ ప్రాంతంలో గల శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 33 మంది నాసా పరీక్షల్లో విజయం సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.బలరాం చెప్పారు. నాసా కిట్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సిఆర్ రెడ్డి కళాశాల మాజీ ప్రిన్సిపాల్ డాక్టర్. ఎ.వీర భద్రరావు ముఖ్య అతిధులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతిక పరంగా అభివృద్ధి చెందుతున్న ఈ పోటీ ప్రపంచంలో భవిష్యత్లో అంతరిక్షంలో కూడా నివాసం ఉండడానికి కావాల్సిన వసతి, హొటల్స్, వ్యవసాయానికి సంబంధించిన సౌకర్యాల కల్పన కోసం విద్యార్థులు చేసే ప్రయత్నం, కృషి, పట్టుదలను కొనియాడారు. అద్భుతమైన మేధాశక్తిని ప్రదర్శించిన ఈ 33 మంది విద్యార్థులకు ఈ సందర్భంగా నాసా కిట్లను పంపిణీ చేసి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య పాఠశాల ఏజీఎం సుంకర పార్థసారథి, పాఠశాల అకడమిక్ కో ఆర్డినేటర్ సిహెచ్. ఉదయభాస్కర్, పాఠశాల ఏవో గిరిధర్, సి-బ్యాచ్ ఇన్చార్జి శ్రీనివాసరావు, డీన్ కేవీ.లక్ష్మణ్ కుమార్, ప్రైమరీ ఇన్చార్జి యశోదకుమారి, ప్రీ-ప్రైమరీ ఇన్చార్జి ఝాన్సీ లక్ష్మీ బాయ్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## టీడీపీ ఎన్నికల హామీలను నెరవేరుస్తుంది : ఆరిమిల్లి



అత్తిలి - నవంబర్ 7( ప్రభాత వార్త ):బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం ఇరగవరం గ్రామంలో ఇంటింటికి వెళుతూ రాబోయే కాలంలో తెలుగుదేశం జనసేన కలిసిచేసే అభివృద్ధి కార్యక్రమాలను తణుకు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ప్రజలకు వివరించారు. రాధాకృష్ణ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో వచ్చే సంకీర్ణ ప్రభుత్వంలో వచ్చే ప్రయోజనాలు వివరించారు. చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను హామీ గా ఇచ్చారని తెలిపారు. ప్రతి రైతుకు అన్నదాత కార్యక్రమం ద్వారా 20 వేలు రూపాయలు, ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికి 15 వేల రూపాయలు చొప్పున అమ్మకు వందనం కార్యక్రమం, ఆడబిడ్డనిధీ ద్వారా 18 సంవత్సరాల నుంచి 59 సంవత్సరాలు ఉన్న ప్రతి మహిళకు నెలకు1500 రూపాయలు , మహిళలందరికీ మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా, మహిళలందరికి రాష్ట్రంలో ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పిస్తామన్నారు. ఈ ప్రభుత్వం బీసీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించిందని అన్నారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీ రక్షణ చట్టం అమలు చేస్తామని అన్నారు .ఇరగవరం గ్రామంలో కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలందరూ స్వాగతం పలికి ఆత్మీయంగా ప్రేమతో ఘన స్వాగతం పలికిన వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇరగవరం మండల పార్టీ అధ్యక్షులు గోపిశెట్టి రామకృష్ణ, తణుకు మండల పార్టీ అధ్యక్షులు పీతాని మోహనరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు వేంద్ర జనార్దన్, కడలి పైలరావు, వేంద్ర నాగరాజేశ్వరరావు, చవాకులు సత్యనారాయణ, గానసల విశ్వనాథం, కోటి, గణశాల ఏసోబు, వీరవల్లి నాగేశ్వరరావు, ఏలూరి వీరవెంకయ్య, వేంద్ర పోతురాజు, మానే భాస్కరావు, ద్వారంపూడి సుబ్బిరెడ్డి, ఇలిన్ద్రపర్తి పద్మారావు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జిల్లాలో రెండవవిడత రైతు భరోసా

### 1,26,960 మందికి 50.784కోట్లు. - కలెక్టర్ ప్రశాంతి



భీమవరం నవంబరు 7 ప్రభాతవార్త :కౌలు, సన్న, చిన్న కారుల రైతులకు వెన్నుదన్నుగా వైస్సార్ రైతు భరోసా నిలుస్తుందని, సద్వినియోగం చేసుకోవాలని జిల్లాకలెక్టర్ ప్రశాంతి రైతులకు విజ్ఞప్తి చేసారు. ముఖ్యమంత్రి జగన్మోహరెడ్డి వై ఎస్ ఆర్ రైతు భరోసా కార్యక్రమాన్ని కలెక్టరేట్ నుంచి వర్చువల్ గా తిలకించి మాట్లాడారు.వరుసగా ఐదవ ఏడాది - రెండవ విడతగా జిల్లాలో 1,26,960 మంది రైతులకు రూ .50.784 కోట్లు నేరుగా వారి బ్యాంకు ఖాతాలో జమ జరిగిందని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 53.53 లక్షల మంది రైతన్నలకు రూ.2,204.77 కోట్ల రైతు భరోసా సాయాన్ని రైతన్నల ఖాతాల్లో జామచేశారన్నారు. జిల్లా కలెక్టరు పి.ప్రశాంతితో పాటు వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు కొట్టి కుటుంబరావు, జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి, వ్యవసాయ అనుబంధ శాఖ అధికారులు, రైతులు తదితరులు కార్యక్రమాన్ని వర్చువల్ గా తిలకించారు. జిల్లా కలెక్టరు మాట్లాడుతూ కౌలు రైతులు పెట్టుబడి సాయం వినియోగించు కుని ఆర్థిక లబ్ధి పొందాలన్నారు. మన జిల్లా కోస్తా తీరంలో ఉండటం, గోదావరి నది డెల్టా ప్రాంతం కావడం కారణంగా తరచూ తుఫాను, వరదలు సంభవించి రైతులు పంటను నష్టపోవడం జరుగు తుందన్నారు. ప్రభుత్వం ఏ పంటకాలంలో దెబ్బతిన్న పంటలకు ఆ పంట కాలం ముగిసే లోపల పెట్టుబడి సహాయాన్ని కూడా అందించడం జరుగుచున్నదన్నారు. రైతులకు అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని రైతులు మరింతగా బలపడి, లాభసాటి వ్యవసాయంగా తీర్చిదిద్దు కుని రైతులు లాభాల బాటలో పయనించాలని జిల్లా కలెక్టరు అన్నారు.ఒక్కో రైతుకు ఏడాదిలో మొదటి విడతగా మే మాసంలో రూ 7 500 వేలు,అక్టోబరు మాసంలో రూ 4 వేలు,జనవరి మాసంలో 2 వేలు చొప్పున రూ 13500 రూపాయలు క్రమం తప్పకుండా షెడ్యూల్ ప్రకారం రైతు కుటుంబాల ఖాతాలో నేరుగా జమ చేయడం జరుగుతుందన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతులను గుర్తించి వారికి కౌలురైతు కార్డులు జారీ చేసి వీరిలో బీసీ, యస్సీ, యస్టీ, మైనార్టీ కౌలు రైతులు కుటుంబాలకు సాలీనా రూ 13500 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం అందించుట కౌలు, సన్న, చిన్న రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి అన్నారు. వైయస్సార్ భరోసా వరుసగా ఐదో ఏడాది రెండో విడత పశ్చిమ గోదావరి జిల్లా నియోజకవర్గాల వారీగా చూస్తే.. ఆచంట నియోజకవర్గం 27263 మంది రైతులు రూ 10.905 కోట్లు, భీమవరం నియోజకవర్గం 10807 మంది రైతులు రూ 4.323 కోట్లు,నరసాపురం నియోజకవర్గం 13319 మంది రైతులు రూ 5.328 కోట్లు, పాలకొల్లు నియోజకవర్గం 12757 మంది రైతులు రూ 5.103 కోట్లు,తాడేపల్లిగూడెం నియోజక వర్గం 21812 మంది రైతులు రూ 8.725 కోట్లు,తణుకు నియోజక వర్గం 20215 మంది రైతులు రూ 8.086 కోట్లు, ఉండి నియోజక వర్గం 14339 మంది రైతులు రూ 5.736 కోట్లు, గణపవరం మండలం 6448 మంది రైతులు రూ 2.579 కోట్లు మొత్తం జిల్లా 126960 మంది రైతులకు రూ 50.784 కోట్లు ఈ రోజు నేరుగా అయా రైతులకు బ్యాంకుకు జమ అయ్యాయి. కార్యక్రమంలో ఇంకా డియల్డివో, ఇంచార్చి జిల్లా సహకార శాఖ అధికారి కెసిహెచ్ అప్పారావు,జిల్లా వ్యవ సాయ అధికారి జెడ్. వెంకటేశ్వర రావు,జిల్లా హార్టికల్చరు అధికారి ఎదుర్గేష్, జిల్లా పశు సవర్ధక శాఖ అధికారి డా. కె మురళీ కృష్ణ, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు కొట్టి కుటుంబ రావు, వ్యవసాయ అనుబంధ శాఖ అధికారులు, రైతులు , తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ



ఆగిరిపల్లి నవంబర్ 7 ప్రభాతవార్త :సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజారక్షణ బేరి బస్సు యాత్రకు మద్దతుగా మండల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అడివినెక్కిలం నుంచి ఏలూరు వరకు సంఘీంభావ బైక్ ర్యాలీ నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన ఈ ర్యాలీని సిపిఎం నాయకులు జి రాజు జండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చాకిరి శివ నాగరాజు సత్తు కోటేశ్వరరావు ముత్యాల నరేష్ రాజులపాటి చంటి అయ్యప్ప స్వామియేలు రవీంద్ర చిన్నారావ్ నవీన్ కుమార్ సుందరం కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మండల తెలుగు మహిళా అధ్యక్షురాలిని పరామర్శించిన గంగాధర్

ఆగిరిపల్లి నవంబర్ 7 ప్రభాతవార్త : మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు పుసులూరు నాగమణి మోకాలికి శస్త్ర చికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్నారు. మంగళవారం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు పర్వతనేని గంగాధర్ ఆమె గృహానికి విచ్చేసి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నూజివీడు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు ఆరేపల్లి శ్రీనివాసరావు ఆగిరిపల్లి సర్పంచ్ చౌటపల్లి లక్ష్మీ విక్టర్ బాబు ఈదర సర్పంచ్ దొండపాటి ఏసు పాదం శోభనాపురం సర్పంచ్ నక్కన పోయిన వేణు,చొప్పరమెట్ల సర్పంచ్ ఊర్మిళ శివ, సద్గురు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ ర్యాలీగా తరలివచ్చిన ఏఎంసి వైస్ చైర్మన్ చినబాబు

### -ర్యాలీలను ప్రారంభించిన యూత్ లీడర్ కొట్టు విశాల్

తాడేపల్లిగూడెం, నవంబర్ 7: ప్రభాతవార్త తాడేపల్లిగూడెం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం మహోత్సవానికి పలువురు వారి వారి గ్రామాల నుంచి మంగళవారం భారీ ర్యాలీలతో తరలివచ్చారు. వైస్ చైర్మన్ చోడగిరి చినబాబు తన స్వగ్రామమైన కే.పెంటపాడు నుంచి ర్యాలీగా బయలుదేరారు. అలాగే పెంటపాడు గ్రామానికి చెందిన డైరెక్టర్లు కర్రి వరహాల రెడ్డి, సలుమూరి సూర్యప్రకాష్ లు భారీ ర్యాలీలుగా తరలివచ్చారు. వీరిలో చినబాబు, సూర్య ప్రకాష్ ల ర్యాలీలు డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ ఇంటి వద్దకు చేరుకున్నాయి. అక్కడి నుంచి ర్యాలీగా బయలుదేరి మెయిన్ రోడ్డు, ఓవర్ బ్రిడ్జి, ఏలూరు రోడ్డు మీదుగా మార్కెట్ యార్డ్ కు చేరుకున్నారు. పెంటపాడు నుంచి భారీ ర్యాలీగా బయలుదేరిన ఏఎంసి డైరెక్టర్ కర్రి వరహాలు రెడ్డి నేరుగా మార్కెట్ యార్డ్ సభాస్థలికి వచ్చారు. ఈ మూడు ర్యాలీలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యూత్ లీడర్ కొట్టు విశాల్ జెండాలు ఊపి ప్రారంభించి పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని, ఉత్తేజాన్ని నింపారు. వైస్ చైర్మన్ చినబాబు తొలుత కే.పెంటపాడు లోని వేణుగోపాల స్వామి ఆలయంలో పూజలు నిర్వహించుకుని ర్యాలీగా బయలుదేరారు. డీజే ముందు రాగా వెనకాల మోటారు సైకిల్ ర్యాలీ కొనసాగింది. చినబాబు మోటార్ సైకిల్ పై కూర్చున్నారు. ఈ ర్యాలీ నేరుగా మంత్రి కొట్టు ఇంటి వద్దకు చేరుకుంది. అలాగే ఏఎంసి డైరెక్టర్ కర్రి వరహాల రెడ్డి పెంటపాడు కాలేజీ సెంటర్ నుంచి ర్యాలీగా బయలుదేరి వచ్చారు. ప్రత్యేకంగా అలంకరించిన ఓపెన్ టాప్ జీపులో డైరెక్టర్ వరహాల రెడ్డి తో పాటు యూత్ లీడర్ కొట్టు విశాల్, పెంటపాడు కు చెందిన సీనియర్ నాయకులు నల్లిమిల్లి అంజిరెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ కొవ్వూరి ప్రసాద్ రెడ్డి, పెంటపాడు యూత్ ప్రెసిడెంట్ కొవ్వూరి భాస్కర్ రెడ్డి, పెంటపాడు గ్రామ పార్టీ అధ్యక్షులు కే.శివ కిరణ్, అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డు ప్రత్యేక ఆహ్వానితులు నల్లిమిల్లి గాంధీ రెడ్డి, సత్యనారాయణరెడ్డి, రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి తదితర ప్రముఖులు ఓపెన్ టాప్ జీపులో నిలబడి ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. ఈ ర్యాలీలో దారి పొడవునా డైరెక్టర్ వరహాల రెడ్డికి మహిళలు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. నుదుట తిలకం దిద్దారు. అభిమానులు పూల వర్షం కురిపించారు. దీంతో వారితో పాటు ఓపెన్ టాప్ జీపు ఎదరభాగం మొత్తం పువ్వులు రేకలతో ఒత్తుగా నిండిపోయింది. డీజే సౌండ్ లో పాటలు, బాణసంచా కాల్పులు, మహిళల హారతులు, అభిమానులు పూల వర్షంతో ఏఎంసీ డైరెక్టర్ కర్రి వరహారెడ్డి భారీ ర్యాలీ ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. అలాగే పెంటపాడు కు చెందిన మరొక డైరెక్టర్ సలుమూరి సూర్యప్రకాష్ కొత్త ట్రాక్టర్ల పై ఊరేగింపుగా రావడం ప్రత్యేకత సంతరించుకుంది. పెంటపాడు ఎంపీటీసీ రెడ్డి సూరిబాబు, ఇంకా అక్కడ నాయకులు పలువురు సూర్య ప్రకాష్ ర్యాలీలో పాల్గొన్నారు. కొత్త ట్రాక్టర్ తో సాగిన ఈ ర్యాలీ అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ విధంగా ఏఎంసి నూతన పాలకవర్గంలోని సభ్యులు ప్రమాణ స్వీకారానికి భారీ ర్యాలీలుగా తరలి రావడంతో కే.పెంటపాడు, పెంటపాడు గ్రామాలతో పాటు తాడేపల్లిగూడెం పట్టణంలోని ప్రధాన రహదారులన్నీ వైకాపా జెండాలతో కళకళలాడాయి. కోలాహల వాతావరణం నెలకొంది. మొత్తం మీద మంగళవారం జరిగిన మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం ఉత్సవం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో మంచి ఉత్సాహాన్ని, ఉత్తేజాన్ని నింపింది.

## భక్తులతో కిటకిటలాడిన మద్ది దేవాలయం



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : మండలంలోని గుర్వాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయస్వామి వారి దేవస్థానానికి మంగళవారం అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. స్వామివారికి ప్రీతికరమైన రోజు కావడంతో భక్తులు విశేషంగా విచ్చేసి, స్వామివారికి తమలపాకులతో అష్టోత్తర పూజలు నిర్వహించారు. పలువురు భక్తులు 108 ప్రదక్షిణలు చేసి, మొక్కుబడులు తీర్చుకున్నారు. కాగా, దేవస్థానానికి మధ్యాహ్నం 1 గంట వరకు వివిధ సేవల రూపేణా ఒక లక్షా 35వేల 217రూపాయలు ఆదాయం సమకూరిందని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు. నిత్యాన్నదాన సత్రంలో సుమారు వెయ్యి మంది భక్తులకు అన్నప్రసాద వినియోగం చేశారు. ఆలయం వద్ద భక్తులు హనుమాన్ చాలీసా పారాయణ చేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ, కురగంటి రంగారావులు ఏర్పాట్లు చేశారని కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు.

## శెట్టిబలిజలు రాజ్యాధికారం కోసం పాటుపడాలి



పెనుమంట్ర/పోడూరు, నవంబర్-07, ప్రభాతవార్త: శెట్టి బలిజలు రాజ్యాధికారం దిశగా పాటుపడాలని శెట్టి బలిజ నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం పోడూరు మండలం పండిత విల్లూరు, కట్లమ్మ తాడి అమ్మవారి ఆలయ ప్రాణాంగంలో మంగళవారం జిల్లా శెట్టి బలిజ సంక్షేమ సంఘ సర్వసభ్య సమావేశం ఆచంట నియోజకవర్గ కన్వీనర్ మామిడి శెట్టి రవి అధ్యక్షతన జరిగింది. ఈ సర్వసభ్య సమావేశానికి జిల్లా నలు మూలల నుండి శెట్టి బలిజ సంఘ ముఖ్య అతిరథ మహారథులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సమావేశాన్ని ఉద్దేశించి ముఖ్య నాయకులు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు శెట్టిబలి సంఘాన్ని ముందుకు తీసుకు వెళ్లాలని అన్నారు. రాజ్యాధికారం దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆచంట నియోజక వర్గంలోని అత్యధిక అత్యధిక జనాభా కలిగిన కులము శెట్టి బలిజ కులమని గుర్తు చేశారు. ఈ కులములో ప్రతి ఒక్కరు ఎక్కువగా వ్యవసాయం మీద ఆధారపడి ఉన్నారని అన్నారు. అసలు కులవృత్తి కల్లుగీత మీద ఆధార పడ్డ కులమని ఇప్పుడు ఆ ఆదరణ లేదని, మనమందరం చదువులోనూ, రాజకీయంలోనూ, వివిధ విభాగాలలోను, నిష్ణాతులు కావాలని పిలుపునిచ్చారు. అలాగే అందరం ఐక్యమత్యంతో ఉండి రాజ్యాధికారం సాధించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ఆచంట నియోజకవర్గం నాలుగు మండలాల శెట్టి బలిజ సంఘ సభ్యులు హాజరయ్యారు. గౌరవ అధ్యక్షులు దొమ్మేటి సుధాకర్, జిల్లా అధ్యక్షులు కుక్కల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు జోగి వెంకట సత్యనారాయణ (పండు), ఉపాధ్యక్షులు కోడి యుగంధర్ ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు దొంగ దుర్గాప్రసాద్, శెట్టి బలిజ సంఘ జిల్లా ముఖ్య సలహాదారులు తుంగ నాగేశ్వరరావు, శెట్టిబలిజ సంక్షేమ సంఘ ట్రెజరీ గుబ్బల శ్రీను, హాజరయ్యారు. అనంతరం సంఘం జిల్లా అధ్యక్షులు కుక్కల శ్రీనివాస్ నియోజకవర్గంలో నూతన కమిటీని ప్రకటించారు.

## బీజేపీ పట్టణాధ్యక్షుడిగా శ్రీనివాసరావు



**జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త :** జంగారెడ్డిగూడెం పట్టణ బీజేపీ అధ్యక్షుడిగా కొప్పాక శ్రీనివాసరావును నియమిస్తూ ఏలూరు జిల్లా పార్టీ అధ్యక్షుడు విక్రమ కిషోర్ మంగళవారం సాయంత్రం నియామక పత్రాన్ని అందజేశారు. బీజేపీ సీనియర్ నాయకుడు మల్లాది సీతారామారావు (ఎంఎస్ఆర్) ఇంటి వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు విక్రమ కిషోర్తో పాటు జిల్లా ఇన్ఛార్జ్ ఏపీఆర్.చౌదరి (రాజమహేంద్రవరం) పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షుడు విక్రమ కిషోర్ మాట్లాడుతూ పట్టణ పార్టీ అధ్యక్షుడిగా కొప్పాక శ్రీనివాసరావు పదవీ బాధ్యతలు స్వీకరిస్తారని తెలిపారు. పలువురు కొప్పాకకు అభినందనలు తెలిపారు.

## శ్రీనివాసపురంలో బాబు షూరిటీ... భవిష్యత్ గ్యారంటీ



**జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త :** రాష్ట్రంలో పేద వారికి సంక్షేమం జరగాలన్నా, రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా అది తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్చంద్రశేషు అన్నారు. మండలంలోని శ్రీనివాసపురంలో మంగళవారం సాయంత్రం బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం సాయిల సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల రైతు అధ్యక్షుడు ఎలికే వరప్రసాద్, గ్రామ పార్టీ అధ్యక్షుడు పోల్నాటి సత్యనారాయణ, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# సంపన్నుల జాబితాలో అడుగుపెట్టారు ..

ఆడవాళ్లేం చేయగలరన్న వారందరి నోళ్లు మూయిస్తూ.. పదునైన వ్యూహాలతో పోటీ ప్రపంచంలో మేటిగా నిలబడుతున్నారు కొందరు మహిళలు. అవకాశాల్ని అందిపుచ్చుకుంటూ, అడ్డంకులను దాటుకుంటూ సరిహద్దులు దాటేసి మరీ వ్యాపార విస్తరణ చేసేస్తున్నారు. లక్షల కోట్ల సంపదను పోగేస్తూ ఫోర్బ్స్ ధనవంతుల జాబితాల్లో స్థానం సంపాదించుకున్నారు వారిలో...


రేణుక

**వ్యూహరచనతో సాధించారు.... రేణుక జగితియాని**

ఈ ఏడాది ఫోర్బ్స్ వందమంది భారతీయ సంపన్నుల జాబితాలో తొలిసారి అడుగుపెట్టారు రేణుక జగితియాని. రూ. 39,921 కోట్ల విలువైన సంపదతో 44వ స్థానంలో నిలబడ్డారామె. ల్యాండ్ మార్క్ గ్రూపు సంస్థల చైర్మన్ మికీ జగితియానీ ఆమె భర్త. ఒకప్పుడు ఆయన కుటుంబాన్ని పోషించుకోవడానికి లండన్ వీధుల్లో క్యాబ్ నడిపేవారట. తర్వాత అన్న ఆకస్మిక మరణంతో బహ్రెయిన్ చేరి బొమ్మల దుకాణాన్ని నడిపారు. ఆ పదేళ్ల కాలంలో దాన్ని లాభాల బాట పట్టించడమే కాదు.. మరో ఆరు దుకాణాలను తెరిచారు. ఆపై దుబాయ్ కేంద్రంగా ల్యాండ్ మార్క్ గ్రూపుని ప్రారంభించారు. క్రమంగా ఫ్యాషన్, ఎలక్ట్రానిక్స్, ఫర్నిచర్‌తో సహా ఎన్నో వ్యాపారాల్లోకి అడుగుపెట్టింది సంస్థ. వాటిల్లో హోమ్ సెంటర్, బేబీషాప్ మ్యాక్స్ వంటి స్వదేశీ బ్రాండ్లన్నీ ఈ గ్రూపువే. రేణుక 1993లో ఈ గ్రూపు సంస్థల్లో ఉద్యోగినా కెరియర్ ఆరంభించారు. అప్పటికే ఆమె ముగ్గురు పిల్లల తల్లి. 2017లో కంపెనీకి ఛైర్‌విమెన్‌గా ఎంపికయ్యారు. భర్త మరణానంతరం ఆయన నుంచి రూ.40,040 కోట్లు (4.8) బిలియన్ డాలర్ల సంపదను వారసత్వంగా అందుకోవడమే కాదు ఆ సంస్థ పగ్గాలు తీసుకుని లాభాల్లో పరుగెత్తించారు. ముఖ్యంగా మూడు దశాబ్దాలుగా గ్రూప్ కార్పొరేట్ స్ట్రాటజీల్లో కీలకంగా పనిచేశారు. ఇప్పుడు మిడిల్ ఈస్ట్, ఆఫ్రికాలతో పాటు భారత ఉపఖండంలోని 24 దేశాల్లో 2200 స్టోర్లను కలిగి ఉంది. ల్యాండ్ మార్క్ గ్రూపు. దీంతోపాటు ఆమె హోటల్ వ్యాపారం కూడా వేగంగా అభివృద్ధి చెందుతోంది. రేణుక సంపదా పెరుగుతోంది.


మల్లిక

**అతి పెద్ద ట్రాక్టర్ సంస్థగా... మల్లికా శ్రీనివాసన్ ..**

ఫోర్బ్స్ సంపన్నుల జాబితాలో ఈ ఏడాదీ స్థానం సంపాదించుకున్నారు మల్లికా శ్రీనివాసన్. టఫే (ట్రాక్టర్స్ అండ్ ఫార్మ్ ఎక్విప్‌మెంట్ లిమిటెడ్) ఛైర్‌పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్ అయిన ఆమె 'ట్రాక్టర్ క్వీన్'గానే ఎక్కువ గుర్తింపు పొందారు. 2023 సంవత్సరానికి గానూ 2.84 బిలియన్ డాలర్ల (రూ.23,646 కోట్లు) సంపదతో 100 మంది ధనవంతుల జాబితాలో 83వ స్థానాన్ని అందుకున్నారు. పురుషాధిక్య రంగమైన ఆటోమొబైల్ ఇండస్ట్రీలో మల్లిక ప్రయాణం అంత సులువుగా ఏమీ సాగలేదు. కానీ, పట్టుదలతో అడ్డంకులన్నీ దాటేశారు. మద్రాస్ యూనివర్సిటీ నుంచి 'ఎకనామెట్రిక్స్'లో గోల్డ్‌మెడల్ అందుకున్నారు. తర్వాత వార్టన్ స్కూల్ ఆఫ్ పెన్సిల్వేనియా యూనివర్సిటీలో ఎంబిఎ చేసి తిరిగొచ్చారు. వ్యాపార నిర్వహణే లక్ష్యంగా అడుగులేసిన మల్లిక చదువైన వెంటనే టఫేలో జనరల్ మేనేజర్‌గా కెరియర్‌ని ప్రారంభించారు. అతి తక్కువ కాలంలో సంస్థను లాభాల బాటలో నడిపించడమే కాదు.. ఆదాయం, అమ్మకాల పరిమాణంలో భారతదేశపు రెండో అతిపెద్ద ట్రాక్టర్ కంపెనీగా నిలబెట్టారు. 2018లో ఐఎమ్‌టీ, 2022లో ఫ్రెంచ్ సంస్థ ఫారేసియా ఇండియా వ్యాపారల్ని సొంతం చేసుకోవడం ఆమె ప్రయాణంలో మైలు రాళ్లు. మల్లిక ఐఐటి చెన్నై. ఐఎస్‌బి హైదరాబాద్. టాటా స్టీల్, టాటా గ్లోబల్ బెవరేజస్, స్విగ్గీ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థల్లో బోర్డు మెంబర్‌గానూ ఉన్నారు. ఓ పక్క వ్యాపారం చేస్తూనే మరో పక్క సామాజిక సేవలోనూ సాగిపోతున్నారు. ❑

# ఇది పొదుపు చేయడం కాదు..



ఖర్చు తగ్గించుకోవాలనే తత్వం మన ఆడవాళ్లలో సహజంగానే ఉంటుంది. అందుకే ఏది కొన్నా ఆచితూచి అడుగేస్తాం. అయితే పొదుపు పేరుతో పొర పాట్లు చేయట్లేదు కదా? అందుకు ఉదాహరణలే ఇవి..

▸ సేల్, భారీ డిస్కౌంట్ అని వినగానే షాపులకు పరిగెత్తేస్తున్నారా? కొనుగోళ్లు పెంచుకోవడానికి దుకాణదారులు ప్రయోగించే శాస్త్రవిద్య మనందరికీ తెలిసిందే. ఆఫర్ పెట్టారని అవసరం లేకపోయినా కొన్నారంటే అనవసర ఖర్చు కిందే లెక్క. నిజంగా అవసరం ఉందా? అయితే యాభై, అరవై శాతం తగ్గింపు అని కొనేయక నాణ్యత పరిశీలించుకోండి. తగ్గించిన ధరని కాక అసలెంతో గమనించండి. నిజంగా అందుకు తగినదేనా అని చూసుకున్నాకే కొనండి. లేదంటే పొదుపు కిందకు రాదది. ▸ పెద్ద మొత్తంలో పప్పులు, సరకులు తెచ్చుకోవడం కొందరికి అలవాటు. అలా తెచ్చుకుంటే డబ్బు ఆదా అవుతుందని నమ్మకం. పప్పులు, పిండ్లు త్వరగా పురుగులు పట్టేస్తాయి. కొనేముందే అంత మొత్తం వాడతామా అని చూసుకోండి. తీరా అవి పాడయ్యి పడేస్తున్నామంటే పెట్టిన మొత్తం వృథా అవుతోందనేగా! కాబట్టి, ఎంతవరకూ నిల్వ ఉంటాయి? మనకెంత అవసరం అన్నవి పరిశీలించుకున్నాకే కొనండి. లేదంటే పొదుపు చేయనట్లే? ▸ నాలుగు షాపులు తిరిగి, ఎక్కడ తక్కువ ధరో కనుక్కొని కొంటాం. పక్క పక్కనే ఉండే దుకాణాలైతే కాలి నడకన వెళతాం పర్లేదు. పోనీ బంగారం వంటి పెద్ద వస్తువులైనా తిరగాల్సిందే! కానీ చిన్న చిన్నవాటికీ అదీ ఆటోలు, కార్లలో వెళ్లాల్సి వస్తే వాటికయ్యే ఖర్చూ పరిగణనలోకి తీసుకోండి. రవాణా ఖర్చులు కలిపినా తగ్గితేనే పొదుపు చేసినట్టు మరి. ▸ దేన్నైనా పడేయాలంటే మనకు త్వరగా మనసొప్పదు. దాన్ని తిరిగి ఎలా వాడదామాని ఆలోచిస్తాం. కొన్నిసార్లు వేరే రూపమూ ఇస్తాం. మంచి ఆలోచనే! కట్టుకొని చీరలను డ్రెస్సులుగా కుట్టిస్తాం. తర్వాత ఎన్నిసార్లు వేశారో చూసుకోండి. ఒకట్రెండు సార్ల తర్వాత పక్కన పెట్టారంటే నష్టమే కుట్టినందుకు అయ్యే ఖర్చే ఇప్పుడు ఎక్కువ. పొదుపెక్కడ మరి? ❑

# మీరు చెప్పిందే చెయ్యాలా ?



ఫలానా చదువే చదవాలి. మేం చెప్పిన ఆటలే ఆడాలని పిల్లలపై ఆంక్షలు విధిస్తుంటారు కొందరు తల్లిదండ్రులు. ఈ ప్రవర్తన వారి చిన్న మనసులపై ప్రతికూల ప్రభావాన్ని చూపిస్తాయంటారు నిపుణులు. ▸ పిల్లలు ఆరోగ్యంగా ఉన్నప్పుడు మాత్రమే ఏ పనైనా చురుగ్గా చేయగలరు. ఇందుకు వారు శారీరకంగానే కాదు. మానసికంగానూ బాగుండేలా చూసుకోవాల్సిన బాధ్యత మీదే. ▸ చిన్నారుల భావోద్వేగాలను అర్థం చేసుకోండి. తరచూ విమర్శించడం, కించపరచడం, కేకలు వేయడం వంటివి వారిలో మానసిక నిర్లిప్తతకు కారణమవుతాయి. స్నేహితుల ముందు తక్కువ చేసి మాట్లాడతే చిన్నబుచ్చుకుంటారు. వారితో స్నేహితుల్లా మెలిగి మంచీ చెడులు చెప్పండి. అప్పుడే మీరు కోరుకున్న మార్పు సాధ్యమవుతుంది. ▸ ఆటపాటల్లో చదువుల్లో చేసే చిన్న చిన్న తప్పులకూ కఠినమైన ఆంక్షలు, మితిమీరిన కట్టుబాట్లూ విధిస్తే.. ఆందోళనకు గురై కుంగిపోతారు. ఈ తీరు వల్ల మీపై వ్యతిరేకతను పెంచుకునే అవకాశం ఉంది. ❑

# శ్రీ నింబార్కు

ఆధ్యాత్మికం

మహాభారత యుద్ధంలో ఒకానొక సమయంలో తన ప్రియ భక్తుడైన అర్జునుని శపథం నెరవేర్చి అతని ప్రాణాన్ని కాపాడుట కొరకు శ్రీకృష్ణ పరమాత్ముడు తన సుదర్శన చక్రాన్ని సూర్యునికి అడ్డుపెట్టి సూర్యాస్తమయం కాక ముందే సూర్యాస్త సమయమైనట్టు భ్రమింపచేయటాన్ని గూర్చి మనకు తెలుసు. అదే శ్రీకృష్ణ పరమాత్ముడు మరొక్క సందర్భంలో సూర్యుడు అస్తమించిన తర్వాత తన సుదర్శన చక్రాన్ని ఆకాశంలో నిలిపి సూర్యునిలా ప్రకాశింపచేసి ఇంకా సూర్యాస్తమయం కాలేదని ఒక సాధువుని భ్రమింపచేసిన సంఘటనగూర్చి తెలుసుకుందాం.. నియమానంద అను భక్తుడుండే వాడు.ఆయన తల్లి సరస్వతి తండ్రి జగన్నాథుడు వారు తెలుగువారు.ప్రస్తుత బళ్లారి జిల్లాలోనున్న నాయుడు పట్టణంలో నియమానందగా జన్మించాడు. ఆయన పేరు నియమానంద అయినా అతనని 'నింబార్కుడు' అని అంటారు. ఆ పేరు ఎలా వచ్చింది? ఒక రోజు సాయంకాలం ఒక సాధువును నియమానంద తన ఇంటికి భిక్షకు ఆహ్వానించాడు. కానీ సూర్యా స్తమయం తర్వాత భిక్షగైకొనరాదన్న నియమంత తనకున్నదని అందువల్ల రాలేనని ఆ సాధువు చెప్పాడు. ఏ సాధువుకైనా భిక్ష ఇవ్వకుండా తాను, తనవారు భుజించకూడదన్న నియమం నియమానందునికి ఉంది. మరి ఎలా? నియమానిందుడు తన ఇష్టదైవమైన శ్రీకృష్ణుని ప్రార్థించాడు. వెంటనే శ్రీకృష్ణపరమాత్ముడు తన చక్రాన్ని ఆకాశంలో పశ్చిమదిక్కులో ప్రకాశింపచేశాడు. నియమానందుడు ఆ చక్రాన్ని ఒక నింబా వృక్షంపై భాగాన చూపి అదో సూర్యుడు ఇంకా ఉన్నాడు. అస్తమయం కాలేదు అని సాధువును ఒప్పించి భిక్ష ఇచ్చాడు. నింబ అనునది వృక్షం పేరు. దానిపై నుంచి అర్కుడిని (సూర్యుడిని) చూపించాడు. కాబట్టి అతనికి నింబారుకడని పేరు వచ్చింది. ఆయన శ్రీకృష్ణునికి పరమ భక్తుడు. ఆయన జీవితంలో ఎక్కువ భాగాన్ని జన్మస్థానమైన మధురలో గడిపాడు. ధృఢవిశ్వాసమున్న అర్జునుడిని, ప్రహ్లాదుని, నియమానందుడిని ఆపదల్లో ఆదుకొన్న శ్రీకృష్ణ పరమాత్మమనల్ని మాత్రం ఎందుకు ఆదుకోడు? విశ్వాసాన్ని పెంచుకుందాం. దైవ విశ్వాసాన్ని, ఆత్మవిశ్వాసాన్నీ కూడా.

- రాచమడుగు శ్రీనివాసులు

# వెరైటీగా ఫిష్ కేక్..



**కావలసినవి :** శుభ్రం చేసిన చేప ముక్కలు - మూడు కప్పులు (చర్మన,, ముల్లు తొలగించి చిన్న ముక్కలు చేయాలి) , బ్రెడ్ ముక్కలు పొడి -అరకప్పు, నూనె- టేబుల్ స్పూను, స్ప్రింగ్ ఆనియన్ తరుగు - కప్పు, బంగాళ దుంపలు - రెండు మిరియాలపొడి - రెండు టీస్పూన్లు, నిమ్మరసం - రెండు టేబుల్ స్పూన్లు, కొత్తిమీర తరుగు - అరకప్పు, పిచ్చిమర్చి - ఒడు , ఉప్పు- రుచికి సరిపడా

**తయారీ విధానం :** బంగాళదుంపలను ఉడికించి తొక్క తీసి చిదుముకోవాలి. చేప ముక్కలను గిన్నెలో వేసి పచ్చిమర్చిని తరిగి వేయాలి. స్ప్రింగ్ ఆనియన్, కొత్తిమీర తరుగు, ఇదుముకున్న బంగాళదుంపల మిశ్రమం, ఉప్పు, మిరియాల పొడి, నిమ్మరసం వేసి ముక్కలు పట్టేలా కలిపి అరగంట పక్కన పెట్టుకోవాలి. అరగంట తరువాత మిశ్రమాన్ని టిక్కీల్లా తయారు చేసుకోవాలి. బ్రెడ్ ముక్కల పొడిలో ఈ టిక్కీలను అద్దాలి. ఇప్పుడు బేకింగ్‌ట్రేకు నూనె రాసి, బ్రెడ్ ముక్కల పొడిలో అద్దిన ఫిష్ కేక్స్‌ను బేకింగ్ ట్రేలో పెట్టి అరగంటపాటు బేక్ చేస్తే ఎంతో రుచికరమైన ఫిష్ కేక్ రెడీ. ❑

# వెజిటబుల్స్ ఎంతో మేలు



అన్ని రకాల పోష కాలు అందాలన్నా, ఆరోగ్యం బాగుండాలన్నా కూరగాయలు ఎక్కువగా తినాలని డాక్టర్లు చెబుతుంటారు. నాన్‌వెజ్ తినేవారితో పోల్చితే వెజిటబుల్స్ తినేవారిలో మూత్రనాళ ఇన్‌ఫెక్షన్లు 16 శాతం తక్కువ ఉండడం గమనించారు. వెజిటేరియన్లలో మూత్రనాళ ఇన్‌ఫెక్షన్లు తక్కువగా ఉండడానికి కారణం కూరగాయల్లో ఎక్కువ మొత్తంలో ఉండే ఫైబర్ ఈకోలి బ్యాక్టీరియా వృద్ధిని నియంత్రించడమే అని పరిశోధకులు గుర్తించారు. జీర్ణాశయంలో ఉండే ఈకోలి బ్యాక్టీరియా మూత్రనాళంలోకి చేరి మూత్రపిండాలు, మూత్రాశయం పనితీరును దెబ్బతీస్తుంది. ❑

# పూలు తాజాగా ఉండాలంటే..



ఇంటి అలంకరణకు ఎక్కువగా రోజా పూలు, లిల్లీ పూలు.. వంటివి ఉపయోగిస్తూ ఉంటారు. అవి కొన్ని ఇంటికి తీసుకొచ్చాక చూస్తే కొన్ని వాడిపోతూ ఉంటాయి. మరికొన్ని అప్పటికే పాడై ఉంటాయి. అందుకే ఇంటి అలంకరణ కోసం ఉపయోగించే పూలు ఎక్కువ కాలం తాజాగా ఉంటూ పరిమళాలు వెద జల్లాలంటే వాటిని కొనే సమయం నుంచే జాగ్రత్తలు తీసుకోవడం మొదలుపెట్టాలి. అప్పుడే అవి మనం కోరుకున్నట్లు ఎక్కువ సమయం తాజాగా ఉంటాయి.

▸ మీరు రోజాపూలు కొనడానికి వెళ్లినప్పుడు పూల రెక్కలన్నీ కలిసి కాడ పైన ఉబ్బెత్తుగా ఏర్పడే నిర్మా ణాన్ని ఒక్కసారి పరిశీలించండి. దాన్ని నొక్కి నప్పుడు అది మరీ మెత్తగా అనిపిస్తే ఆ పూలు పాతవని అర్థం. అలాకాకుండా కాస్త మెత్తగా, కాస్తా గట్టిగా అనిపిస్తే అవి తాజా పూలని అర్థం. ▸ అలాగే ఎక్కువ రకాల పువ్వులు తీసుకున్నప్పుడు వేటికవి విడివిడిగా ప్యాక్ చేయించుకోవాలి. అలా చేస్తే ఇంటికి చేరుకున్న తర్వాత వాటిని సులువుగా విడదీసుకోవచ్చు. పువ్వులు కూడా నలిగి పోకుండా ఉండటానికి ఆస్కారం ఉంటుంది.



▸ ఫ్లవర్ వాజుల్లో నీళ్లలో ఉంచే పువ్వులకు కాండం ఎంతవరకు నీటిలో మునుగుతుందో చూసుకుని దాని కింద ఉండే ఆకులు తీసేయాలి.ఇలా చేయడం వల్ల నీళ్లశుభ్రంగా ఉంటాయి. ▸ మీరు తీసుకువచ్చిన పువ్వుల కాండాలు కూడా సరిచూసుకోవాలి. అవి విరిగి ఉన్నా.. లేక చివర్లు కాల్చినట్టు ఉన్నా.. ఎండిపోయినట్టు ఉన్నా.. వాటిని కట్ చేయాలి. కత్తిరించిన తర్వాత వాటిని ఫ్లవర్ వాజ్‌లో పెట్టేంత వరకూ నీటిలో ఉంచాలి. ▸ ఫ్లవర్‌వాజ్‌లు కూడా శుభ్రంగా ఉంటేనే పూలు ఎక్కువ సమయం తాజాగా ఉంటాయి. అందుకే సబ్బు, వేడినీళ్లను ఉప యోగించి ఫ్లవర్‌వాజ్‌లను కడగాలి. ▸ కొన్ని పువ్వులు మొక్కల నుంచి వేరు చేసినా అవి పెరుగుతూ ఉంటాయి. అలాగే కొన్ని రకాల పువ్వు లు ఎక్కువగా నీటిని పీల్చు కుంటాయి. ఈ క్రమంలో- పువ్వుకు అవసరమయ్యే పోషకాలు నీటి ద్వారానే అందుతాయి కాబట్టి వాటికి ఇవ్వాల్సిన పోషకాలను నీటిలో కలిపి ఎప్పటికప్పుడు అందిస్తూ ఉండాలి. ఎప్పటికప్పుడు నీటిని మార్చాలి. ▸ వాడిపోతున్న రెక్కల్ని తీసేయాలి. ఫ్లవర్ వాజ్‌లో ఉండే నీళ్ల ఏ మాత్రం జిగురుగా అనిపించినా వెంటనే మార్చేయాలి. ▸ నేరుగా ఎండ పడే చోట, ఎక్కువ ఉష్ణోగ్రత ఉండే చోట పువ్వులు ఉంచకూడదు. ❑

# మొక్కలకి నారింజ తొక్క !



నారింజ పండులోని ప్రతిభాగమూ మనకు మేలు చేసేదే. పండు అందానికీ, ఆరోగ్యానికీ తోడ్పడుతుంది. తొక్కలు చర్మ, కేశ సంరక్షణలో సాయపడతాయి. అంతేకాదు ఇవి మొక్కలకీ మేలు చేస్తాయని తెలుసా?

▸ ఒక గ్లాసు నీటికి కప్పు ఎండిన నారింజ తొక్కలను కలిపి 10 నిమిషాలపాటు మరిగించండి. ఆరిన తర్వాత నీటిని వడకట్టి మొక్కలపై స్ప్రే చేయండి. ప్రతి 3-4 రోజులకోసారి ఇలా చేస్తే చీమలు, గొంగలి పురుగు, తెల్లపురుగు వంటి వాటి నుంచి విముక్తి లభిస్తుంది.ఇండోర్ మొక్కలకీ దీన్ని వాడొచ్చు.

▸ తొక్కల్ని చిన్న చిన్న ముక్కలుగా కోసి మొక్కల మొదల్లో వేయండి. వీటి నుంచి వచ్చే సిట్రస్ వాసనకి క్రిమి కీటకాలు దరిచేరవు. వేళ్ల తొలిచే పురుగులు నశిస్తాయి. ఇంకా దీనిలో ఉండే న్యూట్రియంట్లు మొక్కలు ఆరోగ్యంగా పెరగడానికి సాయపడతాయి. అయితే ఎండిన ప్రతిసారీ లేదా సుమారు రెండు వారాలకోసారి వీటిని మార్చాల్సి ఉంటుంది. కుళ్లాయి కదా అని గుజ్జుతో సహా మాత్రం వేయకండి. మేలు జరగకపోగా మొక్కల కీడుకే అవకాశమెక్కువ. ❑

# సమయాన్ని వృథా చేస్తున్నారా ..



మనకు తెలియకుండా చేసే కొన్ని ఆలోచనలు, పనుల వల్ల మన సమయం వృథా అవుతుంది. దాంతో అనుకున్నది సాధించలేం. మరి సమయాన్ని మింగేసే ఆ పనులేంటో చూద్దామా..

**ఎదురుచూడొద్దు:** ఎవరో వస్తారని, మనకు స్ఫూర్తి కలిగిస్తారని, ఆశించొద్దు. మీరు చేసే పనులు తీసుకునే నిర్ణయాల నుంచి కొత్త ఆలోచనలు పుట్టుకువస్తాయి. అంతగా ప్రాధాన్యం లేని విషయాల గురించి అతిగా ఆలోచించి సమయం వృథా చేసుకోవద్దు.

**అన్నీ చేయాలనుకోవడం :** ప్రతిదీ మీరే చేయాలనుకుంటే చివరకు ఫలితాలు ప్రతికూలంగానే వస్తాయి. నిస్సత్తువతో నీరసించిపోతారు. కాబట్టి పనులను పంచడం నేర్చుకోండి. మీ వంతు సాయం చేయడం, తీసుకోవడం లాంటివి తప్పనిసరి.

**ఏమనుకుంటారో అని :** మీకు ఏది మంచిదనిపిస్తే దాన్ని చేయండి. అంతే తప్ప మీరు చేసే పనుల వల్ల ఇతరులు ఏమనుకుంటారో అని సందిగ్ధం వద్దు. మీ మనసుకు నచ్చిన పని చేయండి. అప్పుడే ఆనందంగా ఉంటారు.

**అసంపూర్తి పనులు :** వీటివల్ల శ్రమ, సమయం రెండూ వృథా అవుతాయి. మీరు చేయగలననే పనినే ఎంచుకోండి. లేదంటే వదిలేయండి.

**అందరినీ మెప్పించలేరు:** ప్రతి ఒక్కరినీ సంతోషపెట్టడం సాధ్యం కాదు. ఎవరికివారు ప్రత్యేకం. కాబట్టి అందరినీ మెప్పించాలనుకోవడం మూర్ఖత్వం అవుతుంది. ఇతరులతో మిమ్మల్ని పోల్చుకోవడం వల్ల చేదు, బాధకర సంఘటనలు తప్ప ఒరిగేదేమీ లేదు.ఇది మీలో అసూయ, అభద్రతను పెంచుతుంది.

**పర్ఫెక్షనిజమ్ :** ఒక ప్రణాళిక లేకుండా, ఎలాంటి సన్నద్ధత చేయకుండా పర్ఫెక్షన్ కోసం ఎదురుచూడొద్దు. మీకేది వచ్చో, ఎంత వచ్చో ముందుగా ప్రయత్నించాలి. ❑

# ఈ ఐస్‌క్రీమ్‌తో బరువు పెరగరు



ఈ ఐస్ క్రీమ్‌తో బరువు పెరగరు వేసవి కాలంలో చల్లచల్లని నోరూరించే ఐస్‌క్రీమ్ తినాలని ఎవరికి అనిపించదు. అయితే సాధారణంగా బయట తయారు చేసే ఐస్‌క్రీమ్స్‌లో చక్కెర అధిక మొత్తంలో ఉంటుంది. తక్కువ కార్బోహైడ్రేట్లుండే ఆహారం తీసుకుంటూ బరును అదుపులో ఉంచుకునేవారు బయట తయారుచేసే పుల్లీ షుగర్ లోడెడ్ ఐస్‌క్రీమ్స్‌ని తినడం వల్ల మొదటికే మోసం వస్తుంది. మరి, అలా జరగకుండా ఉండాలంటే ఐస్‌క్రీమ్ మానేయాలా అంటారా? ఏం అక్కర్లేదు. చక్కెర వాడకుండా ఇంట్లోనే తయారుచేసే షుగర్ ఫ్రీ ఐస్‌క్రీమ్‌ను తీసుకుంటే అటు ఐస్‌క్రీమ్ తినాలన్న కోరిక తీరుతుంది. ఇటు బరువు పెరుగుతామన్న భయమూ ఉండదు. అలాంటి ఓ షుగర్ ఫ్రీ ఐస్‌క్రీమ్ రెసిపీనే ఇది.

**కావల్సినవి :** స్ట్రాబెర్రీలు -6, అరటి పండ్లు-10, గింజలు - 1 టేబుల్‌స్పూన్ (గుమ్మడి, అవిసె, గింజలు కలిపి తీసుకోవాలి. ఇవి రక్తంలో చక్కెర స్థాయుల్ని తగ్గించడంలో తోడ్పడతాయి) వాల్‌నట్స్- 1 టేబుల్ స్పూన్, వెన్న తొలగించిన పెరుగు - 5 కప్పులు , తేనె-6 టీస్పూన్లు ఐస్‌క్రీమ్ మౌల్డ్ సెట్ - 6 మౌల్డ్స్ ఉన్నది తీసుకోవాలి.

**తయారీ...** ❖ ముందుగా పండ్లు, గింజలు, వాల్‌నట్స్.. అన్నీ మిక్సీ జార్‌లోకి తీసుకొని నీళ్లు పోసుకుంటూ అన్నీ చిన్న ముక్కలుగా (స్మూతీలా కాకుండా) మిక్సీ పట్టుకోవాలి. ❖ ఇప్పుడు ఐస్‌క్రీమ్ మౌల్డ్స్‌లలో సగం వరకు పెరుగు నింపి, అందులో ఒక్కో టీస్పూన్ చొప్పున తేనె వేసి. దానిపైన మిక్సీ పట్టుకున్న పండ్ల మిశ్రమంతో మౌల్డ్స్‌ని నింపాలి. ❖ ఆపై మౌల్డ్ స్టిక్ సహాయంతో ఒక్కోమౌల్డ్‌లోని మిశ్రాన్ని బాగాకలిపి మౌల్డ్‌ని బిగించేయాలి. ❖. ఈ సెట్‌ని డీప్ ఫ్రీజర్‌లో పెట్టి అది పూర్తిగా గడ్డకట్టేంత వరకూ ఉండాలి. అంతే ఎంతో బేస్టీగా, కూల్‌కూల్‌గా, నోరూరించే ఐస్‌క్రీమ్ తయారైనట్టే! దీన్ని ఒకసారి టేస్ట్ చేస్తే మళ్లీ తయారుచేసుకొని తినాలనిపించడం ఖాయం. ❑

# రక్తపోటు అదుపులో..

కొన్ని ఆరోగ్య జాగ్రత్తలు పాటిస్తే రక్తపోటు సాధారణంగా ఉండేలా చూసుకోవచ్చు.

▸ సోడియం, పొటాషియం సమతౌల్యం కోసం శుద్ధి చేయని నల్ల ఉప్పు లేదా రాతి ఉప్పు వాడాలి. తెల్లని ఐయో డైజ్డ్ ఉప్పులో సోడియం మాత్రమే ఉంటుంది. ఆ ఉప్పులో పొటాషియం ఉండదు. ▸ బాగా వేగించిన ఆహారపదార్థాలు, ప్యాకేజ్డ్ ఫుడ్స్ పోషకాలను గ్రహించనీయవు. ఈ ఫుడ్స్ సోడియం, పొటాషియం శాతాన్ని, నీటి శాతాన్ని మారుస్తాయి. దీని ఫలితంగా రక్తపోటులో హెచ్చుతగ్గులు వస్తాయి.

▸ ఇంటి వద్ద తయారుచేసుకున్న పచ్చళ్లలో ఉండే ఆరోగ్యకర బ్యాక్టీరియా రక్తపోటును అదుపులో ఉంచడంలో సాయపడుతుంది. అలాగే రకరకాల చిరు, పప్పు ధాన్యాలతో తయారైన పాపడ్స్‌లోని నల్ల మిరి యాలు, జీలకర్ర ఆరోగ్యానికి మంచి చేస్తాయి.



▸ రక్తపోటు అదుపులో ఉంటే చాలా అనా రోగ్యాలు దరిచేరవు. సరిపోను నిద్ర, విశ్రాంతి శరీరానికి చాలా అవసరం. ▸ రోజూ కాసేపు నడవడంవల్ల రక్తపోటు సాధరణంగా ఉంటుంది. కార్డియో, యోగ వంటి వ్యాయామాలు దీర్ఘకాలికంగా రక్తపోటును నియంత్రిస్తాయి. ❑




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat No.22, G Block, Industrial park Auto Nagar, Gajuwaka, Visakhapatnam-530 012, Phones : 2706784, 2706785, 2706786, 2706787 2706622, Fax:2706522. RNI No. APTEL/2004/13724 Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act.